



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ






: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

25-12-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 324 పేజీలు: 12 వెల: 6.50








## ఎల్‌వీఎం-3 ఎం6 రాకెట్‌ద్వారా నాలుగో ప్రయోగం కూడా సక్సెస్


### అమెరికాకు చెందిన ఉపగ్రహం రోదసిలోకి

### వాణిజ్య ప్రయోగాలకు రాచబాట వేసిన ఇస్రో

**సూళ్లూరుపేట, డిసెంబరు 24 ప్రభాతవార్త:** ఇస్రో అంతరిక్ష ప్రయోగాల్లో మరో భారీ ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించి సత్తా చాటింది. ఎల్‌వీఎం3-ఎం6 రాకెట్‌ద్వారా అమెరికాకు చెందిన వాణిజ్య ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్-2ను నిర్దేశించిన కక్ష్యలోకి ప్రవేశపెట్టి మరోసారి గగనతలంలో కీర్తిపతాకం ఎగుర వేసింది. బుధవారం శ్రీహరి కోటలోని రెండవప్రయోగ వేదికనుంచి 8.55.30 నిమిషాలకు నిప్పులుచెరుగుకుంటూ ఎల్‌వీఎం3-ఎం6 రాకెట్ నింగికి ఎగిసింది. షార్‌లోని శాస్త్రవేత్తలు, సందర్శకుల కరతాళ ధ్వనుల మధ్య రాకెట్ గమ్యస్థానం వైపు దూసుకెళ్లింది. నింగిలోకి

>>2

# పిపిపి విధానంపై ముందుకే



## పేదలకు నాణ్యమైన వైద్యంలో రాజీలేదు

### కేంద్ర మార్గదర్శకాల ప్రకారం విజిఎఫ్‌కు నిర్ణయం

### ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం

### వైద్య ఆరోగ్యశాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** పేదలకు నాణ్యమైన మెడికల్ విద్యను, వైద్యాన్ని అందించే విషయంలో ఎక్కడా రాజీ పడేది, వెనక్కి తగ్గేది ఉండదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వైద్యా రోగ్యశాఖపై సచివాలయంలో బుధవారం సీఎం సమీక్షి ంచారు. ఈ సందర్భంగా పీపీపీ విధా నంలో మెడికల్ కాలేజీల నిర్మాణం ప్రస్తావనకు వచ్చింది. దేశ వ్యాప్తంగా పీపీపీ విధానం అమల్లో ఉందని పేద వర్గాలకు నాణ్యమైన, కార్పొరేట్ వైద్యం అందించే విషయంలో పీపీపీ విధానంలో ముందు కువెళ్లాలని సీఎం అధి కారులకు సూచించారు.

**పీపీపీలకు వయబులిటీ గ్యాప్ ఫండింగ్:** సమీక్ష సందర్భంగా పీపీపీ విధానంలో ఆసుపత్రులు, మెడికల్‌కాలేజీల నిర్మాణం, మౌలిక వసతులపై కేంద్ర ప్రభుత్వ సూచనలను, మార్గదర్శకాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పీపీపీ ప్రాజెక్టుల అమలును ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం, ఆర్థిక వ్యవహారాల విభాగం, ఆర్థిక మంత్రిత్వశాఖ ద్వారా పలు విధానపరమైన ఆర్థికసహాయ పథకాలను ప్రవేశపెట్టిందని అధికారులు చెప్పారు. ఈ క్రమంలో అమలులో ఉన్న వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద సామాజిక-ఆరోగ్య రంగానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పీపీపీ ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద అందించే ఆర్థిక చేయూతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించాలని కేంద్రం సూచించిందని అధికారులు వెల్లడించారు. ఇందులో భాగంగా వైద్యరంగంలో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద ఇచ్చే 60శాతం ఆర్థిక మద్దతులో చెరో 30శాతం చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని సూచించినట్లు అధికారులు తెలిపారు. వీజీఎఫ్

>>2

# గ్రామాల్లోను అన్న క్యాంటీన్లు

## సంక్రాంతి నుంచి ప్రారంభం

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ప్రజలకు సంక్రాంతి కానుకగా ఏపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ నియోజకవర్గ, మండల కేంద్రాల్లో ఒకేసారి 70 అన్న క్యాంటీన్లు ప్రారం భించనున్నట్లు తెలిపింది. ప్రస్తుతం వివిధదశల్లో ఉన్న క్యాంటీన్ల నిర్మాణ పనులు జనవరి 10లోగా పూర్తి చేయనుండగా, జనవరి 13నుంచి 15మధ్య క్యాంటీన్లు ప్రారంభించే

>>2

# గిరిజన ప్రాంత ఆసుపత్రులకు డ్రోన్ల ద్వారా మందులు

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** మారుమూల గిరిజన ప్రాంతాలకు అత్యవసర వైద్య సేవలను చేరువ చేసే లక్ష్యంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ "రెడ్ వింగ్" సంస్థతో కీలక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంగా దూరప్రాంతాల్లోని ఆసుపత్రులకు డ్రోన్ల ద్వారా మందులు,

>>2

# పాస్టర్లకు క్రిస్మస్ కానుక

## 8,418 మందికి రూ.50.50కోట్లు విడుదల

### శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఫరూక్

**విజయవాడ డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** పాస్టర్లకు కూటమి ప్రభుత్వం క్రిస్మస్ కానుకను అందించింది. మైనార్టీశాఖా మంత్రి ఫరూక్ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు.క్రైస్తవ సోదరులకు బుధవారం ఆయన ఒక ప్రకటనలో ఈ విషయం తెలుపుతూ క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పాస్టర్లకు నెలవారీ అందించే గౌరవవేతనాలను జమ చేసింది. 24వ తేదీ సాయంత్రంలోపు గౌరవ వేతనాలు చెల్లిస్తామని సెమీ క్రిస్మస్ రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఇచ్చినమాట ప్రకారం రాష్ట్రంలోని 8,418 మంది పాస్టర్లకు గౌరవ వేతనం నిధులు బుధవారం విడుదలచేశారు. 2024డిసెంబర్ నుంచి ఈ ఏడాది నవం బర్‌వరకు మొత్తం రూ.50,50,80,000ను రాష్ట్ర ప్రభుత్వం పాస్టర్ల ఖాతాలో వేసింది.

>>2





రాకెట్ ప్రయోగం విజయవంతం అవడంతో ఆనందోత్సాహాలలో చైర్మన్ నారాయణ, ఇతర శాస్త్రవేత్తలు

# కక్ష్యలోకి 'బ్లూ బర్డ్'

>> ఎగిసిన అనంతరం 500 కిలోమీటర్ల దూరాన్ని 15 నిమిషాల 30 సెకన్లలో చేరుకుని అత్యంత బరువైన 610 టన్నుల ఉపగ్రహాన్ని లియో ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది.

**రాకెట్ గమనం ఇలా..** రాకెట్ ప్రయోగాల్లో గతంలో నాలుగు దశలు ఉండగా, ప్రస్తుత ప్రయోగం మూడు దశల్లో ముగిసింది. మొదటి దశలో స్ట్రాపాన్ బూస్టర్లలో ఉన్న 400 టన్నుల ఘన ఇంధనం మండుకుని 105.98 సెకన్ల పాటు రాకెట్‌ను నింగిలోకి తీసుకెళ్లింది. అక్కడి నుంచి రెండో దశ ప్రారంభమైంది. 110 టన్నుల ద్రవ ఇంధనంతో రాకెట్ 301.70 సెకన్లపాటు మండుతూ రాకెట్‌ను మరింత ముందుకు తీసుకెళ్లింది. మూడో దశలో కీలకమైన క్రయోజనిక్ దశ ప్రారంభమై 304.36 సెకన్ల పాటు రోదశిలోకి బ్లూబర్డ్ బ్లాక్2 ఉపగ్రహాన్ని లియో ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది. అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన ఎఎస్‌పి స్పేస్ మొబైల్ సంస్థతో ఇండియాకు చెందిన ఎన్ఎస్ఐఎల్ చేసుకున్న వాణిజ్య ఒప్పందంలో భాగంగా ఈ ప్రయోగం జరిగింది. రోదశి రంగంలో ప్రపంచ దేశాల్లో ప్రప్రథమంగా భారీ ఉపగ్రహ ప్రయోగం నిర్వహించి ఇస్రో మరో మైలురాయిని అధిగమించింది.

**భళారే బాహుబలి:** ఇస్రో బాహుబలి రాకెట్‌గా పేరొందిన ఎల్‌విఎం3-ఎం6 అత్యంత బరువైన బ్లూబర్డ్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి పంపి బాహుబలి పేరును సార్థకం చేసుకుంది. ఎల్‌విఎం సిరీస్‌లో ఇప్పటికి 8 ప్రయోగాలు సక్సెస్ కాగా, 9వ ప్రయోగం అమెరికాకు చెందిన బ్లూబర్డ్ భారత ఉపగ్రహం కావడంతో కొంత ఉత్కంఠ నెలకొంది. ఈ ఉత్కంఠకు తెరదించుతూ ఆశించిన దాని కన్నా ఈ ప్రయోగం విజయవంతమైంది. ఇస్రో శాస్త్రవేత్తల కృషికి మంచి ఫలితం అందినట్లయింది. ఇస్రోకు ఇది 104వ ప్రయోగం. ఈ ప్రయోగ విజయంతో వాణిజ్య ప్రయోగాలకు ఇస్రో రాచబాట వేసినట్లయింది. ఎల్‌విఎం3-ఎం6 రాకెట్ ద్వారా ఇప్పటివరకు మూడు వాణిజ్య ప్రయోగాలు జరిగి ఉన్నాయి. ప్రస్తుతం నాలుగవ ప్రయోగం కూడా విజయవంతం కావడంతో భవిష్యత్‌లో మరెన్నో ప్రయోగాలు ఇస్రో వాణిజ్యపరంగా చేసేందుకు ఈ ప్రయోగం దోహదపడుతుంది. ప్రపంచ దేశాల్లో భారీ ప్రయోగాలు చేసే సంస్థగా ఇస్రో గుర్తింపు తెచ్చుకుంది.

**ప్రయోగ విజయం స్ఫూర్తినిచ్చింది:ఇస్రో చైర్మన్ వి.నారాయణన్:** ఎల్‌విఎం3-ఎం6 ప్రయోగ విజయం భవిష్యత్ ప్రయోగాల నిర్వహణకు నమ్మకంతో పాటు స్ఫూర్తినిచ్చిందని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. బుధవారం ఎల్‌విఎం3-ఎం6 ప్రయోగ విజయం అనంతరం ఆయన శ్రీహరికోటలోని మీడియా సెంటర్‌లో విలేకరులతో మాట్లాడారు. ఎల్‌విఎం3-ఎం6 రాకెట్ ద్వారా అమెరికాకు చెందిన బ్లూబర్డ్ బ్లాక్2 వాణిజ్య ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టామని తెలిపారు. చంద్రయాన్-4, 5తో పాటు వీనస్ మిషన్, మరెన్నో ప్రయోగాలు, గగన్‌యాన్, మానవరహిత ప్రయోగం, ఎయిర్ స్పేస్ స్టేషన్ ప్రయోగాలకు ఈ రాకెట్ ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రస్తుతం జరిగిన ప్రయోగం అత్యంత కఠినమైనదని, భారత భూభాగం నుంచి అత్యంత బరువైన ఉపగ్రహాన్ని రోదశిలోకి పంపడం ఇదే ప్రథమమని చెప్పారు. నవంబర్ 2వ తేదీన ప్రయోగం జరిగిన తర్వాత 52 రోజుల్లో తిరిగి భారీ ప్రయోగం చేపట్టి అది విజయవంతం చేయడం ఇస్రో శాస్త్రవేత్తల కృషికి నిదర్శనమన్నారు. నాసా, ఇస్రో సంయుక్త ఆధ్వర్యంలో 10,300 కోట్ల రూపాయలతో బ్రాడ్‌బ్యాండ్ సేవలను విస్తరించేందుకు ప్రత్యేకమైన యాంటెన్నా నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధమైనట్లు నారాయణన్ చెప్పారు.

## ప్రభాకర్‌రావు పెన్‌డ్రైవ్, హార్డ్‌డిస్క్ స్వాధీనం

### ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో మలుపు

**హైదరాబాద్, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు బుధవారం కీలక మలుపు తిరిగింది. ప్రభాకర్ రావు ను ంచి ఫోన్ ట్యాపింగ్ సమాచారం వున్న పెన్ డ్రైవ్‌తో పాటు హార్డ్ డిస్క్‌ను సిట్ బృందం స్వాధీనం చేసుకుందని సమాచారం. ఇందులో ఫోన్ ట్యాపి ంగ్‌కు సంబంధించిన కీలక సమాచారాన్ని సిట్ అధికారులు వెలికితీసినట్లుగా తెలిసింది. ఈ సమాచారం ఆధారంగా మరికొందరు బ్యూరోక్రాట్లతో పా టు బిఆర్ఎస్ ముఖ్యులకు సిట్ తాఖీదులు జారీచేసి విచారించే వీలుంది. మరోవైపు ప్రభాకర్ రావు కస్టడీ గురువారంతో ముగియనుండడంతో పాటు శుక్రవారం ఉదయం విడుదల చేయాల్సి న తరుణంలో ఆయన కస్టడీని మరోదఫా పొడిగించాలని లేదా లై డిటెక్టర్ పరీక్షలకు అనుమతివ్వాలని సర్కా రు సుప్రీం కోర్టులో పిటిషన్ వేయనుందని తెలిసింది.

రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు చివరి దశకు చేరింది. రెండు వారాలుగా పోలీసు కస్టడీలో వున్న ప్రభాకర్ రావు పె ద్దగా ఎలాంటి సమాచారం పోలీసులకు వెల్లడించలేదని తెలిసింది. అయితే ఆయన వద్ద ఫోన్ ట్యాపింగ్ సమాచారం వున్న పెన్ డ్రైవ్‌తో పాటు హా ర్డ్ డిస్క్‌ను సిట్ అధికారులు బుధవారం ఉదయం జప్తు చేసినట్లు తెలిసింది. ప్రభాకర్ రావు మిత్రుడు ఒకరి వద్ద నుంచి వీటిని జప్తు చేసినట్లు తెలి సింది. వీటిని వెంటనే విశ్లేశించిన సిట్ అధికారులకు అందులో కీలక సమాచారం లభ్యమైనట్లు తెలిసింది. ఇందులో ఫోన్ ట్యాపింగ్ జరిగిన సమ యంలో ఏం జరిగిందనే విషయంతో పాటు ఎవరెవరి ఫోన్లు ట్యాపింగ్ జరిగాయి...? ఎంతకాలం జరిగాయి..? దీనివల్ల ఎవరికి లబ్ది చేకూరింది ...? ట్యాపింగ్‌లో పాల్గొన్న అధికారులు ఎవరు...? ఎవరి ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ జరిగింది...? అనే సమాచారం వుందని తెలిసింది. ఈ సమాచారం అంతా ప్రభాకర్ రావు స్నేహితుడి వద్ద లభ్యమైన పెన్ డ్రైవ్, హార్డ్ డిస్క్‌లో వుందని తెలిసింది. ఈ సమాచారం ఫోన్ ట్యాపింగ్‌కు సం బంధించిన విచారణలో సిట్ అధికారులకు మరింత ఉపయోగపడుతుందని తెలిసింది. ఈ సమాచారం ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిన సమయ ంలో పోలీసు శాఖతో పాటు సచివాలయంలో కీలక స్థానాల్లో వున్న బ్యూరోక్రాట్లను విచారించేందుకు సిట్ సమాయాత్తమవుతోంది. వీరిన విచారిం చిన తరువాత అప్పట్లో పాలకులుగా వున్న బిఆర్ఎస్ ముఖ్యులకు తాఖీదులు జారీ చేసి విచారించే వీలుంది. వీరు వెల్లడించే అంశాల ప్రకారం త రువాత ఏం చేయాలనే దానిపై సిట్ నిర్ణయించే వీలుంది.

**మరోదఫా కస్టడీ లేదా లై డిటెక్టర్ పరీక్షలు కోరనున్న సర్కారు:** ఇదిలావుండగా ప్రభాకర్ రావు పోలీసు కస్టడీ గురువారం సాయంత్రంతో ముగియనుండడంతో ఆయనను మరో దఫా కస్టడీ లేదా లై డిటెక్టర్ ప రీక్షలకు పిటిషన్ వేయాలని సర్కారు భావిస్తున్నట్లు తెలిసింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు రెండు వారాలుగా ఆయన పోలీసు కస్ట డీలో వుండడం తెలిసిందే. మొదట వారం రోజుల పాటు ప్రభాకర్ రావును విచారించిన పోలీసు అధికారులు సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు మరో వారం రోజులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. మొదటి దఫా విచారణకు ఎసిపి స్థాయి అధికారి నేతృత్వంలో విచారణ సాగగా రెండవ దఫా విచారణ సిటీ కొత్వాల్ సజ్జన్నార్ నాయకత్వంలోని సిట్ బృందం విచారించింది. ఇందులో ముగ్గురు ఐపిఎస్ అధికారులతో పాటు సాంకేతిక అం శాలపై పట్టువున్న మరో ఐదుగురు అధికారులున్నారు. అయితే రెండవ దఫా విచారణలో ఆయన నుంచి పెన్ డ్రైవ్, హార్డ్ డిస్క్ వంటివి లభ్యమవ డం మినహా పెద్దగా సమాచారం రాకపోవడంతో ఆయనను మరోదఫా కస్టడీకి ఇవ్వాలని పోలీసు శాఖ తరపున సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలయ్యే వీలుందని తెలిపింది. ఒకవేళ ఇందుకు సుప్రీం కోర్టు అంగీకరించకుండే లై డిటెక్టర్ పరీక్షలకు అనుమతించాలని కోరే వీలుంది,

## 15 గ్రామాల్లో మహిళలు స్మార్ట్‌ఫోన్ వినియోగంపై నిషేధం

### రాజస్థాన్ జాలోర్ జిల్లాలో గ్రామపెద్దల 'ఫోన్' పంచాయితీ

**జాలోర్(రాజస్థాన్), డిసెంబరు 24:** ప్రపంచం మొత్తం 6జివైపు దూసుకుపోతుంటే రాజస్థాన్‌లోని జాలోర్ జిల్లాలోని 15 గ్రామాలు మాత్రం స్మార్ట్‌ఫోన్ వినియోగంపై ఆంక్షలు పెట్టాయి. గ్రామాల్లోని మహిళలు కేవలం కీప్యాడ్‌ఫోన్లు మాత్రమే వినియోగించాల్సి ఉంటుంది. సంధమాత పట్టి పంచాయత్‌లోని చౌదరి కమ్యూనిటీ ఈమేకు మహిలలు, బాలికలు స్మార్ట్‌ఫోన్లు వినియోగించకూడదని నిషేధం విధించింది. దీనివల్ల మొబైల్‌ఫోన్లకు బానిసలవుతున్నారని గ్రామపెద్దలు ఆరోపిస్తు చిన్నారుల్లో కంటిచూపులోపాలు కూడా పెరుగుతున్నట్లు చెప్పారు. వచ్చేనెల 26వ తేదీనుంచి ఈ నిషేధం నిర్ణయాలు అమలులో ఉంటాయి. మహిలలు కేవలం కీపాడ్‌ఫోన్లు మాత్రమే వినియోగించాలి. అలాగే పెళ్లిళ్లు ఇతర శుభకార్యాలయాలకు ఫోన్లు కూడా తీసుకువెళ్లకూడదు. ఇరుగుపొరుగు ఇళ్లకు వెళ్లినా వెంట ఫోన్లు తీసుకెళ్లకూడదని ఆంక్షలు విధించారు. ఇందుకు సంబంధించిన పంచాయతీ తీర్మానం చదువుతున్న పెద్దతోపాటు ఇతర పెద్దల విడియో ఆన్‌లైన్‌లో వైరల్ అయింది. కెమేరా ఉన్న ఫోన్లు మహిలలు వాడకూడదు. మాట్లాడేందుకు కెమేరాలేని కీపాడ్‌ఫోన్లుమాత్రమే వాడాలి. విద్యార్థినులు ఇళ్లనుంచి వెళ్లేటపుడు బయటకు ఫోన్లు తీసుకెళ్లకూడదు. పాఠశాల వెళ్లే బాలికలు మాత్రం ఇంట్లో ఫోన్లు వాడుకోవచ్చు. బయటి ఫంక్షన్లకు వీటిని తీసుకెళ్లకూడదు. మహిళలకు స్మార్ట్‌ఫోన్లు ఉండటం వల్ల పిల్లలు వాటిని తీసుకుని బానిసలవుతున్నారని అందువల్లకంటిచూపు లోపిస్తోందని పెద్దలు చెపుతున్నారు. గాజిపూర్‌గ్రామంలోజరిగినీ పంచాయతీలో తీర్మానం చేసారు. పట్టి కులానికి చెందిన అద్యక్షుడు సుజన్‌రామ్ చౌదరి ఈ తీర్మానం ప్రతిపాదించారు. ఈ కులపెద్దల నాయకత్వం ప్రకారం పంచ్ హిమమ్మతరం ఈ తీర్మానాన్ని చదివి వినిపించారు. ఈ నిర్ణయం ఇతర గ్రామాల్లోకూడా అమలుచేస్తున్నారు. భిన్మల్ ప్రాంతంలోని ఘాజిపూర్, పావాలి, కల్డా, మనోజ్‌ఉయావాస్, రాజికవాస్, దాట్లవాస్, రాజ్‌పుర, కోడి, సిద్‌రోడి, ఆల్డి, రోప్సి, ఖండేల్వాల్, సావిధర్, హత్మికి ధని, ఖాన్‌పూర్ తదితర పంచాయితీల్లోకూడా ఈతీర్మానం అమలవుతోంది. సోషల్‌మీడియాలో తీవ్రస్థాయి విమర్శలు వెల్లువెత్తాయి.మహిళా హక్కుల సంఘాలు కూడా విమర్శించాయి. మహిళా వ్యతిరేకిగా ఈ తీర్మానం ఉందని, మహిళలపై ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తున్నారన్న విమర్శలు పెరిగాయి.

# పిపిపి విధానంపై ముందుకే

>> ద్వారా అరుణాచల్ ప్రదేశ్, ఝార్ఖండ్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఆసుపత్రులు, వైద్య కళాశాలు నిర్మించేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం ఇప్పటికే అనుమతులు ఇచ్చిందని చెప్పారు. ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రం పీపీపీ విధానాన్ని ప్రోత్సాహిస్తోందని అధికారులు వివరించారు. దీని ద్వారా వైద్య కళాశాలలు, ఆసుపత్రుల వంటి కీలక ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతం కావడమే కాకుండా, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కేంద్రం అభిప్రాయ పడినట్లు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.

**ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి టెండర్ల దాఖలు**

రాష్ట్రంలో ప్రభుత్వం పీపీపీ విధానంలో నిర్మించ తలపెట్టిన మెడికల్ కాలేజీలను ముందుకు తీసుకువెళ్లేందుకు అవసరమైన కార్యాచరణతో పనిచేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఏపీలో పీపీపీ విధానంలో చేపట్టిన మెడికల్ కాలేజీల నిర్మాణానికి కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా వీజీఎఫ్ సహ ఇతర ప్రోత్సాహకాలు ఇవ్వాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వం తొలి విడతగా ఆదోని, మదనపల్లి, పులివెందుల, మార్కాపురం మెడికల్ కాలేజీలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను అధికారులు సీఎంకు వివరించారు. నాలుగు మెడికల్ కాలేజీలకు పీపీపీ విధానంలో నిర్మించి, నిర్వహించేలా సెప్టెంబరు 18న ప్రభుత్వం టెండర్లు పిలిచిందని... అక్టోబర్ 6వ తేదీన నిర్వహించిన ప్రీబిడ్ సమావేశానికి 6 జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పాల్గొన్నాయని అధికారులు తెలిపారు.

క్షేత్ర స్థాయిలో బిడ్డర్ల పర్యటన..

కొందరు బిడ్డర్లు ప్రాజెక్ట్ స్థలాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను అంచనా వేసుకునేందుకు కొంత సమయం కావాలని కోరారన్న విషయాన్ని అధికారులు సీఎం చంద్రబాబు దృష్టికి తెచ్చారు. కొందరు రెండవ ప్రీబిడ్ సమావేశాన్ని నిర్వహించాలని కూడా అభ్యర్థించారని... బిడ్డర్ల అభ్యర్థన మేరకు అధికారులు ఆయా సంస్థల ప్రతినిధులకు సైట్ విజిట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం అక్టోబర్ 23న నిర్వహించిన రెండవ ప్రీబిడ్ సమావేశంలో కూడా బిడ్డర్లు పాల్గొన్నారని... రెండు దశల ప్రీబిడ్ సమావేశాల అనంతరం నాలుగు సంస్థలు మరింత సమాచారం కోరాయని అధికారులు వివరించారు. ప్రతి ప్రాజెక్టుకు గరిష్టంగా 50 ఎకరాల కేటాయింపు, డిజైన్ల వివరాలు వంటి అంశాలపై చేసిన ప్రతిపాదనలకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిందని... వీలిది నిబంధనలు అనుసరించి, భూమిని సమర్థవంతంగా వినియోగించుకునేలా డిజైన్లను రూపొందించుకునే స్వేచ్ఛ ఇవ్వాలని, కన్సార్టియం సభ్యుల సంఖ్యను 2 నుండి 3కి పెంచాలని కూడా బిడ్డర్లు కోరితే అంగీకరించినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఇదే సందర్భంలో ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి ఓ సంస్థ ముందుకు వచ్చిందని తెలిపారు. ముందుకు వచ్చిన సంస్థతో ఒప్పందం చేసుకుని కాలేజ్ నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను సూచించారు. అలాగే మిగిలిన కాలేజీలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయడంతోపాటు.బిడ్డర్లతో సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**సంజీవిని ప్రాజెక్టుపై సమీక్ష..**

కుప్పంలో పైలెట్ గా చేపట్టిన సంజీవని ప్రాజెక్టు అమలు పైనా సీఎం అధికారులతో చర్చించారు. త్వరలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టును అమలు చేసేలా అధికారులు ఎలాంటి కసరత్తు చేస్తున్నారని సీఎం ఆరా తీశారు. కుప్పంలో ఎదురైన అవరోధాలను అధిగమిస్తూ... వాటికి పరిష్కారం చూపేలా చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్టును అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరి డిజిటల్ హెల్త్ రికార్డులు ఇచ్చేలా రూపొందించిన ఈ ప్రాజెక్టును ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు.

# గ్రామాల్లోను అన్న క్యాంటీన్లు

>> యోచనలో ప్రభుత్వం ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇప్పటికే పట్టణ ప్రాంతాల్లో 205 అన్న క్యాంటీన్లు ప్రారంభించి కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. వీటిలో రోజూ మూడు పూటలా కలిపి 2 లక్షల మందికిపైగా ప్రజలు భోజనం చేస్తున్నారు. ఉదయం, రాత్రి అల్పాహారం, మధ్యాహ్నం భోజనాన్ని పూటకు రూ.5కే అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ క్యాంటీన్లు ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్యేల విజ్ఞప్తి నేపథ్యంలో ప్రభుత్వం మరో 70 క్యాంటీన్లను మంజూరు చేసింది. పట్టణాలు, నగరాల్లో కొనసాగుతున్న 205 అన్న క్యాంటీన్ల ద్వారా ఇప్పటి వరకు 7.20 కోట్ల మందికిపైగా పేదలకు ఆహారం అందించారు. వీరిలో 3.16 కోట్ల మంది మధ్యాహ్న భోజనం చేయగా, 2.62 కోట్ల మంది ఉదయం అల్పాహారం, 1.42 కోట్ల మంది రాత్రి అల్పాహారం పొందారు. విశాఖపట్నం, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో అన్న క్యాంటీన్లకు అత్యధిక స్పందన లభిస్తోంది.

## గిరిజన ప్రాంత ఆసుపత్రులకు డ్రోన్ల ద్వారా మందులు

### నెలాఖరు నుంచి ప్రారంభం

>> బ్లడ్ యూనిట్స్ పంపిణీ చేసేందుకు వీలుగా ఈ ఒప్పందం జరిగింది. ఇప్పటికే అరుణాచల్ ప్రదేశ్‌లో విజయవంతంగా సేవలు అందిస్తున్న సదరు సంస్థ, రాష్ట్రంలో ఖిప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్‌ఖి కింద మొదటి 67 నెలల పాటు ఉచితంగా సేవలు అందించడానికి అంగీకరించింది. ఈ ఒప్పందం రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వీరపాండ్యన్, సదరు సంస్థ ప్రతినిధి కుందన్ మాదిరెడ్డి మధ్య కుదిరినట్లు వైద్య ఆరోగ్య శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.

**పాడేరు కేంద్రంగా కార్యకలాపాలు:** పాడేరును ప్రధాన కేంద్రం (హబ్)గా చేసుకుని, 60 నుంచి 80 కిలోమీటర్ల పరిధిలోని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలకు డ్రోన్ సేవలు అందుతాయి. ఈ డ్రోన్లలో మందులు మరియు వ్యాక్సిన్లు పాడవకుండా ఉండేలా కోల్డ్ చైన్ సదుపాయం కూడా ఉంటుంది. ఒక్కో డ్రోన్ సుమారు 2 కిలోల బరువును మోసుకెళ్ళే సామర్థ్యంతో పనిచేస్తుంది. ఈ డ్రోన్లు కేవలం మందులు తీసుకెళ్లడమే కాకుండా, తిరిగి వచ్చేటప్పుడు రోగుల నుంచి సేకరించిన రక్త, మల, మూత్ర నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌లకు తీసుకొస్తాయి. వచ్చే నెలాఖరు నుంచి ఈ సేవలు ప్రారంభమవుతాయని కమీషనర్ వీరపాండ్యన్ తెలిపారు.

**త్వరలో కెజిహెచ్ నుండి పాడేరుకు:** గిరిజన కొండ ప్రాంతాల్లో రోడ్డు మార్గాల ద్వారా మందులు పంపడం సమయంతో కూడుకున్న పని. అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా డ్రోన్ల వినియోగంపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టింది. భవిష్యత్తులో ఈ సేవలను విశాఖ కేజీహెచ్ నుంచి పాడేరుకు మందుల రవాణాకు కూడా విస్తరింపచేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ టెండర్‌పై పిల్.. కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు కోసం ఖరారు అయిన టెండర్ పై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఆ పిల్‌ను విచారించిన హైకోర్టు కొట్టేసింది. నోటిఫికేషన్ జారీ చేసిన ఏడాది తరువాత అందులోని నిబంధనలను సవాల్ చేయడం ఏమిటని పిటిషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. ఎల్ 1గా నిలిచిన బీఎస్సార్ సంస్థతో పాటు మొత్తం మూడు సంస్థలు బిడ్డింగ్‌లో పాల్గొన్నాయని ధర్మాసనం గుర్తుచేసింది ఎల్ 1గా నిలిచిన బీఎస్సార్ ఇన్‌ఫ్రాటెక్‌కు టెండర్ కేటాయిస్తే తప్పేముందని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వం తరుపున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. పిటిషనర్ తరుపున న్యాయవాది మెట్ల చంద్రశేఖర్ వాదించారు. నచ్చిన వారిని ఎంపిక చేసుకునే విధంగా టెండర్ నోటిఫికేషన్‌లో నిబంధనలు పెట్టారని పిటిషనర్ తరుపు న్యాయవాది మెట్ల చంద్రశేఖర్ పేర్కొన్నారు. పిల్ దాఖలు చేసే ముందు పిటిషనర్ కనీసం అధ్యయనం చేయలేదని అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు.. టెండర్ నిబంధనలపై అభ్యంతరం ఉంటే పాల్గొన్న సంస్థలు కోర్టును ఆశ్రయించాలి కాని, అడ్వకేట్ ముసుగులో పిల్ వేయ డానికి వీలులేదని దమ్మాలపాటి వాదించారు. దీంతో హైకోర్టు ఆ పిల్‌ను కొట్టేస్తూ తీర్పునిచ్చింది.

# అరుణాచల్‌పై చైనా రాజీలేని ధోరణి

### యుఎస్ రక్షణ వ్యవస్థ పెంటగాన్ నివేదిక

**ఇటానగర్, డిసెంబరు 24:** అరుణాచల్ ప్రదేశ్ తమకెంతో ముఖ్యమని, రాజీపడని ప్రయోజనాల్లో ఒకటిగా చైనా భావిస్తోందని అమెరికన్ కాంగ్రెస్‌కు సమర్పించిన నివేదికలో పెంటగాన్ పేర్కొంది. 2049 నాటికి జాతీయ పునరుజ్జీవనాన్ని సాధించాలనే లక్ష్యంతో చైనా ఉందని నివేదిక వెల్లడించింది. చైనా తన నాయకత్వ పరిధిని విస్తరించాలని భావిస్తున్నట్లు పెంటగాన్ అభిప్రాయపడింది. తైవాన్, సెంకాకు ద్వీపాలతో పాటు అరుణాచల్ ప్రదేశ్ కూడా బీజింగ్ యొక్క విస్తృత జాతీయ భద్రతా ప్రణాళికల్లో భాగమని తెలిపింది. ఈ భూభాగాలు చైనా జాతీయ పునరుజ్జీవనానికి కీలకమని డ్రాగన్ భావిస్తున్నట్లు నివేదిక పేర్కొంది. చైనా కమ్యూనిస్టు పాలనను వ్యతిరేకించిన హాంగ్‌కాంగ్, టిబెట్, తైవాన్ రాజకీయ నాయకులను వేర్పాటువాదులుగా ముద్ర వేసినట్లు కూడా నివేదిక తెలిపింది. వాస్తవాధీన రేఖ వెంబడి ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ భారత్, చైనా మధ్య కుదిరిన గస్తీ ఒప్పందం గురించి పెంటగాన్ తన నివేదికలో ప్రస్తావించింది. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను కొనసాగించడానికి చైనా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పెంటగాన్ నివేదిక పేర్కొంది. అమెరికా, భారత్ మధ్య సంబంధాలు మరింత బలపడకుండా ఉండేలా చైనా జాగ్రత్త పడుతోందని వివరించింది. జాతీయ పునరుజ్జీవనానికి బీజింగ్ మూడు ప్రధాన ప్రయోజనాలను లక్ష్యంగా పెట్టుకుందని, చైనా కమ్యూనిస్టు పార్టీపై నియంత్రణ, దేశ ఆర్థికాభివృద్ధి, సార్వభౌమాధికారం, ప్రాదేశిక వాదనలు కొనసాగించడం వంటివి ముఖ్యంగా భావిస్తున్నట్లు పెంటగాన్ నివేదికలో విశ్లేషించింది.

## తైవాన్‌లో తీవ్రస్థాయి భూకంపం: రిక్టర్‌స్కేలుపై 6.1గానమోదు

**తైపేయి, డిసెంబరు 24:** తైవాన్ లో భారీ భూకంపం సంభవించింది. ఆగ్నేయ తీరప్రాంత కౌంటీ అయిన టైటుంగ్ లో బుధవారం భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 6.1గా నమోదైంది. ఈ ప్రభావంతో రాజధాని తైపీ లో భవనాలు కుప్పకూలిపోయాయి. అయితే, ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ ప్రకారం భూకంపం భూమికి 11.9 కిలోమీటర్ల లోతులో నమోదైంది.



బుధవారం స్వర్ణాంధ్ర-2047, 10 సూత్రాల అమలుపై నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

# పది సూత్రాలే స్వర్ణాంధ్ర సాధనకు కీలకం

### 20 లక్షల ఉద్యోగాల కల్పనకే మొదటి ప్రాధాన్యత

### స్వర్ణాంధ్ర-2047, 10 సూత్రాల అమలుపై నోడల్ అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష

**విజయవాడ డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి** స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో భాగంగా పౌరులకు మెరుగైన సేవలు వేగంగా అందించేందుకు ప్రతీ ప్రభుత్వ శాఖ ఇండికేటర్లను సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధన కోసం రూపొం దించిన పది సూత్రాలను పది మిషన్లుగా నిర్దేశించుకుని పనిచేయాలని సీఎం సూచించారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు, పది సూత్రాల అమలుపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయా శాఖల నోడల్ అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. మిషన్ ఫ్రేమ్ వర్క్ రూపకల్పన, ఆయా ప్రభుత్వ శాఖలు మెరుగైన పనితీరు కోసం ముఖ్యమైన ఇండికేటర్లను గుర్తించి వాటికి అనుగుణంగా పనిచేయాలని సీఎం సూచించారు. జీరో పావర్టీ మిషన్లో భాగంగా పీ4 విధానాన్ని ముందుకు తీసుకెళ్లటంతో పాటు వాటి అమలును విజన్ మానిటరింగ్ యూనిట్ల ద్వారా పర్యవేక్షి ంచాలని సీఎం స్పష్టం చేశారు. ప్రతీ కుటుంబమూ సాధికారిత సాధించాలని అలాగే వ్యక్తులకు ఆర్థిక భద్రత కల్పించటమే ఈ మిషన్ ముఖ్య లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టే వివిధ సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్రంలో ఉన్న దాదాపు 30 లక్షల బీపీఎల్ కుటుంబాలకు ఎంత ప్రయో జనం కలిగిందో అంచనా వేయాలని సూచిం చారు. పాపులేషన్ మేనేజ్మెంట్ కు సంబంధించి ఓ విధానాన్ని రూపొందించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. నైపుణ్యాలు ఉద్యో గాల కల్పన అనేది అత్యంత ప్రాధాన్యత అం శంగా తీసుకోవాలని సూచించారు. మొట్టమొదటి ప్రాధాన్యతగా 20 లక్షల ఉద్యోగాలను కల్పించటమే లక్ష్యంగా పని చేయాలన్నారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఈ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో ఉంచాలని సూచించారు. పది సూత్రాలకు సంబంధించిన అంశాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని అన్నారు. కీలక మిషన్ గా నీటి భద్రత అంశంపైనా ప్రధానంగా దృష్టి పెట్టాలన్నారు. నీటి వనరుల సమర్ధ వినియో గంతో పాటు నీటి ఆడిట్ నిర్వహించాలని సూచించారు. నీటి వినియోగంలో ఎక్కడా వివాదాలు లేకుండా చూడాలని.. రెండు తెలుగు రాష్ట్రాలూ సస్యశ్యామలంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. టెక్నాలజీ వినియోగంతో సాగు వ్యయం తగ్గేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిమాండ్ ఆధారిత పంటల ఉత్పత్తి, కోల్డ్ చైన్, ఫుడ్ ప్రాసెసింగ్ లాంటి అంశాలపై దృష్టి పెట్టి రైతులకు ప్రయోజనం కలిగేలా చూడాలన్నారు.

**ఇండికేటర్లు ఆధారంగా లక్ష్యాలు:** రాష్ట్రంలో రవాణా వ్యయాన్ని గణనీయంగా తగ్గించేలా లాజిస్టిక్స్ రంగాన్ని తీర్చిదిద్దాలని సీఎం స్పష్టం చేశారు. రోడ్లు, రైలు, అంతర్గత జలరవాణా, సీ కార్గో, ఎయిర్ కార్గో లాంటి అంశాలతో పాటు కోల్డ్ చైన్ లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు లాజిస్టిక్స్ మాస్టర్ ప్లాన్ రూపొందించాలన్నారు. విద్యుత్, ఇంధన వ్యయాల తగ్గించే అంశంపై కూడా దృష్టి పెట్టాలని ఉత్పత్తిదారు వినియోగదారు అనే విధానంలో ఆలోచన చేయాలని సూచించారు.

రాష్ట్రంలో తయారయ్యే ఉత్పత్తుల నాణ్యత అనేది కీలకమైన అంశమని ప్రొడెక్టు పర్ఫెక్షన్ తో పాటు మేడ్ ఇన్ ఆంధ్రా బ్రాండ్ ను ప్రపంచవ్యాప్తం చేసేలా స్పష్టమైన విధానం ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు. అలాగే స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి సంబంధించి కేంద్ర నిధుల్ని సమర్థంగా వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెసిడెన్షియల్ హాస్టళ్లలో ఆర్గానిక్ కూరగాయల ఉత్పత్తి చేయాలని ఆలోచన చేస్తున్నట్టు సీఎం వెల్లడించారు.

ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్, సహా నోడల్ ఆఫీసర్లుగా ఉన్న వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## డైట్ కళాశాలలో విషాదం

# వసతిగృహంలో ఉరి వేసుకుని మహేష్ బలవన్మరణం

### ఆర్థిక సమస్యలే కారణం?



కూనేటి మహేష్(ఫైల్)

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా), డిసెంబరు 24 ప్రభాతవార్త:** స్థానిక వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్ కళాశాల విద్యార్థి కూనేటి మహేష్(24) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కళాశాల సమీపంలో ఉన్న వసతిగృహంలోని రీడింగ్ రూమ్‌లో ఉరి వేసుకుని చనిపోయాడు. మంగళవారం అర్థ రాత్రి చనిపోగా, బుధవారం ఉదయం 6 గం టలకు తోటి విద్యార్థులు గమనించారు. విజ యనగరం రూరల్ ఎస్సై అశోక్ కుమార్, విద్యార్థులు అందించిన వివరాలిలా ఉన్నాయి. సాలూరు మండలం జిల్లేడువలస గ్రామానికి చెందిన మహేష్ డిగ్రీ పూర్తిచేసిన అనంతరం 2024లో ఉపాధ్యాయ శిక్షణ నిమిత్తం డైట్ కళాశాలలో చేరాడు. డైట్ క్యాంపస్‌లోనే ఉన్న బాలుర వసతిగృహంలో తోటి విద్యార్థులతో కలిసి ఉంటున్నాడు. మంగళవారం రాత్రి వసతిగృహంలో ఉన్న రీడింగ్ రూమ్‌లో సహ విద్యార్థులతో కలిసి చదువుకున్నాడు. అందరూ గదుల్లోకి వెళ్లిపోయినా మహేష్ మాత్రం అక్కడే ఉండిపోయాడు. రాత్రంతా రూమ్‌కు రాకపోవడంతో ఉదయం 6 గంటలకు ఆయన రూమ్మేట్స్ రీడింగ్ రూమ్‌కు వెళ్ళి చూశారు. అప్పటికే మహేష్ ఉరి వేసుకొని చనిపోయి ఉన్నాడు. సమాచారం అందుకున్న విజయనగరం రూరల్ ఎస్సై అశోక్ కుమార్ తన సిబ్బందితో కలిసి వసతిగృహాన్ని సందర్శించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా కేంద్రాస్పత్రికి తరలించారు. ఆర్‌జె డి విజయ్ భాస్కర్, డీఈఓ మాణిక్యం నాయుడు, రిటైర్డ్ డీఈఓ డాక్టర్ ఎన్ టి నాయుడు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిపై ఆరా తీశారు. మహేష్ మృతి పట్ల ప్రిన్సిపల్ రామకృష్ణారావు, అధ్యా పకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాగా మహేష్ మృతికి స్పష్టమైన కారణాలు తెలియరాలేదు. మహేష్ సూసైడ్ నోట్ రాసినట్లు తెలిసింది. ఆ నోట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. కుటుంబ, ఆర్థిక సమ స్యలు కారణంగా ఆత్మహత్యకు పాల్పడినట్లుతెలుస్తోంది. విషయం తెలుసుకున్న తల్లి,బంధువులు డైట్ కళాశాలకు చేరుకుని బోరున విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా సర్వజన ఆసుపత్రికి తరలించి, అనంతరం మృతదేహాన్ని బంధువులు స్వగ్రామానికి తరలించారు.

## పాస్టర్లకు క్రిస్మస్ కానుక

>> దీంతో ఒక్కో పాస్టర్‌కు నెలకు రూ.5,000 చొప్పున ఒకొక్కరికి 12 నెలల మొత్తం రూ. 60,000 అందించింది.

## వారం - వర్జ్యం

25-12-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
పంచమి మ.1.39
ధనిష్ఠ ఉ.8.17, మూల కార్తె
వర్జ్యం : మ.3.41-5.20
దు.ఉ.10.17-11.02, 2) మ.2.44-3.29
శుభసమయం :ఉ.8.15-9.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** తప్పుకు తిరగకుండా ప్రతి సవాలును ధైర్యంగా ఎదుర్కొని అనుకూల ఫలితాలు సాధిస్తారు. మీలో దాగివున్న నైపుణ్యం వెలుగులోకి వస్తుంది.

**వృషభం:** అన్ని పనులు మీరే స్వయంగా చూసుకోవలసి వస్తుంది. మీకు అనుకూలాంశాలు ఎక్కువగా ఉంటాయి.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. వివాహ యత్నాలు లభిస్తాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**కర్కాటకం:** నూతన కాంట్రాక్టులకు సంబంధించి ఒప్పందాలు చేసుకుంటారు. విహార యాత్రలు చేస్తారు.

**సింహం:** నూతన పెట్టుబడులకు అనుకూల కాలం. ఉద్యోగులకు పదో న్నతులు పొందుతారు. ప్రయాణాలు జాగ్రత్త.

**కన్య :** విద్యావకాశాలు పొందుతారు. సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కుంటారు. వస్త్రలాభం.

**తుల :** ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు. పదవులలో, హోదాలు లభించటానికి సమయం పడుతుంది. ఇంటా బయటా ప్రోత్సాహం.

**వృశ్చికం:** పాతబాకీలు వసూలవుతాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. వివాహ యత్నాలు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**ధనుస్సు:** పెద్దల శ్రేయోభిలాషులు ఇచ్చిన సలహాలు పాటించటానికి కాలం కలసి రాదు. క్రయ విక్రయాలకు దూరంగా వుండండి.

**మకరం:** విదేశాలలోని మీ సన్నిహితుల క్షేమ సమాచారం ప్రశాంతతకు కారణం అవుతుంది. ధన లాభం.బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు.

**కుంభం:** సంక్షేమ సంఘాల వలన లాభ పడతారు. మీ మేధస్సుతో ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకుంటారు.ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**మీనం:** చాలాకాలంగా పరిష్కారం కాని కుటుంబ సమస్యలు ఈ రోజు పరిష్కారమవుతాయి.వాహన సౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## హోల్డ్ వాహనాల ఫిట్‌నెస్ చార్జీల పెంపు

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం రూ.1,300 ఉన్న ఫిట్‌నెస్ ఛార్జీలను ఒకేసారి రూ.33 వేలకు పెంచుతూ జారీ చేసిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం హోల్డ్‌లో పెట్టడంతో లారీ యజమానులకు భారీ ఊరట లభించిందని ఎపి లారీ ఓనర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వైవి ఈశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫిట్‌నెస్ ఛార్జీలు రాష్ట్రంలో అమలు చేయొద్దని తాము సిఎం చంద్రబాబు, మంత్రి, రవాణాశాఖ అధికారులను ఇటీవల కలిసి విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ మేరకు సిఎం చంద్రబాబుకు తమ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## దూడపై దాడి చేసి చంపిన రేసు కుక్కలు

**గుడిపాల, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా గుడిపాల మండలం వెప్పాలమానుచేను గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఓ దూడను తీవ్రంగా గాయపరచి చంపివేయడంతో ఆ గ్రామస్తులకు చిరుత భయం వెంటాడింది. అయితే అటవీశాఖ అధికారులు వచ్చి దూడను చంపినది రేసు కుక్కలను నిర్ధారించడంతో అప్పటి వరకు భయాందోళనలు చెందిన గ్రామస్తులు స్థిమితపడ్డారు. వివరాలిలా వున్నాయి. గ్రామానికి చెందిన శివశంకర్ అనే రైతు దూడ బుధవారం తెల్లవారుజాము మేతకు గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంకు వెళ్ళింది. ఈ క్రమంలో అటవీ సమీపంలోని పొలంలోకి ఎదో ఒక మృగం ప్రవేశించి గడ్డి మేస్తున్న దూడపై తీవ్రంగా దాడి చేసి చంపివేసింది. ఆ మృగం దూడ శరీరంలోని సగం మాంసంను భుజించివేయడంతో అక్కడికి చేరుకున్న గ్రామస్తులు తమ ప్రాంతానికి చిరుత వచ్చి దూడపై దాడి చేసి దాని శరీరంను తినివేసిందని ఆందోళన చెందిన సమాచారంను ఫారెస్టు అధికారులకు అందజేశారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కుసుమ సంఘటనా స్థలం చేరుకుని మృతి చెందిన దూడ ప్రక్కన వున్న కాళ్ళ గుర్తులను పరిశీలించి తనకు సైతం అనుమానం రావడంతో పశుసంవర్ధకశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు అక్కడికి చేరుకున్న పశుసంవర్ధకశాఖ అధికారులు దూడను చంపింది చిరుతపులి కాదని, రేసు కుక్కలని నిర్ధారించారు. దీందో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కుసుమ మాట్లాడుతూ అటవీ పరిసరాల్లో గ్రామం వుండటంతో గ్రామస్తులు నిత్యం అప్రమత్తంగా వుండాలని, రాత్రి సమయాల్లో పశువులను పొలాల వద్దకు వెళ్ళనీయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.



# నకిలీ దర్శన టోకెన్లతో వస్తే కేసులు తప్పవు

ఇ డిప్ టోకెన్లుంటేనే దర్శనానికి అనుమతి

డ్రోన్‌కెమెరాలతో నిరంతరం పర్యవేక్షణ

తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీసుబ్బరాయుడు

**తిరుమల,డిసెంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఇప్పటికే టిటిడి ఆన్‌లైన్‌లో జారీచేసిన ఇడిప్ దర్శన టోకెన్లు పొందిన భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతిస్తామని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్,జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు స్పష్టం చేశారు. టోకెన్లు లేని భక్తులు డిసెంబర్ 30,31,జనవరి 1తేదీల్లో తిరుమలకు వచ్చినా ఆలయంలోనికి వెళ్ళేందుకు అవకాశం లేదని తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి సంయమనంతో, నిబంధనల మేరకు తిరుమలకు చేరుకున్నా పవిత్రంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే, నకిలీ దర్శన టోకెన్లతో తిరుమలకు వస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి పోలీసుశాఖ పరంగా తీసుకున్న చర్యలు, భద్రత, క్యూలైన్ల నియంత్రణపై బుధవారం ఉదయం తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మీడియాతో పలు అంశాలపై చర్చించారు. తొలిమూడురోజులు 30వతేదీ వైకుంఠ ఏకాదశి, 31న ద్వాదశి పర్వదినాలతోబాటు జనవరి 1న దర్శన టోకెన్లు ఉన్న భక్తులనే ఆలయంలోనికి అనుమతించడంజరుగుతుందన్నారు. ఈ విషయాన్ని భక్తులు అందరూ తెలుసుకుని తిరుమలకు చేరుకోవాలని కోరారు. జనవరి 2 వతేదీ నుండి 8వరకు సాధారణ సర్వదర్శనంలో భక్తులను అనుమతించడం జరుగుతుందన్నారు. పోలీసుశాఖ పరంగా భక్తుల భద్రతకు చర్యలు తీసుకున్నామన్నారు. కొందరు దళారులు, ట్యాక్సీడ్రైవర్లు, ట్రావెల్స్‌నిర్వాహకులు నకిలీ టోకెన్లు తయారుచేసి భక్తులకు అందించేందుకు చూస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి వాటిని భక్తులు నమ్మవద్దని, నకిలీ టోకెన్లు ఇచ్చినా, తీసుకున్నా చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు. నకిలీ టోకెన్లు తీసుకుని భక్తులు కూడా మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. భక్తులు ఎలాంటి మధ్యవర్తులు, దళారుల మాటలు నమ్మకుండా నకిలీ టోకెన్లకు మోసపోవద్దని హెచ్చరించారు. తిరుమలతోబాటు తిరుపతి జిల్లాలోని ఇతర దేవాలయాలలో భక్తుల సౌకర్యార్థం, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లుచేపట్టినట్లు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో మూడువేలమంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేసినట్లు చెప్పారు. తిరుమలలో రియల్ టైమ్ కమాండ్ కంట్రోల్ కేంద్రంద్వారా సిసికెమెరాలతో, తిరుపతిలోని ఆర్టీసి బస్టాండ్, అలిపిరి,శ్రీవారిమెట్లు నడకమార్గాల్లో డ్రోన్‌కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ సాగుతుందని ఎస్పీ చెప్పారు. మొదటిమూడు రోజులకు ఇడిప్ దర్శన టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే దర్శనాలు ఉంటాయనేది పోలీసులు కూడా అలిపిరి, శ్రీవారిమెట్టుమార్గాల్లో అవగాహన కల్పిస్తారన్నారు. దళారుల మాటలు నమ్మవద్దని, టిటిడి అధికారిక మాధ్యమాల ద్వారా మాత్రమే సమాచారం తెలుసుకోవాలన్నారు. టోకెన్లు కలిగిన భక్తులు తప్పనిసరిగా ఆయా రోజుల్లో, సూచించిన నిర్దిష్టసమయానికి ఆ ప్రాంతానికి చేరుకుని క్యూలైన్లలో ప్రవేశించాలని సూచిం చారు. ఎవరైనా తప్పుడు సమాచారం ప్రచారం చేసినా, భక్తులను తప్పుదోవపట్టించినా చట్టపరమైన చర్యలు. ఎస్పీ హెచ్చరించారు. సమావేశంలో అదనపు ఎస్పీలు రవిమనోహర చారి, శ్రీనివాసులు, డిఎస్పీలు వెంకట నారాయణ, భక్తవత్సలం, రామకృష్ణమా చారి, రమణారావు (డిసిఆర్‌బి), చంద్రశేఖర్, సిఐలు మద్దయ్యాచారి, విక్రమ్,ఆర్ఐ హరికృష్ణ పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం

### 30 తెల్లవారుజామున తెరచుకోనున్న వైకుంఠద్వారం - 30న ఏకాదశి, 31న ద్వాదశి



**తిరుమల,డిసెంబర్ 24ప్రభాత వార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసం ఈనెల 30వతేదీ మంగళవారం వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల సందర్భంగా కలియుగవైకుంఠం ఏడకొండల్లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాలు మంగళవారం వేకువజామున 1.30గంటలకు తెరవనున్నారు. వైఖానస ఆగమోక్తంగా విశేష పూజాదికార్యక్రమాలు, కైంకర్యాలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు, అధికారులు తెల్లవారుజామున 1.40గంటలకు బంగారువాకిలికి సమీపంలో ఉన్న వైకుంఠద్వారాలను తెరిచి,ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం తెల్లవారుజామున 2గంటల నుండి రాజ్యాంగపరిధిలోని ప్రముఖులకు దర్శనం కల్పిస్తారు. ఆ తరువాత ఉదయం 5గంటల నుండి ఆన్‌లైన్‌లో డిప్‌లో టోకెన్లు పొందిన భక్తులను దర్శనానికిఅనుమతించేలా ఏర్పాట్లు చేపట్టారు. రెండురోజుల వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల్లో తిరుమలలో విశేష ఉత్సవాలు జరుగుతాయి. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు,టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వయం పర్యవేక్షణలో ఈ ద్వార దర్శనాలు చేయించేలా ఏర్పాట్లు చేపట్టారు.

**-తొలిరోజు స్వర్ణరథం:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన మంగళవారం ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం ఆలయ మాఢవీధుల్లో జరగనుంది. విశేష అలంకరణలో మలయప్పస్వామి స్వర్ణరథాన్ని ఉభయదేవేరులతో అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో భక్తులను కటాక్షించనున్నారు.

**- రెండోరోజు చక్రస్నానమహోత్సవం:** ద్వాదశి పర్వదినాన పవిత్రపుష్కరిణిలో వేకువజామున చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భక్తులు కూడా పవిత్ర స్నానాలాచరిస్తారు.

### శ్రీవారి సేవలో లక్ష్మీంద్రతీర్థస్వామి



**తిరుమల,డిసెంబర్ 24ప్రభాత వార్తప్రతినిధి:** కర్నాటక బెంగుళూరు కుందాపురం వ్యాసరాజమఠం పీఠాధిపతి లక్ష్మీంద్రతీర్థ స్వామికి టిటిడి చిన్నమర్యాద చేసింది. బుధవారం ఉదయం శిష్యులతో కలసి ఆలయంవద్దకు విచ్చేసిన స్వామివారికి ఆలయ పేష్కార్ రామకృష్ణ ,అర్చకులు ఇస్తికఫాలత్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించిన స్వామి ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### శ్రీవారి ఆశీస్సులతో మనసు ఆనందం: ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే మనసు ఆనందంగా ఉంటుందని ప్రముఖులు విశ్వాసం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం స్వామివారి నైవేద్యవిరామసమయంలో సింగపూర్ సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ రమేష్, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు, పారిశ్రామికవేత్త గల్లా జయదేవ్ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం లోపలకు చేరుకున్న ప్రముఖులు శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమలలో మీడియాకు దూరంగా ఉన్నారు.

# మరో సారి మాట నిలుపుకున్న డిసిఎం పవన్

- అభిమాని నాగేశ్వరమ్మ కిచ్చిన మాట కోసం ఇప్పటం వెళ్లిన ఉప ముఖ్యమంత్రి - అండగా ఉంటానని భరోసా.. - రూ. 50 వేల ఆర్థిక సాయం - మనుమడి చదువులకు రూ. లక్ష అందజేత - నాగేశ్వరమ్మ పోషణకు తన జీతం నుంచి ప్రతి నెలా రూ. 5 వేలు



అక్కున చేర్చుకుని తన బాధలు చెబుతున్న అభిమాని నాగేశ్వరమ్మ

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరో సారి తన మానవత్వాన్ని చాటుకున్నారు.ఇప్పటంలో తన అభిమాని,వృద్ధురాలు నాగేశ్వరమ్మ ఇంటికి స్వయంగా వెళ్ళారు."అమ్మా నీ పెద్ద కొడుకుని వచ్చా.. నిన్ను చూడడానికి వచ్చా.. బాగున్నావా.. నీ ఆరోగ్యం ఎలా ఉంది.. నాలుగు రోజులుగా నిన్ను చూసేందుకు వద్దామంటే ఆధికారిక కార్యక్రమాల వల్ల వీలుపడలేదు.. నీకిచ్చిన మాట కోసం ఈ రోజు పనులన్నీ వాయిదా వేసుకుని నీ కోసం వచ్చా." అంటూ మంగళగిరి నియోజకవర్గం, ఇప్పటం గ్రామానికి చెందిన వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ ఇంటికి వెళ్లిన సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆమెను ఆప్యాయంగా అక్కున చేర్చుకుని పలకరించారు. గత ప్రభుత్వ హయాంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారన్న అక్కసుతో ఇప్పటంలో ఇళ్ల కూల్చివేతల సమయంలో గత పాలకుల ఎదురు నిలచిన నాగేశ్వరమ్మ నా బిడ్డ ( పవన్ కళ్యాణ్ వస్తారు.. మీ బెదిరింపులకు భయపడం అంటూ రోడ్డెక్కారు. పవన్ కళ్యాణ్ స్వయంగా ఆ గ్రామానికి వెళ్లి అందరికీ భరోసా ఇచ్చారు. శ్రీమతి నాగేశ్వరమ్మ గారి ఇంటి కొడుకుగా అండగా నిలుస్తాను అని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఆ సందర్భంలో - గెలిచిన తరవాత తన ఇంటికి రావాలని నాగేశ్వరమ్మ కోరారు. ఆమెకు ఇచ్చిన మాట మేరకు బుధవారం నాగేశ్వరమ్మ ఇంటికి వెళ్లి ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులందరినీ పేరుపేరునా పలుకరించారు.సంక్రాంతికి చీర, ఖర్చులకు రూ. 50 వేల ఆర్థిక సాయం ఆ ఇంటికి కుమారుడిగా శ్రీమతి నాగేశ్వరమ్మ గారికి సంక్రాంతి పండుగ కానుకగా చీర బహూకరించారు. ఖర్చుల నిమిత్తం మరో రూ. 50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మాటల మధ్యన ఈ రోజుకీ కుటుంబ పోషణ నిమిత్తం పొలం పనులకు వెళ్తున్నట్టు శ్రీమతి నాగేశ్వరమ్మ గారు చెప్పారు. ప్రతి నెలా తన జీతం నుంచి పిఠాపురంలో అనాథ చిన్నారులకు ఇచ్చిన విధంగా రూ. 5 వేలు పోషణ నిమిత్తం ఇంటికి పంపనున్నట్టు తెలిపారు. దివ్యాంగుడైన నాగేశ్వరమ్మ మనుమడు మనోజ్ సాయి చదువుల నిమిత్తం రూ. లక్ష సాయం చేశారు. ఆమె కుమారుడు శ్రీ కొండయ్య క్యాన్సర్ తో బాధపడుతున్న విషయం తెలుసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 3 లక్షలు ఇచ్చారు.

# రుషికొండ ప్యాలెస్ వినియోగంపై త్వరలో నిర్ణయం

- ప్రజలకు ఉపయోగపడేలా, ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా రుషికొండ ప్యాలెస్‌ను వినియోగించాలని భావిస్తున్నాం.. - హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ఇస్తే బాగుంటుందని చర్చించామని వెల్లడి - 28న మరోసారి భేటీ.. కేబినెట్ దృష్టికి ప్రతిపాదనలు: మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడకుండా ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా, ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా విశాఖలోని రుషికొండ ప్యాలెస్ ను వినియోగించాలని భావిస్తున్నట్లు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ తెలిపారు. రుషికొండ ప్యాలెస్ ను ఎలా వినియోగించాలన్న అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ మూడవ భేటీ బుధవారం సచివాలయం రెండో బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగింది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వర్చువల్ గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీఏ సీఈవో, ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, పర్యాటక శాఖ అధికారులు శ్రీనివాస్, ఈశ్వరయ్యలు రుషికొండ ప్యాలెస్ కు సంబంధించిన వివరాలు కమిటీకి వివరించారు. సుదీర్ఘ చర్చల అనంతరం ప్యాలెస్ వినియోగంపై వచ్చిన పలు ప్రతిపాదనలను చర్చించామని, తాజ్, లీలా ప్యాలెస్, అట్మాస్ కోర్, ఫెమా సంస్థలు ముందుకొచ్చినట్లు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న రుషికొండ భవనాలు హోటళ్లకు పూర్తి అనుకూలంగా లేవని తెలిపారు. ప్యాలెస్ లపై అదనంగా భవంతులు నిర్మిస్తే బాగుంటుందనే అభిప్రాయాలు వచ్చినట్లు మంత్రులు పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనలపై మరోసారి ఈనెల 28న ఆన్ లైన్ జీవోఎం మీటింగ్ లో చర్చిస్తామన్నారు.ఆ సమావేశంలో వచ్చే తుది ప్రతిపాదనలను రాష్ట్ర కేబినెట్ ఆమోదం కోసం పంపనున్నామన్నారు. అంతిమంగా హాస్పిటాలిటీ వైపు మొగ్గు చూపుతూ వయబుల్ మోడ్ లో ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు సబ్ కమిటీ పేర్కొంది. బీచ్ ఫ్రంట్ వినియోగంలో అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తూ మాల్దీవులు, పుదుచ్చేరి తరహా విధానాలను అనుసరిస్తే బాగుంటుందని చర్చించామన్నారు. గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల పర్యాటక శాఖకు భారీ నష్టం వాటిల్లిందని మంత్రులు విమర్శించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రుషికొండ ప్యాలెస్ ను హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ఇస్తే బాగుంటుందని భావిస్తున్నట్లు తెలిపారు. కానీ కొంతమంది రుషికొండ కింద ఉన్న 9 ఎకరాలు హోటల్స్ కోసం అదనంగా అడిగారని తెలిపారు. సీఆర్ జెడ్ నిబంధనల ప్రకారం 7 ఎకరాల్లో ఎలాంటి నిర్మాణం చేయకూడదని తెలిసిందన్నారు. మిగిలిన 2 ఎకరాలను ఎలా వినియోగిస్తే బాగుంటుందో చర్చించామన్నారు. రుషికొండ ప్యాలెస్ లోని చివరి రెండు బ్లాక్ లు ప్రజలకు ఆర్ట్ గ్యాలరీ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం, ఇతర అవసరాల కోసం ఉంచుతామన్నారు. గత ప్రభుత్వ నిర్ణయం వల్ల ప్రజాధనం వృధా అయిందన్నారు. ఇవాళ జరిగిన భేటీలో పర్యాటక శాఖ భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని ఆదేశించామని నివేదిక వచ్చిన అనంతరం తదుపరి భేటీలో నిర్ణయం తీసుకుంటామన్నారు. రుషికొండ ప్యాలెస్ వైట్ ఎలిఫెంట్ లా మారిందని విమర్శించారు.

## నెల్లూరును స్మార్ట్ సిటీగా మార్చాలన్నదే నా లక్ష్యం : మంత్రి నారాయణ



**నెల్లూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని పలు డివిజ న్ల లో శంకుస్థాపన చేసి న మంత్రి ప్రభుత్వ పాఠశాలలో క్రీడామైదాన మైన కోర్టులను పరిశీ లించిన మంత్రి అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు మంత్రి వెల్లడి నెల్లూరును సుందరంగా తీర్చిదిద్ది అభివృద్ధి దిశలో ముందడుగు వేసేలా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా సిటీ నియోజవర్గ పరిధిలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు బుధవారం ఒక్కరోజే అనేక కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి చేశారు. 39 వ డివిజన్‌లో రామిరెడ్డి, ఇల్లి, రేవల పాటి కాలువల ఆధునీకరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. నారాయణ ఆశయాలు నెరవేరాలని ముస్లిం పెద్దలు దువా చేసి ఆశీర్వదించారు. మూలాపేట బాలికోన్నత పాఠశాలలో ఆధునీకరణ పనులు పరిశీలించి మూలాపేట చమ్మండి వారి తోట పార్కులో 15 లక్షలతో సిద్ధమౌతున్న వాలీబాల్ కోర్టును పరిశీలించారు .అదేవిధంగా 39వ డివిజన్ లో వాకర్స్ రోడ్ వద్ద ఉన్న వెంగన్న కాలువ పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టారు 42వ డివిజన్ మన్సూర్ నగర్ లో గచ్చుకాలువ ఆధునీకరణ పనులు పరిశీలించి భూమి పూజ చేశారు. అనంతరం డివిజన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులకు స్థానిక హర్షం వ్యక్తం చేస్తూ అభివృద్ధి ప్రదాత నారాయణ అంటూ గుమ్మడి కాయతో దిష్టి తీశారు.48వ డివిజన్ లో ఘోషాసుపత్రి ఆధునీకరణ పనులు పరిశీలించి 49వ డివిజన్ లోని మోడల్ హైస్కూల్ లో బాస్కెట్ బాల్ బ్యాట్మెంటన్ ,త్రోబాల్ కోర్టుల పనులను పరిశీలించారు. పలు సలహాలు ఇచ్చి గ్రౌండ్ కి నాలుగు వైపులా సోలార్ ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 52వ డివిజన్ పీ ఎం అర్ హైస్కూల్ లో వాలీబాల్, బ్యాట్మింటన్ కోర్టుల పనులను పరిశీలించారు వెళ్లిన ప్రతీ చోటా మంత్రికి అడుగడుగు స్థానిక ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు నెల్లూరుకు ముంపు ముప్పు తప్పించాలని సంకల్పించానని 2017 లో వర్షాలకు నెల్లూరు మునిగిపోయిందన్నారు.

## త్వరలోనే సినిమా టికెట్ రేట్లకు ఒకే జీవో ఉండేలా నిర్ణయం : మంత్రి కందుల దుర్గేష్

- సామాన్యులకు భారం లేకుండా, సినీ పరిశ్రమకు మేలు జరిగేలా త్వరలోనే నిర్ణయం..

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సినిమా టికెట్ ధరల విషయంలో నెలకొన్న గందరగోళానికి తెరదించుతూ, అన్ని సినిమాలకు వర్తించేలా ఒకే సమగ్ర జీవోను తీసుకురావాలని భావిస్తున్నట్లు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. బుధవారం సచివాలయంలో జరిగిన సినిమా టికెట్ ధరల హేతుబద్ధీకరణ కమిటీ సమీక్షా సమావేశం అనంతరం మంత్రి దుర్గేష్ మీడియాతో మాట్లాడారు. ప్రతి సినిమా బడ్జెట్‌ను బట్టి విడివిడిగా జీవోలు ఇచ్చే పద్ధతికి స్వస్తి పలికి, ఒకే విధానం కింద టికెట్ ధరలు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. సినిమా పరిశ్రమ మనుగడ సాగించడంతో పాటు, సామాన్య ప్రేక్షకుడిపై భారం పడకుండా సమతుల్యత పాటిస్తామని, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని సినీ పరిశ్రమకు మేలు జరిగేలా నిర్ణయం తీసుకుంటామన్నారు. పెద్ద బడ్జెట్ సినిమా, ఆర్టిస్టుల రెమ్యూనరేషన్ పై చర్చించి ఒక నిర్ణయానికి వస్తామన్నారు. అన్నింటికీ కేటగిరీ ప్రకారం సమానంగా టికెట్ల ధరలు పెంచే విధానం పరిశీలిస్తున్నామన్నారు. త్వరలోనే డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలతో సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. సినీ పరిశ్రమ సమస్యలు కూడా విని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తెలుగు సినిమా పాన్ ఇండియా దాటి పాన్ వరల్డ్ అయిందని అన్నారు. పాన్ ఇండియా సినిమా వల్ల నిర్మాతలకు బడ్జెట్ విపరీతంగా పెరుగుతోందన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఏపీలో సినిమా టికెట్ల రేట్ల హేతుబద్ధీకరణపై ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐ అండ్ పీఆర్ డైరెక్టర్, ఏపీ ఎస్ ఎఫ్ టీవీ మరియు టీడీసీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, లా డిపార్ట్ మెంట్ సెక్రటరీ, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ సమీక్షా సమావేశం ఇవాళ జరిగిందన్నారు. మల్టీప్లెక్స్ లు, సింగిల్ స్క్రీన్ల టికెట్ ధరల హేతుబద్ధీకరణపై, హై బడ్జెట్ సినిమా టికెట్ల పెంపునకు అనుసరించాల్సిన విధానాలపై కమిటీ చర్చించిందన్నారు. సమగ్రంగా చర్చించిన అనంతరం కమిటీ ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుందని వెల్లడించారు. ఇప్పటివరకు పాత జీవో ప్రకారం హోం శాఖ ద్వారా సినిమా టికెట్ రేట్లు పెంచుతున్నామని, ప్రస్తుతం లో బడ్జెట్, హై బడ్జెట్ సినిమాలకు ఎంత ధర ఉండాలనే అంశంపై కమిటీ చర్చిస్తోందన్నారు. ఎంత శాతం ఏపీలో చిత్రీకరణ జరపాలన్న అంశంపై నిబంధనలు నిర్ణయిస్తామన్నారు. షూటింగ్ లతో పాటు పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా నిర్ణయాలుంటాయన్నారు. ఒక విధానపరమైన నిర్ణయం తీసుకున్న తర్వాత త్వరలోనే కొత్త జీవో జారీ చేస్తామన్నారు. అందరి అభిప్రాయాలను తీసుకున్న తర్వాత నిర్మాతలకు ప్రభుత్వం అండగా ఉండేలా కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఇండియాలో ఏపీని చలచిత్ర నిర్మాణానికి ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. చలనచిత్ర, టెలివిజన్ పరిశ్రమ వృద్ధిని ప్రోత్సహిస్తామన్నారు.

# సంక్రాంతి నాటికి రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు : మంత్రి బిసి జనార్ధనరెడ్డి

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాత వార్తప్రతి నిధి:** గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో పవిత్ర తిరుమల క్షేత్రంలో అనేక అక్రమాలు, మహాపాపాలు జరిగాయని రాష్ట్ర కార్మిక, పరిశ్రమల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలు ఇప్పుడు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాల యంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి దర్శనానికి దేశ, విదేశాల నుంచి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, వారి సౌకర్యాల విషయంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా నిరక్ష్యం వహించిందని జనార్ధన్ రెడ్డి విమర్శించారు. అప్పటి టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పాత్రపై కూడా ఇప్పుడు ప్రజలకు స్పష్టత వస్తోందని, అయితే ఆ వ్యవహారాలు న్యాయస్థానాల పరిధిలో ఉన్నందున ఎక్కువగా మాట్లాడటం లేదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమలలో ప్రక్షాళన మొదలుపెట్టామని, ప్రసాదాలకు వాడే నెయ్యితో సహా అన్ని పదార్థాలకఠినపరీక్షించాకే వినియోగిస్తున్నా మని తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా ఏకాదశి రోజున వైకుంఠం దర్శనం ద్వారా 90 శాతానికి పైగా సామాన్య భక్తులకు దర్శన భాగ్యం కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వా నిదేనని మంత్రి పేర్కొన్నారు. అసలు దేవుడిపై నమ్మకం లేని వ్యక్తికి టీటీడీ లాంటి పవిత్ర సంస్థ బాధ్యతలు అప్పగించడమే గత ప్రభుత్వపు పెద్ద తప్పిదమని ప్రజలు భావిస్తున్నారన్నారు. గత ఆరు నెలలుగా కూటమి ప్రభుత్వ పనితీరుకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోందని జనార్ధన్ రెడ్డి చెప్పారు. డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్ నియామకాలు చేపట్టామని, సీఐఐ సదస్సుల ద్వారా రాష్ట్రానికి వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు విశ్వసనీయ గమ్య స్థానంగా మారిందన్నారు. కొత్త పోర్టు లు, ఐదు విమానాశ్రయాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. ప్రతిపక్షం తీరు మారాలి ప్రతిపక్ష నేతలు పెట్టుబడిదారులను భయపెట్టేలా మాట్లాడటం దురదృష్టకర మని, వారి



బెదిరింపులకు ఎవరూ భయపడరని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలు వైసీపీని 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేసినా ఆ పార్టీ నేతలకు ఇంకా బుద్ధి రాలేదన్నారు.

pnb Housing Finance Limited Ghar Ki Baat

అనుబంధం-IV-A ఇ-వేలం-స్థిరాస్తి (లు) యొక్క అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ద్వారా చదువవలెను రూల్ 8(6) నిర్దేశిత ఇ-వేలం స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కస్తూరా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ- 110001, ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్ : www.pnbhousing.com

శాఖా కార్యాలయం : ప్లాట్ నం.: 39-3, 2వ అంతస్తు, M.G. రోడ్, కళాంజలి షోరూం దగ్గర, విజయవాడ-520010

[illegible] M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ [illegible] సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యందు [illegible] రూల్ 8(6) మరియు 9 ప్రకారం [illegible] www.pnbhousing.com [illegible]

| [illegible] (A) | [illegible] (B) | [illegible] (C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | [illegible] (RP) (E) | [illegible] (F) | [illegible] (G) | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/RVIJ/1123/1180619 [illegible] B.O.: [illegible] విజయవాడ | రూ. 37,15,842.35 18.10.2024 నాటికి | భౌతికం | RS నం.40., ప్లాట్ నం.10, ఎనమల కుదురు, GP పెనమలూరు మండలం ప్రస్తుత YSR తాడిగడప మున్సిపాలిటీ, ఎనమల కుదురు, విజయవాడ (అర్బన్) కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521137. | రూ. 32,51,000 | రూ. 3,25,100 | 12.01.2026 | రూ. 10,000 | 02.01.2026 ఉ.11 గం.నుండి సా.5గం. మధ్య | 13.01.2026 ఉ.02 గం.నుండి మ.3గం. మధ్య | తెలియదు |

[illegible] 4. ఇట్టి ఇ-వేలం ద్వారా అమ్మకం విషయంలో తన కార్పొరేట్ కార్యాలయం ప్లాట్ నం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గుర్‌గావ్, హర్యానా 122003 యందు గల M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధీకృత అధికారి సహాయం చేస్తోంది. వెబ్‌సైట్ www.bankeauction.com [illegible] PNBHFL యొక్క అధీకృత అధికారి అయిన Mr. మాధవ్, మొబైల్ నంబర్: 9948562888. ఇ-మెయిల్: auction@pnbhousing.com లేదా www.pnbhousing.com సంప్రదించగలరు.

ప్రదేశము : విజయవాడ, తేది : 24.12.2025 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.


వార్త

> చదరంగంలో మాదిరిగానే జీవితంలో కూడా ముందుచూపు ఎంతో అవసరం.
> -ఐ.జాన్సన్

# ముదిమిలోనూ ఊరట!


వృద్ధాప్య వేగాన్ని వ్యాయామం ద్వారా తగ్గించుకోవచ్చునంటే ఓస్ ఇంతేనా!? అని అనిపిస్తుంది. అలా అనడమే తప్ప రోజూ ఓ అరగంట వ్యాయామం చేద్దామంటే అసలు తీరికే చిక్కదు. ప్రతి ఒక్కరు తమ జీవనశైలిని ఎప్పటికప్పుడు ఒత్తిడి, నిద్రలేమి, ఊబకాయాల దుష్ప్రభావాల నుంచి బయటపడే స్థాయిలోకి మార్చుకోవాలంటే కాస్త కష్టమే మరి! అలా మార్చుకోకపోతే ఆరోగ్య రీత్యా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని 'న్యూ సైంటిస్ట్' అనే శాస్త్ర విజ్ఞాన ఆంగ్ల పత్రిక ఒక అధ్యయన వ్యాసంలో ప్రస్తావించింది. ప్రపంచవ్యాప్తంగా వృద్ధాప్య ఛాయలు తమ సహజ పెరుగుదలతో నిమిత్తం లేకుండా ముందస్తుగానే హెచ్చరించే పరిస్థితి కనపడుతుందని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఒత్తిడి, వేడిమి,ఊబకాయం, హృద్రోగాలు, కేన్సర్ మనుషుల సహజ వయసుపై ప్రభావం చూపుతున్నాయన్న విషయం విదితమే. వాటి తీవ్రత తెలుసుకోకపోతే ముందస్తు మరణాలు సంభవించే అవకాశం లేకపోలేదు. ప్రపంచవ్యాప్తంగా గతంలో కంటే వేగంగా వృద్ధాప్యం తరుముకొస్తున్నట్లు వస్తున్న తాజా అధ్యయనాలు కొంత భయపెట్టేవే. అయితే ఇలాంటి ప్రమాదాన్ని తగ్గించుకోగల అవకాశాలపై శాస్త్రవేత్తల పరిశోధనలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఒకనాడు వృద్ధాప్యలో వచ్చే వ్యాధులు ఇప్పుడు అంతకన్నా చిన్న వయసులోనే సంక్రమిస్తున్నాయని వాషింగ్టన్ విశ్వవిద్యాలయంలో తాజాగా జరిగిన అధ్యయనంలో తేలింది. 1965కి ముందు జన్మించిన వ్యక్తులలో, ఇటీవలి దశాబ్దాలలో పుట్టిన వారిలో కంటే నిదానంగా వృద్ధాప్యపు ఛాయలు కనిపిస్తున్నాయి. 1965 తర్వాత జన్మించిన వారు ఎక్కువ ప్రభావానికి లోనవుతున్నారని, వీరికే వార్ధక్య లక్షణాలు కనపడుతున్నాయని గుర్తించింది. వృద్ధాప్యం, వృద్ధాప్య బాధలు,వ్యాధుల లక్షణాలు, సంక్రమిస్తున్న వ్యాధులపై జరిగిన అధ్యయనంలో ఎన్నో విషయాలను శాస్త్రజ్ఞులు గుర్తించారు. 2016లోఊబకాయంపై అధ్యయనం చేస్తున్న స్పెయిన్ వైద్య పరిశోధకులబృందం గుర్తించింది. ఊబకాయ జీవ సంబంధమైన ప్రభావాలు వృద్ధాప్యాన్ని ముందే తెస్తున్నాయని చెప్పారు. ఊబకాయం వల్ల కొవ్వు కణాలు పెరిగే పరిస్థితులు, ఆ తర్వాత అవి కరిగే అంశాల్ని పరిశీలించి చూస్తే వ్యాయామం వల్లకలిగే ప్రయోజనాలు తెలుస్తాయి. సామర్థ్యం క్షీణించటం, జీవక్రియల్లో చురుకుదనం తగ్గటం, వాతం మూలంగా కండరాలు, ఎముకలు, గుండె నాళాల వ్యవస్థ సహా శరీరంలోని అనేక అవయవాల పనితీరు సన్నగిల్లటం ఇందుకు కారణమని పరిశోధకుల శాస్త్రీయ అంచనా. నిరుడు వాషింగ్టన్ విశ్వవిద్యాలయ పరిశోధన శాలలలో శీఘ్ర వృద్ధాప్యాలను గమనించేందుకు 1లక్ష 50వేల మంది రక్త నమూనాలను ప్రదర్శించారు. ఆ నమూనాలన్నీ 37నుంచి 54 ఏళ్ల వయసు వారివే. ఆ పరిశోధనలో 1965 తర్వాత జన్మించిన వారిలో 17శాతం వృద్ధాప్య ఛాయలు ఎక్కు వ వేగవంతంగా ఉన్నట్లు తేలింది. వారిలో ముందుగానే ఊపిరితిత్తులు, జీర్ణావయవ, గర్భాశయ, పేగు క్యాన్సర్లు వచ్చే సంకేతాలు కనిపించాయి. నడి వయస్కులు కేవలం ఊబకాయం వల్లనే వృద్ధాప్యానికి చేరువవుతున్నారని నిర్ణయించారు. వరల్డ్ ఒబేసిటీ ఫెడరేషన్ డేటా ప్రకారం 519ఏళ్ల వారిలో ఊబకాయం రేట్లు 1975 – 2022మధ్య సుమారు 1000 శాతం వరకు పెరిగాయి. జీవనశైలిలో మార్పులు చేసుకోవటం ద్వారా ఊబకాయాన్ని,వృద్ధాప్య వేగాన్ని తగ్గించుకోవచ్చని శాస్త్రజ్ఞులు సూచిస్తున్నారు. వయోవేగాన్ని గుర్తించి వారు అంత వేగంగా ఎందుకు వృద్ధాప్యంలోకి జారుకుంటున్నారో తెలుసుకునేందుకు 'ఎపి జెనెటిక్' పరీక్ష చేస్తారు. తద్వారా ఆ వ్యక్తి డీఎన్ఏలో మార్పులను గమనించి వారి వృద్ధాప్యవేగాన్ని అంచనా వేస్తారు. దానిని బట్టి కూడా పలు జాగ్రత్తలు తీసుకునే వీలుంది. ఇది రోజువారీ ప్రక్రియ కాదు. కనుక తరచు పరీక్షలు చేసుకోవడం సాధ్యంకాదు. ఊబకాయులందరూ సాధారణంగా తీసుకునే జాగ్రత్తలే తీసుకుంటే అనారోగ్యం పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు. జీవన శైలి తేడా లతో కొంతమంది వారి వాస్తవ వయసు కంటే 10 ఏళ్లు ఎక్కువగాలేదా 10ఏళ్లు తక్కువగా కనిపిస్తున్నారు. ఆరోగ్య కరమైన ఆహారం,లేదా బరువు తగ్గించే మందుల ద్వారా ఊబకాయాన్ని నివారించటం ద్వారా వయసు మీద పడే వేగాన్ని తగ్గించవచ్చు. ముందస్తు వార్ధక్యానికి కేవలం ఊబకాయం, ఒత్తిడి, కాలుష్యం కాదు. వాతావరణ మార్పులూ దోహదపడుతున్నాయి. శరీరంలోని అవయ వాలు సతాయించకుండా ఉంటే శతాధిక వత్సరాలు బతి కేయడం అలాంటి పరిస్థితి చక్కని వ్యాయామం ద్వారానే సాధ్యమని చెప్పిన మాటలను నమ్మడం తప్పని సరి. ప్రపంచంలోనే అమెరికాలో ఉన్న కెన్ని నికోలే 115 ఏళ్లు బతికింది. జపాన్‌కు చెందిన మి స్వాజుకి 117 ఏళ్లు. ఇప్పటికీ బతికేఉంది. ఇవి నిదర్శనాలు కాదనగలమా! ఈ ఏడాది ఆరంభంలో సదరన్ కాలిఫోర్నియా విశ్వ విద్యాలయంలో 50 ఏళ్ళు పైబడిన 3,686 మంది వివరాలను పరిశోధించారు. వాతావరణంలోని అధిక స్థాయిలకు గురైన వ్యక్తులు మరింత వేగంగా వృద్ధాప్యానికి చేరువవుతున్నారని, ఉష్ణోగ్రతలో ప్రతి 10శాతం పెరుగుదల వారి వయసును 1.4 నెలలు పెంచుతోందని కనుగొన్నారు. గత ఆగస్టులో హాంకాంగ్ విశ్వవిద్యాలయం లో జరిగిన మరో అధ్యయనంలో 25 వేల మంది వయోజనుల డేటా పరిశీలన చేసి వారి శారీరక, మాన సిక ఆరోగ్య పరిస్థితులను బట్టి స్థిరమైన వ్యాయామమే మేలని నిర్ణయించారు. వృద్ధాప్య వేగాన్ని వ్యాయామం ద్వారా తగ్గించుకోగలగడం శుభకరం.

> దూరంగా ఏముందో ఆలోచన చేయనివారికి, సమీపంలోనే ప్రమాదం కాచుకుని ఉంటుంది.



హెచ్. లాంగ్‌ఫెలో

> విజయం వల్ల లాభాలు ఆశించేవారు ఆ విజయాన్ని పొందేందుకు తిప్పలు పడక తప్పదు.



డబ్ల్యు. ఎమర్సన్

## ప్రజావాక్కు



### వృద్ధులు అనాథలు కాకూడదు !

**తల్లిదండ్రుల** ఆస్తులుపంచుకోవటానికి కొడుకులు, కూతుళ్లు ముందుకు వస్తారు. తల్లిదండ్రుల్ని ప్రేమగా చూసుకునేందుకుమాత్రంవాళ్ళమనస్సులు వెనక్కిపోతున్నాయి. ఇప్పుడేదోవయస్సులో వుండి, ఆరోగ్యంతో, ఒంటిబలంతో ఉన్నామనుకుంటే పొరపాటు. ఎప్పుడూ ఇలాగే ఉంటామనుకుంటే మహాపొరపాటు. అందరికీ వయస్సు పెరుగుతుంది. వృద్ధాప్యం వస్తుంది. చేసుకోలేని స్థితి దాపురిస్తుంది. ఇప్పుడు కళ్ళుమూసుకుపోయికన్నవాళ్ళని అనాదరణకి గురిచేసి, అసహించుకొని, అన్యాయంచేస్తే చేసుకున్నవాడికిచేసుకున్నంత మహదేవ!అన్నట్లు రేపువీళ్ల కొడుకులు, కూతుళ్లు అలాగేచేస్తారు. అప్పుడు తెలుస్తుంది చేసిన పాపమేమిటో! కొడుకులు, కూతుళ్ళ అభివృద్ధి కోసంఇదివరకు అమ్మ,నాన్నపడిన ఆరాటాన్ని,ఆతృతని, ఆవేదనని గుర్తుచేసుకొని, అర్థం చేసుకొని, తమ ఇంత అభివృద్ధికి వాళ్లే కారణమని వాళ్ళనిఅనాథల్ని చేయకుండా, చూసుకోవాలి.

- మా.శ్రీ.రాజు, పాల్వంచ

### గ్రామీణ రోడ్లను బాగు చేయాలి

**ఇటీవలి** కురిసిన భారీ వర్షాలకు గ్రామీణ ప్రాంత రోడ్లు ప్రమాదకరంగా మారాయి. చాలా గ్రామాలలో పొలాల నుండి భారీగా కురిసిన వర్షపు నీరు రోడ్ల పై నుండి ప్రవహించి రోడ్లు కోతకు గురైయ్యాయి. ఈ పరిస్థితుల్లో గ్రామీణ రోడ్లు గుంతలమయంగా మారి, కంకరతేలి ప్రమాదాలు జరిగేవిధంగా తయారయ్యాయి. అదేవిధంగా రోడ్ల వెంట కంపచెట్లు పెరిగివాహనదారులు గాయపడేవిధంగా ఉంటున్నాయి. వెంటనే సంబంధిత అధికారులు గ్రామీణ ప్రాంతాలలో ప్రమాదకరంగా దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలి.

- టి. యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా

### ఆయుర్వేద వైద్యంపై దృష్టి

**మనదేశంలో** 95శాతం వ్యక్తులు అల్లోపతి వైద్యంపైనే ఆధారపడ్డారు. ఈ వైద్య విస్తృత పరిశోధన పరిస్థితులకు కారణంగామారింది. ఇటీవల జాతీయస్థాయిలో సంప్రదాయవైద్యం కూడా అందుబాటులోకి వచ్చి ప్రత్యామ్నాయ ఎంపికకు వైద్యశాలలు, మందులు వగైరా ఏర్పాటు నిమిత్తం దృష్టిసారించారు. ఆయుర్వేద వైద్యం తక్కువ ఖర్చుతో ప్రజలు అలవాటు పడడం మంచిది.

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

### భారత్‌కు కృతజ్ఞత చూపాలి

**భారత్** చరిత్రలో నిలచిపోయే గొప్పసహాయం 1971లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ మొక్కవోని సంకల్పంతో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి బంగ్లాదేశ్ అనే దేశాన్ని నిర్మించినందుకు ప్రతీ బంగ్లా పౌరుడు భారత్‌కు జీవితాంతం కృతజ్ఞత చూపాలి. ఈ ప్రయత్నంలో బంగ్లా బంధువుగా పేరుగాంచిన షేక్ ముజఫర్ రహ్మాన్‌నిత్యంమన మహాత్మాగాంధీని స్మరించుకోవాలి. ఆయన విగ్రహానికి జయంతి, వర్ధంతి రోజున పూలదండలు వేసి ఆయన చేసిన కృషిని తలచుకోవాలి. ఆయన కుమార్తె షేక్ హసీనా పాలనవరకు భారతదేశంతో స్నేహహస్తాన్నిసారించింది. ఇప్పుడా బంగ్లాదేశ్ కృతజ్ఞతగా మెలగవలసిన సమయంలో కృతఘ్నత చూపిస్తున్నది. అవామీలీగ్ పార్టీ ప్రభుత్వాన్ని గద్దెదించిన మూల విరాట్టుగా చెప్పబడుతున్న షరీఫ్ ఉస్మాన్ హాది మరణంతో ఈ విధ్వంస కాండ జరిగిందని వార్త. అన్ని ప్రజా ప్రభుత్వాలు ఈ చర్యను తీవ్రంగా ఖండించాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### వైద్య కళాశాలల విస్తరణ అవసరం

**వైద్య** విద్యను, ఆరోగ్య సేవలను సామాన్య ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగంగాఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ప్రభుత్వ వైద్య కళాశాలల విస్తరణ అవసరంగా మారింది. ప్రస్తుతం లభ్యమవుతున్న గణాంకాల ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రైవేటువైద్య కళాశాలల సంఖ్య ప్రభుత్వ కళాశాలల కంటే ఎక్కువగాఉంది. ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 18 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఉంటే, తెలంగాణలో ఇటీవల 8 కొత్త కళాశాలలు మంజూరు కావడంతో ప్రభుత్వ కళాశాలల సంఖ్య 34కి పెరిగింది. ప్రభుత్వ వైద్య కళాశాలలు విద్యా, సామాజిక రీత్యా అనేక ప్రయోజనాలను అందిస్తాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సర్పంచ్‌ల బాధ్యతలు

**నూతనంగా** ఎన్నికైన సర్పంచ్‌లు ఆయా గ్రామాలలో ఇతర కులాలు, గ్రామాలు, ఇతర మండలాలకు చెందినవాళ్ళు ఎస్సీ, ఎస్టీ, వికలాంగులకు సంబంధించిన ఇంటి స్థలం అక్రమంగా ఆక్రమించి మరుగు దొడ్లు, స్నానం గదులు నిర్వహించడం జరుగుతుంది. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీచట్టం కిందకేసులు నమోదు చేసి ఎస్సీ ఎస్టీల వికలాంగుల భూములు వారికి అప్పగించి తగిన న్యాయం చేసే విధంగా ప్రభుత్వం నూతన సర్పంచుల కు ఆదేశాలు జారీ చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# గ్రామీణ ఉపాధి 'భరోసా' పదిలమేనా?

**ప్రపంచ ఆర్థిక మాంద్యం, కరోనా సమయంలో కోట్లాదిమంది వలస కూలీలు మనదేశంలో ఆర్థికంగా ఎటువంటి ఒడిదొడుకులను ఎదుర్కోలేదంటే ప్రత్యేక కారణం ఉపాధి హామీ చట్టమే. రాష్ట్ర విభజన సందర్భంలో సాక్షాత్తు పార్లమెంట్లో ముక్తకంఠంగా ఇస్తామన్న ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇస్తాన్నన్నవారు ఇప్పటివరకు ఆ ఊసేలేదు. అటువంటిది 40శాతం నిధులు రాష్ట్రాలు సమకూర్చుకోవాలంటే ప్రస్తుతమున్న తెలుగు రాష్ట్రాలకు వీలవుతుందా, పనిరోజులు పెంచి కేంద్రం నిధులకు నీళ్లొదిలింది ఈ కొత్త చట్టంతో. పార్లమెంటులో మన రాష్ట్ర పార్టీలు ఈపథకంపై రాష్ట్ర ఆర్థిక, సామజిక పరిస్థితిని లేదా వారిసలహాలు, సూచనలు ఇవ్వకపోవడం గ్రామీణ పేదకూలీలను పరిహసించ డమే అవుతుంది.**

డా. ఎ . భాగ్యరాజ్

చారిత్రాత్మక ఉపాధి హామీ చట్టంలో వచ్చిన మార్పులు గ్రామీణ కూలీ, కార్మికుల హక్కులను బలపరుస్తాయా లేదా అనే భయాలు మొదలయ్యాయి. బలహీనత చట్టంలో కాదు ఉద్దేశంలోను, నిర్మాణపరంగా ఉందా అనేది చూడాలి. ఉపాధి హామీ ఒక పథకం కాదు, ఒక హక్కు. భారత ప్రజాస్వామ్యంలో ఉపాధిహామీ పథకం (మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం) కేవలం పేదలకు పనికల్పించే ప్రభుత్వ పథకం మాత్రమే కాదు. అది గౌరవంగా బతికే హక్కుకు అనుబంధమైన ఒక సామాజిక భద్రతా చట్టం. భారత రాజ్యాంగం ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు అంటే కేవలం ప్రాణం నిలుపుకోవడం కాదు, గౌరవంతో బ్రతికేందుకు అవసరమైన పని, ఆహారం, ఆశ్రయం, భద్రత అన్నీకూడా ఈ చట్టంలో భాగమే. ఈపథకానికి చట్ట రూపం ఇచ్చిందే 2005లో వచ్చిన ఉపాధి హామీ చట్టం. 1990ల తర్వాత భారతదేశం ప్రైవేటీకరణ,ప్రభుత్వ ఉద్యోగాల తగ్గింపు, వ్యవ సాయ రంగంలో సంక్షోభం, గ్రామీణ నిరుద్యోగం పెరుగు దలవలన రైతులు కూలీలు, కూలీలు,వలస కూలీలు గ్రామాలు వదలి వెళ్లటం వలనఖాళీ అవుతున్న ఊర్లుగా మారాయి. ఈ సామాజిక విపత్తుకు సమాధానంగా రూపొందిందేఉపాధి హామీ చట్టం. ఈ చట్టం వలన ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి 100 రోజులు పని హక్కుగా ఇవ్వడం జరిగింది. స్థానికంగా ఉపాధి కల్పించడం వలన వలసలను అరికట్టడం,గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం ప్రధానమైనది. ఉపాధి లేకపోతే ఆహారం లేదు, ఆరోగ్యం లేదు, విద్య లేదు, స్వేచ్ఛలేదు. ఉపాధి హామీ చట్టం ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడే పథకంకాదు,డిమాండ్ చేసినప్పుడు పని ఇవ్వాల్సినది ప్రభుత్వ బాధ్యత. పని ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలి. ఇదే చట్టం లక్షణం. స్వాతంత్ర్యానంతరం ప్రజలలో గణనీయమైన మార్పును అందించిన పథకాలలో జాతీయ ఉపాధి హామీ పథకం ఒకటి. మన్మోహన్ సింగ్ ప్రధాని కాలంలో ప్రముఖంగా చెప్పుకోవలసిన ప్రధానమైన పథకంగా చెప్పుకోవచ్చు. ఇది నగర గ్రామీణ ఆర్థిక వ్యత్యాసాలను రూపుమాపడానికి, గ్రామాల్లో పంటకాలం మినహా నిరుద్యోగం ఎక్కువగా ఉంటుంది. దాని వలన వలస కూలీలుగా పక్క రాష్ట్రానికో, పట్టణానికో ఎక్కువగా ఉండేది. దానిని రూపుమాపడానికి వచ్చిన పథకమే ఈ ఉపాధి హామీ పథకం(2005). తరువాత ఇది చట్టంగా రూపుదిద్దుకొని 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా మారింది. ఈ చట్టం ప్రధాన ఉద్దేశ్యం ప్రజల మధ్య ధనచక్రాన్ని పెంచడమే ప్రధాన ఉద్దేశం. తొలిదశలో ఉపాధి హామీ 2006-2013 మధ్య కోట్లాది మంది గ్రామీణ పేదలకు ఉపాధి, మహిళల భాగస్వామ్యం 50 శాతానికి పైగా దళితులు, ఆదివాసీలకు ఉపాధి కల్పించింది. గ్రామాల్లో చెరువులు తవ్వడం, రహదారులు, కాలువలు నిర్మించుకోవడం వలన గ్రామీణ పేదల ఆదాయం పెరగడం, స్థానిక మార్కెట్లకు గిరాకి, పేదరికం తగ్గడానికి ముఖ్య కారణంగా మారింది. 2014 తర్వాత పాలకుల దృష్టిలో ఉపాధి హామీ చట్టం భారంగా, పేదలను సోమరులుగా చేసే పథకంగా, ఉత్పాదకత లేని ఖర్చుగా చూడడం కారణంగా బడ్జెట్ కత్తిరింపులు,చెల్లింపుల్లో ఆలస్యం, పని దినాల తగ్గింపు,హక్కుగా ఉన్న ఉపాధి వారి దయా దాక్షిణ్యాలపై ఆధారపడింది. ఉపాధి హామీ చట్టం ప్రకారం డిమాండ్ ఉన్నంత పని ఇవ్వాలి. నిధులు అడ్డంకికాకూడదు. కానీ వాస్తవం ఏంటంటే సంవత్సరాంతానికి నిధులు ఖాళీ అని, నెలల తరబడి కూలీ వేతనాలు బకాయి చెల్లించక పోవడం, రాష్ట్రాలపై నిందలేయడం పూర్తిగా చట్ట ఉల్లంఘన తప్పించుకొనే ప్రక్రియగా మారింది. ప్రస్తుత పథకం (విబిజి రామ్‌జి)బిజెపి ప్రభుత్వం ఎటువంటి ముందస్తుగా



ప్రతిపక్షాలకు తెలియజేయకుండా, చర్చలు జరపకుండా నిన్నటి శీతాకాల సమావేశంలో ప్రవేశపెట్టి ఆమోదంపొందిన ఈ వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ (విబిజిరామ్‌జి) గురించి మొదటిదిగా చెప్పుకోవలసింది ఏదైనా పని ఉంటే మాత్రమే పనికి తీసుకుంటాము అనేది. దీనివలన పని ఇవ్వాలనే చట్టం నీరుగారిపోతుంది అనేది ప్రతిపక్షాల ఆదోళన. రెండోది డిమాండెపై పని చేయండి అనేది పోయి, ఆ గ్రామంలో ఉండే పనికి ఎంతమంది,ఎన్నిరోజులు అవసరమో అన్నిరోజులు మాత్రమే పని ఉంటుంది. ఒకొక్క రాష్ట్రానికి తగ్గట్టు రోజు కూలీ నిర్ణయించబడుతుని అని చెబుతూ రాష్ట్రాలు 40 శాతంనిధులు సమకూర్చుకోవాలని పెట్టడం రాష్ట్రాలకు ఇబ్బందికరమైనది. రాష్ట్రాల నుంచి పన్నులన్నీ కేంద్రంతీసుకొని రాష్ట్రంపై బరువు పెడితే ఎలా? చట్టంగా ఉన్నప్పుడే కేంద్ర ప్రభుత్వం సరిగా నిధులివ్వడం లేదు. అటువంటిది బాధ్యతల పేరుతో రాష్ట్రంపై40శాతం నిధులను సమాకూర్చుకోవడానికి భాగస్వామ్యం చేసి కేంద్రం వెనక్కితగ్గడమే ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది. ఇది ఒకరకంగా కేంద్రం చేస్తున్న రాజకీయమే. పాత ఉపాధి హామీలో 33శాతం మహిళలకు ప్రధమంగాఉండాలి. కానీ ఈ చట్టంలో కచ్చితమైన సంఖ్య చెప్పలేదు. మహిళలు, దళితులు, ఆదివాసీలు మొదట నష్టపోతారు. ఉపాధి హామీ బలహీనపడితే ముమ్మాటికీ గ్రామాలలో పేదమహిళల ఆదాయం తగ్గుతుంది. దళితుల ఆర్థిక స్వాతంత్ర్యం దెబ్బతింటుంది. ఆదివాసీల జీవనాధారం కూలిపోతుంది. ఇది కేవలం ఆర్థిక సమస్య కాదు, సామాజిక న్యాయంపై దాడిగా చూడవలసి వస్తోంది. డిజిటలైజేషన్ పేరుతో ఆధార్ లింకింగ్, మస్టర్ (హాజరు పట్టిక)రోల్ ఫోటోలు పెట్టడం మంచిదే. వాటివలన గ్రామాలలో పని వాటి విలువలలో పారదర్శకత ఉంటుంది. కానీ అందరికి ఆండ్రాయిడ్ చరవాణి అందుబాటులో ఉంటుందా అనేది ప్రశ్న. దేశవ్యాప్తంగా ఉన్న పేదవారికి అడిగినన్ని రోజులు వారు డిమాండ్ చేసినన్ని రోజులు పని ఇవ్వాలనేది పాత చట్ట రూపకల్పనకు ఆత్మ. కానీ ఈ చట్టంలోని సెక్షన్ 5(1) ప్రకారం ఎప్పుడు, ఎక్కడ పథకం అమలౌతుందనే విచక్షణాధిహారం కేంద్రం చేతిలో ఉంటుంది. ఇది ఆమోద యోగ్యమైనది కానిది. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ముందుండి నడిపించిన గాంధీ పేరుని ఈ పథకంపేరు నుండి తీసివేయడం వారిరాజకీయ దురుద్దేశాన్ని తెలియజేస్తుంది. చూస్తుంటే ఒక విధంగా ఇది రాజకీయ వ్యూహంగా కనిపిస్తోంది. బిజెపి గత పదిసంవత్సరాలనుండి మొదటి నాళ్లలో ఇందిరాగాంధీని అత్యవసర (ఎమర్జెన్సీ) కాలాన్ని చూపించి పదేపదే ఆమెను తక్కువ చేసి చెప్పారు. తరువాత నెహ్రూని చైనాతోయుద్ధం, కాశ్మీర్ వ్యవహారం, సోషలిజంపై నిరంతరం చిన్నబుచ్చే పనిచేయడం చేస్తున్నారు. ఆ క్రమంలోనే గాంధీ పేరును ఈ ఉపాధి హామీపేరును మార్చి రాముడి పేరు చేర్చిమత రాజకీయానికి స్థిరమైన బీజంవేస్తోంది. అన్ని మతాలవారు ఈ పథకంలో పనిచేసే వారుంటారు. కానీ ఈ ప్రభుత్వం జాతీయ నాయకుల స్ఫూర్తిని మరచి మతరాజకీయానికి తెరలేపింది. రాముడి పేరుచేర్చాలంటే కొత్తగా ఒకపథకం పెట్టిచేయలేరా! ఒక విధంగా భవిష్యత్తు తరాలకు మతవాదాన్ని పెంచే విధంగా ఉంది. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ముందుండి నడిపించిన నాయకులను దూరంచేయడమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. గాంధీ దేశ నిర్మాణాన్ని తన సిద్ధాంతాలతో, త్యాగాలతో, పోరాటాలతో ఒక్క చుక్క రక్తం చిందించకుండా ముందుకు నడిపించి స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుడు. ఇప్పటికీ ఈదేశంలో అంతఃకలహాలు,మతకలహాలు లేకుండా ఉన్నాయంటే కారణం ఆయన నడిచిన, చూపిన దారి వల్లనే. అంతటి మహనీయుని పేరుని గ్రామీణ ఉపాధి చట్టం నుంచి తొలగించడం దేశానికే అవమానకరమైనది. ఈ పథకం వలన ముఖ్యంగా రైతుల ఆత్మహత్య, వలసలు తగ్గింది. ప్రపంచ ఆర్థిక మాంద్యం, కరోనా సమయంలో కోట్లాదిమంది వలస కూలీలు మనదేశంలో ఆర్థికంగా ఎటువంటి ఒడిదొడుకులను ఎదుర్కోలేదంటే ప్రత్యేక కారణం ఉపాధి హామీ చట్టమే. రాష్ట్ర విభజన సందర్భంలో సాక్షాత్తు పార్లమెంట్లో ముక్తకంఠంగా ఇస్తామన్న ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇస్తాన్నన్నవారు ఇప్పటివరకు ఆ ఊసేలేదు. అటువంటిది 40శాతం నిధులు రాష్ట్రాలు సమకూర్చుకోవాలంటే ప్రస్తుతమున్న తెలుగు రాష్ట్రాలకు వీలవుతుందా, పనిరోజులు పెంచి కేంద్రం నిధు లకు నీళ్లొదిలింది ఈ కొత్త చట్టంతో. పార్లమెంటులో మన రాష్ట్ర పార్టీలు ఈపథకంపై రాష్ట్ర ఆర్థిక,సామజిక పరిస్థితిని లేదా వారిసలహాలు, సూచనలు ఇవ్వకపోవడం గ్రామీణ పేదకూలీలను పరిహసించడమే అవుతుంది. మన తెలుగు రాష్ట్రాల పార్లమెంటు సభ్యులు బెంగాల్,తమిళనాడు సభ్యులను చూసినేర్చుకోవాలి. ప్రభుత్వాలకు పథకాల పేర్లమార్పు మీదఉన్న శ్రద్ధకంటే నిర్వహణ మీదచూపిస్తే బాగుంటుంది. ●

# కమ్యూనిస్టు ఆలోచనల తిరోగమనం!



అభిషేక్ జగిని

ఇటీవల కేరళ రాష్ట్రంలో ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికలు భారత రాజకీయాల్లో ఓ కొత్త అధ్యాయానికి నాంది పలికాయి. తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ-ఎన్డీయే కూటమి స్పష్టమైన మెజారిటీ సాధించి, 45 ఏళ్లుగా కొనసాగిన ఎల్డీఎఫ్ ఆధిపత్యాన్ని చరిత్రలో నిలిచిపోయేలా తుడిచిపెట్టింది. 100 వార్డుల్లో 51 స్థానాలు గెలుచుకుని, తొలి సారిగా మేయర్ పదవిని చేపట్టబోతోన్న బీజేపీ విజయం, కేరళ యువత అభివృద్ధి, ఆధునికత వైపు తలంచిన స్పష్టమైన సంకేతం. ఇది కేవలం రాజకీయ విజయం కాదు. కమ్యూనిస్టు ఆలోచనాపద్ధతి కూలిపోతున్న సంకేతం. త్రిపుర, బెంగాల్ అనంతరం ఇప్పుడు కేరళలో కమ్యూనిస్టు ఆధిపత్యం వెనక్కి వెళ్లడం, భారత రాజకీయ పరిణామంలో సహజమైన తదుపరి ఎనర్జీ మార్పు అని చెప్పవచ్చు. తిరువనంతపురంతోపాటు మొత్తం 93వార్డులు గెలుచుకున్న బీజేపీ, పాలక్కాడ్ మున్సిపాలిటీలో తన పట్టు కొనసాగించింది. త్రిపునితురలో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించడం,గత ఎన్నికలతో పోలిస్తే గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీనడ్డా ఈ విజయాన్ని కేరళలో మార్పుకోసం ప్రజల కోరికగా విశ్లేషించారు. ప్రధాని నరేంద్ర మోడీ వికసిత కేరళ దృష్టి, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపట్టిన రహదారులు, ఆరోగ్యం, విద్యవంటి అభివృద్ధి కార్యక్రమాలు యువతను ఆకర్షిస్తున్నాయి. ఉదాహరణకు, తిరువనంతపురంలో డెలివరీ వర్కర్‌గా ప్రారంభించి ఎన్నికల్లో విజయం సాధించిన శ్రుతి ఎమ్ వంటి అభ్యర్థులు పార్టీని ప్రతిబిం బించే మెరిట్ ఆధారిత వ్యవస్థకు నిదర్శనం. ఇది వంశపారంపర్య రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామిక విలువలను నిలబెడుతోంది. కమ్యూనిస్టు ఆధిపత్యం కుంగిపోతుంది. త్రిపురలో ఒకశాతం ఓట్లతో ప్రారంభించి బీజేపీ రెండుసార్లుప్రభుత్వం ఏర్పాటు చేసింది. బెంగాల్‌లో సీపీఎమ్ ఆస్తిత్వమే ప్రశ్నార్థకమైంది. ఇప్పుడు కేరళలో ఎల్డీఎఫ్ ఒక్క కార్పొరేషన్‌కే పరిమితమైంది. ఉత్తర కేరళలో ముస్లిం ఓటర్ల లో కూడా కొత్త తరహా ఆలోచన చోటు చేసుకుంటోంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పినట్టుగా, కేరళలో 25శాతం ఓటు షేర్ సాధించాలని బీజేపీ తీసుకున్న సంకల్పం ఈ ఫలితాలతో మరింత బలమైనది. బీజేపీ నాయకులు సోషల్ మీడియాలో యువత అభివృద్ధి, జాతీయ వాదం వైపు మొగ్గు చూపుతున్నట్టు విశ్లేషిస్తున్నారు. న్యూస్ రిపోర్టులు కూడా ఈ ధోరణిని ధృవీకరిస్తున్నాయి. హిందూ ఓటర్లు బీజేపీ వైపు సానుకూలంగా మారుతున్నారు. ఎల్డీ ఎఫ్ హిందూ అవుట్‌రీచ్ విఫలమైంది. సమతుల్య దృష్టితో చూస్తే యూడీఎఫ్ (కాంగ్రెస్ నేతృత్వం) ఇప్పటికీ నాలుగు కార్పొరేషన్లు, అనేక పంచాయతీలు గెలుచుకొని ఆధిక్యంలో నిలిచింది. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ బీజేపీ ప్రదర్శన 'చారిత్రాత్మకమని'పేర్కొనడం, రాష్ట్రరాజకీయ డైనమిక్స్ మార్పుకు ప్రతీక. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా బీజేపీ బలపడటం అవసరమే అయినప్పటికీ, ఈఎన్నికల ఫలితాలు యూడీఎఫ్-ఎల్డీఎఫ్ మధ్యసుదీర్ఘ ద్వంద్వ రాజకీయాలకు సవాల్ విసురుతున్నాయి. ముగింపుగా, కేరళ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ వ్యాప్తిని, కమ్యూనిస్టు క్షీణతను స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి. ఉత్తరంనుంచి దక్షిణం వరకు వికసిత భారత్" దిశగా యువత ముందుకు సాగుతోంది. ●

# సామాజిక రుగ్మతల నుంచి బయటపడలేమా?

మేకిరి దామోదర్

ధూమపానం, మద్యపానం ఆరోగ్యానికి హానికరమని అందరికీ తెలుసు. దీనిపై ప్రభుత్వాలూ, వైద్య నిపుణులూ ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉన్నారు. పొగాకు, మద్యం ఉత్పత్తులపై భయానక చిత్రాలు,ప్రకటన బోర్డులు, సినిమాల్లో కూడా మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హానికరం అనే హెచ్చరికలు తప్పనిసరిగా దర్శనమిస్తుంటాయి. అయితే ఈ హెచ్చరికలు చూసి నిజంగా ఎంతమంది ఈ దురలవాట్లకు దూరమవుతున్నారు? సమాధానం అందరికీ తెలిసినదే. హెచ్చరికలు పెరుగుతున్నా, వ్యసనాలు తగ్గడం లేదు. ఫలితంగా ప్రాణాంతకమైన క్యాన్సర్లు, గుండె జబ్బులు, కాలేయవ్యాధులు వంటి అనేక రుగ్మతలు పెరుగుతున్నాయి. ఎన్నో పచ్చటి సంసారాలు ఈ వ్యసనాలబారిన పడి ఛిన్నాభిన్నమవుతున్నాయి. ధూమపానం, మద్యపానం వంటి ప్రజారోగ్యానికి తీవ్ర హాని కలిగించే ఉత్పత్తులను సమూలంగా నిర్మూలించాల్సిన ప్రభుత్వాలు, వాటిపై పన్నులు పెంచడమే పరిష్కారమని భావిస్తున్నాయా? పన్నులు పెరిగితే ప్రజలు వాడకం మానేస్తారని ప్రభుత్వంఆశిస్తుందా? వాస్తవానికి ఇది పనిచేయడం లేదు. ఎందుకంటే ఈ ఉత్పత్తులపై వచ్చే ఆదాయమే ప్రభుత్వ ఖజానాకు ప్రధాన ఆధారంగా మారింది. గ్రామీణ పేదలు, మధ్యతరగతి కుటుంబాల సంపాదన ఈ దురలవాట్లలోనే కరిగిపోతోంది. ఒకవైపు ప్రభుత్వాలు సంక్షేమ పథకాల పేరిట ఒక చేయి ధనం ఇస్తూ, మరోవైపు మద్యపానం, ధూమపానం ద్వారాపన్నుల రూపంలో ప్రజల జేబులను ఖాళీ చేయడం పరిపాటిగా మారింది. ఇది నిజంగా సంక్షేమ పాలనా? లేక ద్వంద్వ విధానమా? ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వాలే ఈ వ్యసనాల ద్వారా ఆదాయం సంపాదించడమే అత్యంత విషాదకరమైన వాస్తవం. ప్రజల ఆరోగ్యం కంటే ఆదాయమే ముఖ్యమన్న భావన ప్రభుత్వ విధానాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ధూమపానం, మద్యపానం విడివిడిగా ప్రమాదకరమే అయినా, ఈ రెండూ కలిస్తే ఆరోగ్యానికి మరింత ప్రమాదకరమని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ఈ రెండు వ్యసనాలకు పరస్పర సంబంధం ఉందని శాస్త్రీయంగా రుజువైంది. సాధారణంగా ధూమపానం చేయని వారు కూడా మద్యం సేవించే సమయంలో పొగతాగడం గమనించవచ్చు. దీనికి కారణం ఏమిటి అనే అంశంపై సీసీఎంబీ పరిశోధకులు అధ్యయనం చేశారు. పొగాకులోని నికోటిన్ మద్యం తాగాలనే కోరికను పెంచుతుందని, అలాగే మద్యం సేవించిన వారికి నికోటిన్ తీసుకోవాలనే కోరిక మరింత బలపడుతుందని వారి పరిశోధనలో తేలింది. ఆల్కహాల్, నికోటిన్ పదేపదే తీసుకోవడం వల్ల మెదడులోని అభ్యాస సర్క్యూట్‌లో ఇవి జతగా మారతాయి. దాంతో ఒకటి తీసు



కుంటే మరొకటి కావాలనే తపన పెరుగుతుంది. ఈప్రక్రియ వ్యాధుల ప్రమాదాన్ని మరింత పెంచుతుందని, ప్రాణాంతక మయ్యే అవకాశాలుఎక్కువగా ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ రెండు వ్యసనాలు క్యాన్సర్, గుండె జబ్బులు, కాలేయ సమస్యలతోపాటు మానసిక ఆరోగ్యంపైకూడా తీవ్ర ప్రభావం చూపుతాయి. విడివిడిగా ఈ వ్యసనాలను మాన్పించడానికి చికిత్సలు, మందులు ఉన్నప్పటికీ, రెండు అలవాట్లు కలిగినవారిలో చికిత్స ప్రభావం తక్కువగా ఉంటోంది. ఒక వ్యసనాన్ని లక్ష్యంగా చేసుకుని చికిత్సఅందిస్తే, మరో వ్యసనం మరింత పెరిగే ప్రమాదం ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. వ్యసనాల మూలం మద్యపానం, ధూమపానం ఒకదానితో ఒకటి బలంగా జతకట్టడానికి కారణం గ్లూటమేట్ అనే న్యూరోట్రాన్స్‌మిటర్. ఇది మెదడులోని అతిపెద్ద ఉత్తేజక రసాయనం. ఆల్కహాల్, నికోటిన్ తీసుకోవడం వల్ల గ్లూటమేట్ స్థాయి పెరుగుతుంది. దీంతో మెదడులోని"రివార్డ్ సర్క్యూట్రీ" మరింత చురుకుగా మారి వ్యసనాన్ని కొనసాగించేలా చేస్తుంది. న్యూరాన్లు పరస్పరం సంభాషించుకునే విధానం, ఆనందం-విశ్రాంతి వంటి అనుభూతులు కలిగించే ప్రక్రియలపై ఈ పదార్థాల ప్రభావం ఇప్పటికే శాస్త్రవేత్తలకు స్పష్టమైంది. ఆహారం, శృంగారం, సామాజిక సంబంధాలు సహజంగా ఈ సర్క్యూట్రీని యాక్టివేట్ చేస్తాయి. కానీ మద్యపానం, ధూమపానం వంటి కృత్రిమ ఉత్తేజకాలు ఈ ప్రక్రియను దుర్వినియోగం చేసి మనిషిని వ్యసనాల బానిసగా మారుస్తాయి. ఇంతగా ప్రజారోగ్యానికి హాని కలిగిస్తున్న మద్యపానం, ధూమపానాన్ని నియంత్రించి ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని నిర్మించడం రాజ్యాంగం ప్రభుత్వాలకు విధించిన కర్తవ్యం. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈబాధ్యతను పూర్తిగా నిర్వర్తించలేకపోతున్నాయి. మద్యపానం, ధూమపానం వల్ల అధికంగా డబ్బు ఖర్చు చేసి అనారోగ్యం పాలవుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఆరోగ్యవంతమైన రాష్ట్రం, దేశంఎలాసాధ్యమవుతుంది? సామాజిక రుగ్మతల వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నప్పటికీ, వీటిపై వచ్చే ఆదాయాన్ని ప్రధాన వనరుగా భావించడం అమానవీయతకు పరాకాష్ట. ఇది సంక్షేమ రాజ్యం, శ్రేయో రాజ్య భావనకు పూర్తిగా విరుద్ధం. జబ్బు ఒకటి – మందొకటి అనే ద్వంద్వం విడనాడాలి. నిజంగా ప్రజా సంక్షేమమే ప్రభుత్వాల ఆశయమైతే, మద్యపానం, ధూమపానంపై పన్నులు వేస్తూ హెచ్చరిక ప్రకటనలతో కాలం గడపడం సరిపోదు. ఈ ఉత్పత్తులే ప్రధాన ఆదాయ వనరుగా భావించడం మానవీయ పాలన కాదు. మద్యపానం, ధూమపానం తదితర మత్తుపదార్థాలను సమూలంగా నిర్మూలించేందుకు ప్రభుత్వాలు కట్టుబడాలి. వాట ఉత్పత్తి కేంద్రాలను దశలవారీగా మూసివేయాలి. ప్రభుత్వాల ప్రచార ఆర్భాటాలు, దుబారా ఖర్చులను తగ్గించి ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను అభివృద్ధి చేయాలి. ప్రజారోగ్యాన్ని కేంద్రీకృతంగా చూసే విధానాలకు మారాల్సిన అవసరం ఉంది. ఈ విషవలయంలో నుంచి ప్రజలను బయటకు తీసుకురావడమే నిజమైన సంక్షేమం, శ్రేయో రాజ్య నిర్మాణానికి సరైన మార్గం. ●

# విజయవాడ వార్త

## గ్రామీణులకు వ్యాపారాలు లేక లబోదిబో..

**- ఉచితబస్సు స్త్రీశక్తి పథకం తమకు శాపమని గ్రామీణ వ్యాపారుల ఆవేదన**

**ఎ కొండూరు, డిశంబర్ 24, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎన్డిఎ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టి సూపర్-6 పథకాల్లో భాగంగా స్త్రీశక్తి ఉచిత బస్సు పథకం వల్ల ఈ క్రిస్మస్ పండుగ సందర్భంగా ఎన్టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం తిరువూరు, ఎ కొండూరు, గంపలగూడెం, విసన్నపేట మండలాల్లోని వివిధ గ్రామీణ ప్రాంతాల్లో ఫ్యాన్సీ కిరాణా వర్తక వ్యాపారులు వ్యాపారాలు లేక లబోదిబోమంటున్నారు. గతేడాది క్రిస్మస్ ఆధారంగా ఒక్కో షాపు రూ.25వేల నుండి రూ.50వేల వరకు అమ్మకాలు జరగ్గా ఈ ఏడాది క్రిస్మస్ సందర్భంగా ఉచిత బస్సు ప్రయాణం పుణ్యమా అని మహిళలందరూ తిరువూరు మైలవరం విజయవాడ లాంటి పట్టణాలకు స్త్రీశక్తి బస్సులో ఉచితంగా ప్రయాణించి పట్టణాల్లో సరుకులు వివిధ రకాల వస్తువులు కొనుగోళ్లు చేయడంతో తమకు ఈ ఉచిత బస్సు సౌకర్యం వల్ల అద్దెలు చెల్లించలేక గ్రామీణ ప్రాంత వ్యాపారులు నెత్తినోరు బాదుకుంటున్నారు. ఈ పరిస్థితి తమకు గతంలో ఎప్పుడూ రాలేదని కూటమి ప్రభుత్వం స్త్రీశక్తి ఉచిత బస్సు పథకం తమ పాలిట శాపంగా మారిందని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.

## ఎల్ఐసి ఏజెంట్ల ఆత్మీయ సమావేశం

**తిరువూరు, డిశంబర్ 24, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టౌన్ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) సీనియర్ డివిజనల్ మేనేజర్ గురువిందపల్లి సుధాకర్ బాబు తిరువూరు వచ్చిన సందర్భంగా నూజివీడు డివిజన్ సీనియర్ మేనేజర్ కె.సుధాకర్, ఎల్ఐసి శాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ రమేష్ బాబు, ఏజెంట్లు ఘనంగా స్వాగతం పలికారు. సుధాకర్ బాబు పుట్టిన ఊరు తిరువూరు కావడంతో మధిర రోడ్డు దళిత పేటలో ప్రధాన రహదారికి ఇరువైపులా మొక్కలు నాటారు. అనంతరం పోస్టు బేసిక్ స్కూల్లో ఏజెంట్ల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఇదే స్కూల్లో 10వ తరగతి వరకు చదువుకున్న సుధాకర్ బాబు తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.

## నష్టపరిహారం అందచేసిన అధికారులను అభినందించిన సిపి

**విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 24,ప్రభాతవార్త:** సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు హిట్ అండ్ రన్ ప్రమాద బాధితులకు నష్టపరిహారం అందేలాగా చేయడంలో కీలకంగా వ్యవహరించిన అధికారులను సిబ్బందిని సిపి రాజశేఖరబాబు అభినందించారు. ఇప్పటి వరకు 238 కేసుల్లో 247 మంది బాధితులకు 2 కోట్ల రూపాయలు నష్టపరిహారం అందచేయడంలో కృషి చేసిన అధికారులను,సిబ్బందిని సిపి రాజశేఖరబాబు అభినందించారు. వీరిలో రోడ్డు ప్రమాదంలో మరణించిన 51 కుటుంబాలకు 2 లక్షల చొప్పున గాయపడిన 196 మందికి 50 వేల రూపాయలు చొప్పున అందచేశారు. ఎండి ఫారూక్,ఉత్తరప్రదేశ్ రాష్ట్రం,పొట్ట చేత పట్టుకుని కుటుంబ సభ్యులతో గుంటూరు జిల్లా తాడేపల్లి వచ్చి నూడుల్స్ బండి పెట్టుకుని జీవిస్తూ 2024 జూన్ 6న భార్యని తీసుకుని విజయవాడ సరుకుల కోసం వచ్చి తిరిగి వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం వచ్చి గుద్దడం వలన అతని భార్య రోడ్ మీద పడి దెబ్బలు తగిలి ఆస్పత్రిలో చికిత్స పొందుచూ చనిపోయింది. ఎండి ఫారూక్‌కు భాష రాదు. కానీ సిపి రాజశేఖరబాబు ఉత్తర్వుల మేరకు ఫారూఖ్‌కు ఫోన్ చేసి నష్టపరిహారం కి ంద రూ.2లక్షల వస్తాయని చెప్పి,ఆయన బ్రతుకు తెరువు కోసం నెల్లూరులో ఉన్న అక్కడి తహసీల్దార్‌తో మాట్లాడి సంబంధిత పత్రాలను వారికి పంపి వారి నుండి క్లెయిమ్స్ ఎంక్వయిరీ ఆఫీసర్ వారికి, వారి నుండి జిల్లా కలెక్టర్‌కు పంపి వారి నుండి జిఐసి,ముంబై వారికి పంపి త్వరిత కాలం లోనే వారికి నష్టపరిహారం రూ.2 లక్షలు వారి బ్యాంక్ ఎకౌంట్ మంజూరు చేయించారు. ఇలాంటి సుమారు 50 కేసులను ఆయన పరిష్కరించారు. ఇప్పటి వరకు హిట్ అండ్ రన్ కేసుల్లో



చనిపోయిన 51 మంది న్యాయపరమైన వారసులకు రూ.కోటి 2 లక్షలులను,187 కేసుల్లో బలమైన దెబ్బలు తగిలిన 196 మంది బాధితులకు 98లక్షలను మొత్తం 2 కోట్లను మంజూరు చేయించి బాధితులకు అండగా నిలిచి,ఎన్టీఆర్ కమీషనరేట్‌ను ప్రథమ స్థానంలో నిలబెట్టారు.రోడ్డు ప్రమాద కేసుల్లో నిందితులను గుర్తించలేని హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో జిఐసి వారి ద్వారా నష్టపరిహారం అందిస్తోంది. బాధిత కుటుంబాలకు న్యాయం చేకూర్చే దిశగా పోలీస్,రెవిన్యూ శాఖల సమన్వయంతో పరిహార దరఖాస్తులను వేగంగా పరిష్కరిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి అవసరమైన పత్రాలను సేకరించిన అనంతరం హిట్ అండ్ రన్ పథకం కింద బాధితులకు ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నారు. ఈ ప్రక్రియను సులభతరం చేయడానికి ప్రత్యేకంగా అధికారులు పర్యవేక్షణ మొదలెట్టారు. ఇప్పటి వరకు అనేక మరణాలు,గాయాల కేసుల్లో పరిహారం బాధితులకు అందచేశారు. మిగిలిన కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించేదుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ చర్యల ఫలితంగా ఇప్పటికే అనేక కేసుల్లో బాధిత కుటుంబాలకు పరిహారం నేరుగా అందచేసినట్లైంది. ఈ క్రతువులో కీలకమైన పాత్ర పోషించిన ట్రాఫిక్ డిసిపి షరీన్ బేగం,ట్రాఫిక్ ఏసిపి పి.రామచంద్రరావు,హెడ్ కానిస్టేబుల్ 4228 ఎస్వి శ్రీనివాసరావు,పోలీస్ కానిస్టేబుల్ 3545 వి.లీలసాయి కిరణ్‌లను ప్రశంసా పత్రాలతో నగర పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు ప్రత్యేకంగా అభినందించారు.

## మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి
# అనారోగ్యం

**ఎ కొండూరు, డిశంబర్ 24, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం ఎ కొండూరులోని ప్రభుత్వ ఎంపిహెచ్‌సి బిల్డింగ్ పై కప్పు పూర్తిగా పాడయిపోవడంతో ప్రభుత్వ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బిల్డింగ్ శ్లాబు వర్షాలకు



కారుతుండడంతో రోగులు వైద్య ఆరోగ్య డాక్టర్ సిబ్బంది తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ గిరిజన మండలంలో 50వేలకు పైగా జనాభా ఉండగా రెండు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పనిచేయాల్సి ఉండగా ఒకే ఒక్క మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అరకొర సౌకర్యాలతో కారుతున్న బిల్డింగ్‌తో మందుల సరఫరా సరిగా లేక సరిపడ వైద్య సిబ్బంది లేక సాధారణ రోగులు దీర్ఘకాలిక రోగులు కిడ్నీ టిబి క్షయ రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా ఈ మండలంలో 50వేల జనాభాను దృష్టిలో పెట్టుకుని రెండో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేసి శ్లాబు పాడైపోయిన ప్రస్తుత ఎంపిహెచ్‌సి భవనాన్ని పూర్తిగా తొలగించి కొత్త ఆసుపత్రి భవన నిర్మాణం చేయాలని మండల ప్రాంత ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ వర్గాల ప్రజలు వివిధ రకాల రోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఆసుపత్రి బిల్డింగ్ శ్లాబు దెబ్బతిని కారుతున్నవైనంపై ఎంపిహెచ్‌సి డాక్టర్ వేముల స్వాతిని ప్రభాతవార్త వివరణ కోరగా ఈ విషయాన్ని మండల తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్లినట్లు డాక్టర్ వేముల స్వాతి తెలిపారు.

## నిలిచిన ఎంఎన్‌కె రోడ్డు మరమత్తులు

**ఎ కొండూరు, డిశంబర్ 24, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం ఎ కొండూరు క్రాస్ నుండి విసన్నపేటకు వెళ్లే ఆర్ అండ్ బి రాష్ట్ర రహదారి (ఎంఎన్‌కె) రోడ్డును ఎ కొండూరు క్రాస్ రోడ్డు నుండి ఎ కొండూరు తండా కుమ్మరికుంట్ల తండా రేపూడి తండా గ్రామాల వరకు ఈ రోడ్డు మరమత్తుల ప్యాచ్ వర్క్ నిమిత్తం అధ్వాన్నంగా గుంటలు పడి ఉన్న రోడ్డును ఇటీవల గుత్తేదార్ గుమస్తా జెబిసి ద్వారా రోడ్డుపై ఉన్న తారు లేయర్ తొలగించడంతో రోడ్డుపై వెళ్లే లారీలు, టిప్పర్లు, ఆటోలు ట్రాక్టర్ల దుమ్ము ధూళి వల్ల పై తండా గ్రామాల గిరిజన లంబాడాలు శ్వాసకోశ వ్యాధులు వస్తాయని అలాగే ఇళ్లల్లో సైతం దుమ్ముద ధూళి చేరుతుందని దీనివల్ల గృహాలు పాడైపోతున్నాయని గిరిజన లంబాడాలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఎంఎన్‌కె ఆర్ అండ్ బి రాష్ట్ర రహదారి గుంతలు, రోడ్డు మరమత్తుల కోసం రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం రూ.89లక్షలు మంజూరు చేసింది. ఈ రోడ్డు గుంతలు, మరమత్తుల కొరకు కాంట్రాక్టర్ జెబిసి ద్వారా గుంతలు సరిచేయడం కోసం మిగతా తారు లేయర్‌ను పూర్తిగా తొలగించి మరమత్తులు పనులు మధ్యలో నిలిపివేయడం వల్ల గత 15 రోజుల నుండి దుమ్ము ధూళి వల్ల గిరిజనులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇకనైనా ఈ ఎంఎన్‌కె ఆర్ అండ్ బి రాష్ట్ర రహదారిని జరిపి తమకు శ్వాసకోశ వ్యాధులు, ధ్వని కాలుష్యం, శబ్దకాలుష్యం, వాయు కాలుష్యం లేకుండా గుత్తేదార్‌పై చర్యలు తీసుకుని రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ఆదుకోవాలని గిరిజన తండా లంబాడాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## ఏపీలో భవిష్యత్ సాంకేతిక నైపుణ్యాల బలోపేతానికి సామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్

**విజయవాడ, డిశంబర్ 24, ప్రభాతవార్త :** విశాఖపట్నంలోని విజ్ఞాన్ కళాశాల నుండి 500 మంది, డీఐఈటీ కళాశాల నుండి 250 మందికి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశామని సాంశంగ్ ఇండియా ప్రతినిథులు తెలిపారు. సామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ (ఎస్ఐసి) కార్యక్రమం కింద భవిష్యత్ సాంకేతిక నైపుణ్యాల కల్పనలో తన వేగాన్ని మరింతగా పెంచేలా సాంకేతికత ఆధారిత భవిష్యత్తు కోసం భారతదేశ యువతను సిద్ధం చేయాలనే సామ్‌సంగ్ లక్ష్యంలో మరో మైలురాయిని సూచిస్తుందన్నారు.

## డార్క్ చాక్లెట్ బాదం ఆరెంజ్ కేక్‌తో వేడుకగా పండుగ

**అమరావతి, డిశంబర్ 24, ప్రభాతవార్త :** బాదం పిండి, రిచ్ డార్క్ చాక్లెట్, తాజా ఆరెంజ్ తొక్క తురుము, మేపుల్ సిరప్‌ల కలయికతో చెఫ్ కబితా సింగ్ ఎంతో ఆలోచించి రూపొందించిన డార్క్ చాక్లెట్ బాదం ఆరెంజ్ కేక్‌తో ఈ నూతన సంవత్సరం మరింత వేడుకగా జరుపుకోవాలని మ్యాక్స్ హెల్త్‌కేర్ రీజినల్ హెడ్ డైటెటిక్స్ రితికా సమద్దార్ అన్నారు. కాలిఫోర్నియా బాదంలో ప్రోటీన్, ఫైబర్, మంచి కొవ్వులు, విటమిన్ ఇ, అవసరమైన ఖనిజాలు సహజంగానే వుంటాయని, గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయని నెయ్యి, గుడ్లు, బాదం పిండి, చాక్లెట్, సిట్రస్ రుచులతో ఈ కేక్ మరింత రుచికరంగా వుంటుందన్నారు.

## వేగంగా అభివృద్ధి చెందుతున్న గుంటూరు

**అమరావతి, డిశంబర్ 24, ప్రభాతవార్త :** ఘాటైన మిరపకాయలు, రాజీపడని రుచికి ప్రసిద్ధి చెందిన గుంటూరు ఇప్పుడు వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో ఒకటిగా వుందని,ారతదేశపు ప్రముఖ క్విక్ కామర్స్ ప్లాట్ఫామ్ ఇన్‌స్టామార్ట్, తన వార్షిక ఇయర్‌ఎండ్ 2 అయిన హౌ ఇండియా ఇన్‌స్టామార్టెడ్ 2025 లో వెల్లడించిందని ఆ సంస్థ ప్రతినిథులు తెలిపారు. గుంటూరు ఆర్డర్లలో పూర్తిస్థాయి లైఫ్ స్టైల్ మార్పు కనిపించిందని, బొమ్మలు, స్పోర్ట్స్ అండ్ ఫిట్నెస్ పరికరాలు తదితరాల కొనుగోలులో 7 నాన్‌గ్రోసరీ కేటగిరి, ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాల కొనుగోళ్ల వృద్ధి నమోదు చేశాయన్నారు.

## ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ కొత్త ఫండ్ ఆవిష్కరణ

**అమరావతి, డిశంబర్ 24, ప్రభాతవార్త :** తమ ప్రసిద్ధ యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్ల క్రింద ఐసిఐసిఐ సెక్టార్ లీడర్స్ ఇండెక్స్ ఫండ్ అనే కొత్త ఫండ్ను ప్రారంభించిందని . ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్ మనీష్ కుమార్ తెలిపారు. భారత ఆర్థిక వ్యవస్థలో కీలక రంగాలలోని అగ్ర కంపెనీలలో పెట్టుబడి పె ట్టడం ద్వారా కస్టమర్లకు సిద్దంగా ఉన్న ఈక్విటీ పోర్ట్‌ఫోలియోను అందించడం ఈ ఫండ్ లక్ష్యం అన్నారు. స్టాక్ ఎంపికలో క్లిష్టతను ఈ ఇండెక్స్ ఫండ్ తొలగిస్తుందన్నారు. ఈ ఇండెక్స్ ఆధారిత విధానం పెట్టుబడి ప్రక్రియకు స్పష్టత, క్రమశిక్షణ, స్థిరత్వాన్ని అందిస్తుందన్నారు.

## ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను అందరితో కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉంది : సిపి రాజశేఖరబాబు

**విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 24,ప్రభాతవార్త:** పండుగ ఆదర్శాలను, సిద్ధాంతాలను అందరూ పాటించాలని, ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు అందరితో కలిసి జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సురక్షా కమిటీ కన్వీనర్ కె.నర్సయ్య అధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా మహిళా సిబ్బదికి సిపి రాజశేఖరబాబుతో పాటు ఆయన చీరెలను పంపిణీ చేశారు. పోలీస్ కమీషనరేట్



కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాలు నందు ఎన్టీఆర్ జిల్లా సురక్ష కమిటీ కన్వీనర్ కె.నర్సయ్య,సాయితేజ,మెడ్ ప్లస్,నాట్కోల అధ్వర్యంలో ఎన్టీఆర్ పోలీసు కమీషనరేట్‌లో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సిపి రాజశేఖరబాబుతో పాటు నర్సయ్య పాల్గొని అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ కేక్‌ను కట్ చేశారు. అనంతరం మహిళా సిబ్బందికి చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపి రాజశేఖరబాబు సెమీ క్రిస్మస్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా సురక్ష కమిటీ కన్వీనర్ కె.నర్సయ్య,సాయితేజ కన్సల్టెన్సీ,మెడ్ ప్లస్,నాట్కో వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల్లో సేఫ్టీ కల్చర్ తీసుకురామడమే లక్ష్యంగా చేసుకొని సురక్షా కమిటీలను ఏర్పాటు చేశారు. నగరంలో సుమారు పదివేల సిసి కెమేరాలను ఏర్పాటు చేయడానికి సురక్షా కమిటీటీలు కీలకంగా వ్యవహరించాయి. మానవ సేవే మాధవ సేవ అనే విధానాన్ని అవలంభ ఇస్తూ మహిళా పోలీసు సిబ్బందికి ఉచి మెడికల్ క్యాంప్‌లను నిర్వహిం చారు. సురక్షా కమిటీ అధ్వర్యం లో అనేక సేవా కార్యక్రమాలను కూడ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే పర్యావరణ పరిరక్షణ,కొండలపై నివసించే కోతులు పక్షులకు ఆహారం అందించే ఉద్దేశ్యంతో మొత్తం 70 వేల విత్తనాలను డ్రోన్ల ద్వారా కొండల పైన చెల్లించారు. బుధవారం మహిళా సిబ్బందికి సురక్షా కమిటీ కన్వీనర్ కె.నర్సయ్య, సాయితేజ కన్సల్టెన్సీ,మెడ్ ప్లస్,నాట్కో వారి అధ్వర్యంలో చీరెల పంపిణీ జరుగుతుంద న్నారు. కార్యక్రమంలో డిసిపి కృష్ణకాంత్ పాటిల్,డిసిపి కెజివి సరిత,ఎస్‌విడి ప్రసాద్,ఎన్టీఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు సోమయ్య,సురక్షా కమిటీ కన్వీనర్ కుదరవల్లి నర్సయ్య,సాయితేజ కన్సెల్టెన్సీ,మెడ్ ప్లస్, నాట్కో ప్రతినిథులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రస్తుతం పంటకు మాత్రమే ఎరువులు కొనుగోలు చేయండి : వ్యవసాయ అధికారి పి.పద్మ

**తిరువూరు, డిశంబర్ 24, ప్రభాతవార్త :** తిరువూరు టౌన్ కోదండ శ్రీరామ మెన్యూర్స్ ఎరువుల దుకాణమును మండల వ్యవసాయ అధికారి పి.పద్మ తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్, బిల్లు పుస్తకాలు వెరిఫై చేశారు. రైతులకు ఎరువులు అమ్మేటపుడు రైతులు సాగు చేసే పంట విస్తీర్ణం, సాగు దశకు అవసరమైన ఎరువులు మాత్రమే అమ్మాలని, ప్రతి రైతుకు తప్పనిసరిగా ఫారం ఎమ్‌లో బిల్లు ఇవ్వాలని సూచించారు. రైతులు కూడా యూరియా కొరత వస్తుందనే అపోహతో పంట దశ తర్వాత అవసరమయ్యే ఎరువులు కొనుగోలు చేయకుండా ప్రస్తుతం పంటకు అవసరమైన



ఎరువులు మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. మండలంలో 398 టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఇక ముందు కూడా అన్ని పాక్స్‌లలో యూరియా అందుబాటులో ఉంటుందని తెలియచేశారు.

## విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం

**మంగళగిరి, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళగిరిలో నిర్వహిస్తున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4లో భాగంగా డే-4న జరిగిన మూడవ మ్యాచ్‌లో అండర్ లెవెన్ జట్టును ఎదుర్కొన్న చీతాస్ లెవెన్ జట్టు ఉత్కంఠభరితంగా విజయం సాధించింది. మ్యాచ్ ఆరంభం నుంచే చీతాస్ లెవెన్ ఆటగాళ్లు క్రమశిక్షణతో సమన్వయపూర్వకంగా రాణించి ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయించారు..మ్యాచ్ ముగిసిన అనంతరం మ్యాచ్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాడికి ఇచ్చే పురస్కారంగా ప్రకటించిన రూ. 3000 నగదు బహుమతిని మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా కిరణ్ చంద్ మాట్లాడుతూ,"మంత్రి నారా లోకేష్ విద్యతో పాటు క్రీడలకు కూడా ఎంతో ప్రాధాన్యత ఇస్తూ క్రీడాకారులను నిరంతరం ప్రోత్సహిస్తున్నారు.యువత శారీరకంగా, మానసికంగా బలంగా ఎదగాలంటే ఇలాంటి క్రీడా కార్యక్రమాలు అవసరం. మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ పోటీలు యువతకు ప్రేరణగా నిలుస్తున్నాయి" అని ఆయన కొనియాడారు.ఈ మ్యాచ్‌ను వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు హాజరై ఉత్సాహంగా ప్రోత్సహించారు. మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా నిర్వహిస్తున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4 పోటీలు మంగళగిరి ప్రాంతంలో క్రీడా వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మారుస్తున్నాయి.ఈ బహుమతి అందించిన వారిలో పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్, మాదల రమేష్ బాబు, కొప్పుల మధు, తిరువీధుల సతీష్, మొహమ్మద్ ఆరీఫ్ దేవరపల్లి చంటి, రాయపూడి కిరణ్, వంగర మోహన్, గోవాడ దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు...

## రెవెన్యూశాఖ దరఖాస్తులకు ముందస్తు అనుమతి అవసరం లేదు

## గ్రామ సచివాలయాలకు ప్రభుత్వ ఆదేశం

**విజయవాడ, డిసెంబరు 24(ప్రభాతవార్త) :** రాష్ట్రంలో గ్రామ సచివాలయాలు,వార్డు సచివాలయాలలో రెవెన్యూ శాఖ సేవల కోసం వచ్చే ప్రజల నుంచి వచ్చేదరఖాస్తులను ఎవరి అనుమతి అవసరం లేకుండానే డిజిటల్ అసిస్టెంట్లు నేరుగాస్వీకరించి ఆన్ లైన్ లో అధికారులకు పంపాలని ప్రభుత్వం శనివారం నాడు ఆదేశాలుజారీ చేసింది. రెవెన్యూ సేవలకు సంబంధించిన దరఖాస్తులను ముందుగా గ్రామరెవెన్యూ అధికారి, వార్డు రెవెన్యూ కార్య దర్శి, సర్వేయర్ పరిశీలించిఅనుమతి ఇవ్వకపోతే ఆ దరఖాస్తులను గ్రామ,వార్డు సచివాలయాల్లో డిజిటల్అసిస్టెంట్లు, డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ లుస్వీకరించడం లేదని ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. భూమి కొలతలు,మ్యుటేషన్ ఇతర భూ దస్త్రాల సవరణలకు దరఖాస్తు చేసుకునేందుకు విఆర్ఒలు,సర్వేయర్ల అనుమతి లేదని సచివాలయాల్లో దరఖాస్తులను తిరస్కరిసు_న్నారు. ఇకపై సచివాలయాలకు వచ్చే దరఖాస్తు లను తిరస్కరిస్తే కఠిన చర్యలుతీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అమల్లోకి వచ్చిన గ్రామ, వార్డు సచివాలయవ్యవస్థలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం కీలక మార్పులు చేస్తోంది.సచివాలయాల ప్రక్షాళన, సిబ్బంది మార్పులతో పాటు వారి విధుల్లోనూ మార్పులుచోటు చేసుకుంటున్నాయి. ఇదే క్రమంలో తాజాగా మరో నిర్ణయం తీసుకున్నట్లుప్రభుత్వం ఈ ఉత్తర్వులలో తెలిపింది. ముఖ్యంగా సచివాలయాల సిబ్బంది ప్రతీసమస్యకూ రెవెన్యూ శాఖ అధికారుల్ని ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా కీలకఉత్తర్వులు జారీ చేసింది.పౌరులకు వారి ఇంటి వద్దే త్వరితగతిన, పౌరహితస్ఫూర్తితో సేవలను అందించాలన్నగ్రామ /వార్డు సచివాలయాల ప్రాథమిక లక్ష్యమైన ఉద్దేశ్యానికి గత విధానంవిరుద్ధమని ఉత్తర్వులలో పేర్కొంది. ఇకపై రెవెన్యూ శాఖ సేవల కోసం వచ్చేదరఖాస్తులను డిజిటల్ అసిస్టెంట్లు, వార్డు డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలునేరుగా స్వీకరించి ప్రాసెస్ చేసేందుకు అనుమతి మంజూరు చేసింది. కాబట్టి ఏపౌరుడు సంబంధిత సేవల కోసం సచివాలయానికి వచ్చినా, విఆర్ఒ, సర్వేయర్ లేదాఇతర అధికారుల సూచనలు కోసం వేచి లేకుండా, అన్ని డిజిటల్ అసిస్టెంట్లు ఆదరఖాస్తులను తప్పనిసరిగా స్వీకరించి, ప్రాసెస్ చేయాలనే ఆదేశాలు ఇచ్చారు.దరఖాస్తులను తిరస్కరించడం, ఆలస్యం చేయడం లేదా షరతులతో స్వీకరించడంపూర్తిగా నిషేధించినట్లు ఉత్వర్వులలో పేర్కొన్నారు. ఈ ఆదేశాలకు విరుద్ధంగావ్యవహరించిన సిబ్బందిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.

## 'పురమిత్ర' యాప్ ద్వారా ఇంటి వద్దే ఉంటూ సమస్యలను అధికారులకు తెలియచేయచ్చు : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 24,ప్రభాతవార్త:** 'పురమిత్ర యాప్ ద్వారా నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న సమస్యలను ఇంటి వద్దనే ఉంటూ యాప్ ద్వారా అధికారులకు తెలియచేయచ్చని



మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఆయన శాఖాధిపతులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పురమిత్ర యాప్‌ని అందుబాటులోకి తెచ్చిందని,నగర ప్రజలు ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా ప్లే స్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకొని,పురమిత్ర యాప్ ద్వారా ప్రజలు మున్సిపల్ సేవలు,ఫిర్యాదులు,పన్ను చెల్లింపులు, జనన,మరణ,వివాహ ధృవీకరణ పత్రాలు వంటి దాదాపు 122 పురపాలక సేవలు పొందవచ్చన్నారు. సమస్యలను ఫిర్యాదుతో పాటు ఫోటోలను కూడా అప్‌లోడ్ చేయవచ్చని తెలిపారు. వీధి దీపాలు,చెత్తసేకరణ పొవడం, రెవిన్యూ,పట్టణ ప్రణాళిక,ఇంజనీరింగ్ అంశాలపై ఫిర్యాదులు,సేవల కోసం దరఖాస్తు పరిష్కార స్థితిని తెలుసుకోవడానికి ట్రాకింగ్ కూడా ఉంటుందన్నారు. ఫిర్యాదులు,సేవల పరిష్కారానికి నిర్ణిత గడువు ఉంటుందన్నారు. ఆస్తి పన్ను,నీటి ఛార్జీలు,ట్రేడ్ లైసెన్స్ ఫీజులు,డ్రైనేజి ఛార్జీలు,ఆస్తి పన్ను మ్యుటేషన్ ఫీజు,షాప్ లీజులు ,అగ్రిమెంట్ ఫీజులు,అడ్వర్టైజ్మెంట్ ట్యాక్స్‌లను యాప్ ద్వారా ఇంటి వద్ద నుండే చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. వచ్చే వారం నుండి వార్డ్ సచివాలయం వారీగా ప్రజలకు యాప్ డౌన్‌లోడ్,వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

## తెదేపా సీనియర్ నేత కుప్పాల మృతి పార్టీకి తీరని లోటు

**ఎ కొండూరు, డిశంబర్ 24, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకుడు కుప్పాల నాగేశ్వరరావు 72 అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గద్ది కృష్ణారెడ్డి, సీనియర్ లీడర్ న్యాయంపల్లి రామకృష్ణ బుధవారం సాయంత్రం మృతదేహాన్ని సందర్శించి కుప్పాల నాగేశ్వరరావు పార్టీ ఆవిర్భావం



నుండి పార్టీలో చురుకైన నాయకుడిగా పని నిబద్దతతో క్రమశిక్షణతో పనిచేసి పార్టీకి ఎనలేని సేవలందించారని కుప్పాల నాగేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటని కృష్ణారెడ్డి రామకృష్ణ శ్రీనివాసరావు పార్థివదేహంపై పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## అజ్మీర్‌షరీఫ్ ఉర్స్ జండా గంథ మహోత్సవంలో అతావుల్లా బాబా దర్గా అండ్ దర్బార్‌లో 5 రోజుల లంగర్ షరీఫ్

**ఎ కొండూరు, డిశంబర్ 24, ప్రభాతవార్త :** ప్రపంచంలో అరేభియా దేశంలోని మక్కా మదీనా అంతటి పరమపవిత్ర పుణ్యక్షేత్రం తర్వాత భారతదేశంలోని రాజస్థాన్ రాష్ట్రంలో అజ్మీర్ షరీఫ్ దర్గాలో వేంచేసి ఉన్న హుజూర్ హజరత్



సుల్తాన్ హింద్ సర్కార్ ఖ్వాజా అజ్మీరి గరీబ్ నవాజ్ దస్తగీర్ ఎ బేకసా (ర.అ) వారి 814 ఉర్స్ షరీఫ్ జండా గంధ మహోత్సవాన్ని పురస్కరించుకుని అజ్మీర్ షరీఫ్ దర్గాలో ఈ నెల 18, 19, 20, 21 తేదీల్లో లంగర్ పీఠాధిపతి ఖాజా బాబా నిర్వహించారు. ఎన్టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ బొగ్దాది బాబా హజరత్ అతావుల్లా బాబా వారి దివ్య ఆశీస్సులతో ఈ నెల 24, 25, 26, 27, 28 తేదీల్లో ఉర్స్ షరీఫ్, జండా గంధ మహోత్సవం లంగర్ షరీఫ్ (అన్నదానం) ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బాబా ఆధ్యాత్మిక వారసుడు పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీబాబా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏడాది ఇస్లాం క్యాలెండర్ రజబ్ నెలవంక 6 నుండి ప్రతి ఏడాది నిర్వహించే అజ్మీర్ షరీఫ్ 814 ఉర్స్ జండా గంధ మహోత్సవం సందర్భంగా ఈ నెల26న అతావుల్లా బాబా దర్గా అండ్ దర్బార్ అజ్మీర్ షరీఫ్ ఖ్వాజా బాబా వారి ఉర్స్ జండా గంధ మహోత్సవం కులమతాలక ీతీతంగా వేలాది మందికి లంగర్ షరీఫ్ ఘనంగా నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ తెలిపారు. ఈ నెల 24 నుండి 28 వరకు ఈ అతావుల్లా బాబా దర్బార్‌లో జరిగే ఉర్స్ జండా గంధ మహోత్సవంలో భారతదేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన అతావుల్లా బాబా భక్తులు ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాల్లో వేలాదిగా పాల్గొని భక్తిపారవశ్యంతో పునీతులవుతారు. ఈ అతావుల్లా బాబా దర్బార్ గత 70 ఏళ్ల నుండి మత సామరస్యానికి ప్రతీకగా విశ్వమానవ కళ్యాణానికి వేదికగా నిలుస్తోంది. జాఫర్ షరీఫ్, తాజ్ ఖాదర్ బాబు, బొగ్దాది, విజయనగరం ఖాదర్ వలీ బాబా దర్గా ముతవల్లి డాక్టర్ ఎండి ఖలీల్‌బాబు భక్తులు పాల్గొని సేవలందిస్తారు.

## నాగార్జునకొండలో గ్రామీణ బౌద్ధ వారసత్వ జాతీయ అకాడమీకి భూమి కేటాయింపు

**విజయవాడ, డిశంబర్ 24, ప్రభాతవార్త :** భారతదేశంలోని గ్రామీణ బౌద్ధ వారసత్వాన్ని పరిరక్షిoచేందుకు చేపట్టిన ప్రయత్నాల్లో ఆంధ్రప్రదేశ్‌ను ముందంజలో నిలిపేలా గ్రామీణ బౌద్ధ వారసత్వ పరిరక్షణ, అభివృద్ధి కోసం జాతీయ అకాడమీ స్థాపనకు నాగార్జునకొండలో ఐదెకరాల భూమిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేటాయించింది. న్యూఢిల్లీలో మూడు రోజుల పాటు జరిగిన గ్రామీణ బౌద్ధ వారసత్వ పరిరక్షణపై అంతర్జాతీయ సదస్సు ముగింపు సందర్భంగా ఈ ప్రకటన వెలువడింది. ఈ సదస్సులో పరిరక్షణకు జాతీయ ప్రాతిపదికగా నిలిచే ఢిల్లీ డిక్లరేషన్ను ఆమోదించారు.

## ముంబైలో ఎయిర్ బీఎన్బీ లొల్లా పలూజా ఇండియా 2026

**విజయవాడ, డిశంబర్ 24, ప్రభాతవార్త :** తమ మొట్టమొదటి గ్లోబల్ లైవ్ మ్యూజిక్ పార్టనర్‌షిప్‌లో భాగంగా ఎయిర్ బీఎన్బీ లొల్లా పలూజా ఇండియా 2026లో పరిచయం చేస్తున్నట్టు ఎయిర్ బియన్ బి హెడ్ అమన్‌ప్రీత్ బజాజ్ వెల్లడించారు. జనవరి 24, 25 తేదీల్లో ముంబైలో మహాలక్ష్మి రేస్‌కోర్స్‌లో, అతిథులను వారు ఇష్టపడే సంగీతానికి మరింత చేరువ చేసేందుకు ఈ కార్యక్రమం భారతదేశంలో ప్రయాణం, సంస్కృతి, సృజనాత్మకత ద్వారా ప్రజలను కనెక్ట్ చేయడంలో దాని నిబద్ధతను బలోపేతం చేస్తుందన్నారు. పండుగను అతిథులుగా మాత్రమే కాకుండా దాని కథలో భాగమైన అంతర్గత వ్యక్తులుగా చూసే అవకాశాన్నిస్తుందన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత : వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్



**చెరుకుపల్లి ,డిసెంబర్ 24, ప్రభాతవార్త :** పుట్టిన చిన్నారుల నుండి ఐదు సంవత్సరముల లోపు వయసు కలిగిన ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్ జి శృతి అన్నారు. బుధవారం కావూరు పిహెచ్ సి పరిధిలో హైరిస్క్ ఏరియాలో ఆమె పర్యటించి పల్స్ పోలియో నిర్వహణ పట్ల స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఎన్ఎస్ఎల్ ఏరియాలో మరియు గుళపల్లి బూర్లమ్మడొంక ఏరియాలో చిన్నారులను పరిశీలించి పోలియో చుక్కల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పోలియో చుక్కలను చిన్నారులకు వేయించడం సిబ్బందితోపాటు తల్లిదండ్రుల యొక్క కనీస బాధ్యతని ఆమె అన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి జుబేదా, సిహెచ్ఓ వాణిశ్రీ, హెచ్ ఎస్ శ్రీనివాసరావు, హెచ్ ఈ అరుణ, ఏఎన్ఎం సిహెచ్ పి భవాని, ఆశ వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన తక్షణ చర్యలను చేపట్టాలి : జిల్లా ఎస్పీ

**చెరుకుపల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన తక్షణ చర్యలను చేపట్టాలని జిల్లా ఎస్పీ బి ఉమా మహేశ్వర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎన్ఎస్ఎల్ ఏరియా నుండి కనగల గ్రామ ఏరియా వరకు యాక్సిడెంట్ జోన్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారికి అనుసంధానంగా ఉన్న అప్రోచ్ రోడ్లలో ఏర్పాటు చేస్తున్న స్పీడ్ బ్రేకర్స్ ను పరిశీలించి వాటి ముందు తెలుపు రంగు లైన్స్ ను ఏర్పాటు చేయాలని ,రాత్రి సమయాల్లో స్పష్టత కోసం ఎల్లో బ్లీచింగ్ లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా మండల కేంద్రమైన చెరుకుపల్లి అంబేద్కర్ సెంటర్లో పరిస్థితి సమీక్షించారు ఈ మధ్యకాలంలో ఇక్కడ రోడ్డు ప్రమాదం జరిగి అన్నా చెల్లెలు విద్యార్థులు ఇద్దరు





కాళ్ళు పోగొట్టుకున్న సంఘటనపై విచారించారు. మోటారు బైక్లు నడిపే ప్రతి ఒక్కరు కూడా తప్పనిసరిగా హెల్మెట్లు ధరించే విధంగా అవగాహన కార్యక్రమాలను విధిగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఏ చిన్నపాటి ప్రమాదం జరిగిన ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు ఎక్కువగా ఉన్నాయని వాహనదారులు కూడా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటిస్తూ హెల్మెట్ ను ధరించాలని జిల్లా ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో సిఐ శ్రీనివాసరావు ,ఎస్సై అనిల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పోలీసులు సమస్యలను ముందే గుర్తించాలి : జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్

**రేపల్లె, డిసెంబరు 24, ప్రభాతవార్త:** గామ,వార్డు సచివాలయాలలో పనిచేసే మహిళా పోలీసులు సమస్యలను ముందుగానే గుర్తిస్తే నేరాలను నియంత్రించవచ్చునని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అన్నారు.బుధవారం రేపల్లెలో మహిళా పోలీసులు,పోలీస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ తగాదాలు,ఆస్తి వివాదాలు చూడటానికి స్వల్ప సమస్యలుగా కనిపించినప్పటికీ నేరాల తీవ్రత పెరిగే ప్రమాదం ఉన్నందున ఇటువంటి సమస్యలను మొదట్లోనే గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలు,చిన్న పిల్లలపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆయన ఆదేశించారు.తమకు కేటాయించిన వార్డులను పోలీస్ సిబ్బంది తరచూ సందర్శించి ప్రజా సమస్యలను తెలుసుకోవాలన్నారు.మహిళా పోలీసులు నిబద్ధత,అంకిత భావంతో విధులను నిర్వర్తించాలని ఆయన సూచించారు.వార్డుల వారీ సమాచారాన్ని తక్షణమే సంబంధిత పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్ఓకు అందజేయాలని ఆయన తెలిపారు.పోలీస్ స్టేషన్లకు సంబంధించి విచారణ దశలోని కేసుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వృత్తి నైపుణ్యత ఆధారంగా వేగవంతంగా దర్యాప్తు చేయాలని ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశించారు.సకాలంలో విచారణ పూర్తిచేసి న్యాయస్థానంలో ఛార్జ్‌షీట్లు దాఖలు చేయాలన్నారు.చార్జ్‌షీట్లు దాఖలు చేసిన కేసులకు సంబంధించి సిసి,పిఆర్‌సి,ఎస్‌సి నంబర్లు త్వరితగతిన పొందేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ ఉమామహేశ్వర్ చెప్పారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు శక్తివంచన లేకుండా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో పోలీస్ శాఖ డిఎస్పీ,సిఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.



## ఆయుర్వేదం వైద్యాభివృద్ధికి కృషి

### వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు





**భట్టిప్రోలు(రేవల్లె), డిసెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆయుర్వేదం వైద్యరంగం అభివృద్ధికి కృషి చేస్తున్నదని మాజీ మంత్రి,వేమూరు నియోజకవర్గ శాసనసభ్యుడు నక్కా ఆనందబాబు చెప్పారు.బుధవారం భట్టిప్రోలులో రూ.35 లక్షలతో నిర్మించనున్న ఆయుర్వేద వైద్యశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన భవన నిర్మాణం సకాలంలో పూర్తికాగలదన్నారు. భట్టి ప్రోలు ప్రాంతంలో ఆరోగ్య ప్రమాణాలను పరిరక్షించే ఆయుర్వేద వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని ఆయన చెప్పారు.1947వ సంవత్సరంలో ఆర్యవైశ్యులచే ఉచితంగా దానపత్రం ద్వారా అందిన 20 సెంట్ల స్థలంలో కొనసాగుతున్న ఆయుర్వేద వైద్యశాల భవనం శిధిలావస్థకు చేరిన కారణంగా అధునాతన భవన నిర్మాణానికి ఆయుష్ డిపార్ట్‌మెంట్ ద్వారా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఆనందబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,భట్టిప్రోలు మాజీ ఎంపిపి యడ్ల జయశీలరావు,భట్టిప్రోలు సాగునీటి వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షుడు డొక్కు చిన్న శ్రీనివాసరావు,డొక్కు పెద్ద శ్రీనివాసరావు,భట్టి ప్రోలు పిఎసిఎస్ డైరెక్టర్ కొలుసు శేషగిరిరావు,కొలుసు పోతురాజు,అన్వర్, ఆలీబేగ్,ఆదిన బసవ పున్నయ్య,యార్లగడ్డ పాండురంగారావు,తాండవ కృష్ణ,లంక మురళి తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### -మద్యం సేవించి డ్రైవింగ్ చేసినందుకు 11 వేల కేసులు నమోదు
### -తీరు మారని రౌడీషీటర్లను బహిష్కరిస్తాం
### జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్

**రేపల్లె, డిసెంబరు 24, ప్రభాతవార్త:**బాపట్ల జిల్లాలోని రౌడీషీటర్లతో పాటు రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు.బుధవారం రేపల్లె పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన సందర్భంగా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ ప్రతి వారం లేదంటే అవసరమనిపిస్తే వారంలో పలుసార్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు.బాపట్ల జిల్లాలోని రౌడీషీటర్లు నేరాలకు పాల్పడితే పి.డి యాక్టు వంటి కఠిన చర్యలు తీసుకుంటామని తీరు మార్చుకోని రౌడీ షీటర్లను జిల్లా నుంచి బహిష్కరిస్తామని ఎస్పీ ఉమామహేశ్వర్ స్పష్టం చేశారు.1027 మంది రౌడీ షీటర్లను తిరిగి బైండోవర్ చేస్తున్నట్లు చెప్పారు. అప్పటికీ రౌడీలలో ఎటువంటి పరివర్తన రానిపక్షంలో చట్టరీత్యా చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు.బైండోవర్ నిబంధనలను ఉల్లంఘిస్తే బాండ్ విలువను రికవరీ చేస్తామని ఆయన తెలిపారు.జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితికి ఎవరు పాల్పడినా ఉపేక్షించేది లేదన్నారు.గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం 20 శాతం మేర నేరాలు తగ్గాయని ఆయన చెప్పారు.రౌడీల కౌన్సిలింగ్,అవగాహన కార్యక్రమాల ద్వారా నేరాల ప్రభావాన్ని తగ్గిస్తున్నట్లు ఆయన తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు మీడియా,ప్రజల సహకారం లభిస్తున్నదన్నారు.బాపట్ల జిల్లాలోని 180 కి.మీ దూరం ఉన్న 3 ప్రధాన రహదారులలో వాహనాల రద్దీ పెరిగినట్లు ఆయన తెలిపారు.తెలంగాణా రాష్ట్రం నుంచి వాహనాల రాకపోకల సంఖ్య పెరిగిందన్నారు.రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.బాపట్ల జిల్లా పరిధిలోని మార్టూరు,పంగులూరు,మేదరమెట్ల, బాపట్ల రూరల్,బాపట్ల టౌన్,చందోలు,రేపల్లె,భట్టి ప్రోలు,వేమూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో బ్లాక్‌స్పాట్స్ గుర్తించామని వివరించారు.డ్రంక్ అండ్ డ్రైవ్,వాహనాల వేగం,హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయడంపై పోలీస్ నిఘా విస్తృతం చేశామన్నారు. మితిమీరిన వేగం,మద్యం సేవించి డ్రైవింగ్ చేసిన నేరంపై సంవత్సర కాలంలో 11 వేల కేసులు నమోదు చేసామని ఆయన పేర్కొన్నారు.కేవలం 3 నెలల వ్యవధిలోనే మద్యం సేవించి వాహనాలు నడిపినందుకు 5200 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.నేషనల్ హైవే,మోటార్ వెహికల్,పోలీస్ శాఖల సమన్వయంతో రహదారి ప్రమాదాల తీవ్రతను అరికడతామని ఎస్పీ ఉమామహేశ్వర్ స్పష్టం చేశారు.ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని ఎస్పీ తెలిపారు.గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.గతంలో గంజాయి కేసుల్లో ఉన్నవారిపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.యువత మత్తు పదార్థాలకు బానిసకాకుండా అవగాహన కల్పిస్తామన్నారు.మాదక ద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టేందుకు రైళ్ళు,బస్సులు,వాహనాలలో తనిఖీలు నిర్వహిస్తున్నామని ఉమామహేశ్వర్ వెల్లడించారు.రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్ రికార్డులను ఎస్పీ ఉమామహేశ్వర్ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.శాంతి భద్రతల పరిరక్షణకు సంబంధించి తీసుకోవాల్సిన అంశాలపై చర్చించి తగిన సూచనలిచ్చారు. ఫిర్యాదుదారుల విషయంలో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వెంటనే రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఎస్పీ సూచించారు.పోలీస్ స్టేషన్ ప్రాంగణంలోని మహాత్మాగాంధీ,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు ఎస్పీ ఉమామహేశ్వర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.పోలీసుల గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. తొలుత 216 జాతీయ రహదారి,ఆర్అండ్‌బి రహదారులలో ప్రమాదాలు పొంచిఉన్న ప్రాంతాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రేపల్లె డిఎస్పీ ఆవుల శ్రీనివాసరావు, రేపల్లె రూరల్ సిఐ ఆర్.సురేష్‌బాబు,టౌన్ సిఐ మల్లికార్జునరావు,రేపల్లె ఎస్ఐ ఎస్.రాజశేఖర్,చెరుకుపల్లి ఎస్ఐ అనిల్, నగరం ఎస్ఐ భార్గవ్,అడవులదీవి ఎస్ఐ బాబూరావు,చోడాయపాలెం ఎస్ఐ జ్యోతి,వేమూరు సిఐ పి.వి.ఆంజనేయులు, భట్టిప్రోలు ఎస్ఐ శివయ్య,నిజాంపట్నం ఎస్ఐ తిరుపతిరావు,గ్రామ,వార్డు సచివాలయ మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## క్రీస్తు మార్గాన్ని అనుసరించటమే నిజమైన క్రిస్మస్

### -మాజీ ఎంపీపీ దాసరి ముత్తయ్య



**వేమూరు డిసెంబర్ 24 (ప్రభాతవార్త) :** ఏసుక్రీస్తు సూచించిన శాంతి, ప్రేమ, సేవగుణగణాలను అలవర్చుకుని ఆయన చూపిన మార్గంలో నడుచుకోవడమే నిజమైన క్రిస్మస్ అని మాజీ ఎంపీపీ దాసరి ముత్తయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వరహాపురం గ్రామంలో సెవెంత్ డే అడ్వెంత్ టెస్ట్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫాస్టర్ కొమెర్ల రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అత్యధికులు జరుపుకునే పండుగల్లో క్రిస్మస్ పండుగ ప్రధానమైనది అన్నారు. దానికి ముందుగానే క్రైస్తవ సోదరులు సెమీ క్రిస్మస్ ఘనంగా జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు బోధించిన బోధనలు అనుసరించాలని సూచించారు. ఈ సందర్భంగా వృద్ధులకు సంఘస్తులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎల్లమాటి రాజేంద్ర, రాయల్ ఇండస్ట్రీస్ అధినేత పాముల అనీల్, ఉపాధ్యాయులు కోమెర్ల అంబేద్కర్, సీనియర్ ఇంజనీర్ కంచర్ల శ్రీనివాసరావు, ఫాస్టర్లు, సంఘ పెద్దలు, సంఘస్తులు పాల్గొన్నారు. అనంతరం సెమీ క్రిస్మస్ విందు ఏర్పాటు చేశారు.

## నిరు పేదలకు దుప్పట్లు పంపిణీ



**వట్టిచెరుకూరు రూరల్, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** హోప్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పాత గుంటూరు రాజీవ్ గృహకల్ప, యానాదులు నివసించు కాలనీలో బుధవారం దుప్పట్లు పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅధితిగా హోప్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు దేవరపల్లి డేవిడ్ రాజు పాల్గొని సెమీ క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రీస్తు జన్మదినం లోకానికి వెలుగును తీసుకొచ్చిందన్నారు. ప్రతి ఒక్కరు యేసు చూపిన శాంతిమార్గంలో నడవాలని సూచించారు. యేసు క్రీస్తు ప్రేమ, శాంతి, కరుణలకు ప్రతి రూపామన్నారు. అనంతరం 50 మంది నిరుపేదలైన యానాదులకు, వితంతువులకు మరియు ఆదరణ లేని పేదలకు దుప్పట్లు పంపిణి చేశారు. ప్రారంభంలో సెమీ క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సెక్రెటరీ ఎల్లమాటి శ్రీధర్, పాస్టర్ జోసఫ్ మరియు హోప్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్నలో రసంపీల్చు పురుగులను నివారించుకోవాలి

### -వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్



**పొన్నూరు, డిసెంబర్ 24,ప్రభాతవార్త:** మొక్కజొన్న పైరులో రసం పీల్చు పురుగులు అక్కడక్కడా కనిపిస్తున్నాయని, వాటి నివారణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మండల వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్ సూచించారు. మండల పరిధిలోని మన్నవ, దొప్పలపూడి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ రసం పీల్చు పురుగులు ఆశించడం వల్ల మొక్కలు గిడసబారి ఆకులు పసుపు రంగులోకి మారతాయన్నారు. దీన్ని గమనించి మోనోక్రోటోఫాస్ 320మి.లీ ., డైయథోయేట్ 400మి .లీ. 200లీటర్ల నీటిని కలిపి పిచికారి చేయాలని కోరారు. అపరాలలో విత్తన శుద్ధి చేసి విత్తాలని చెప్పారు. కిలో విత్తనాలకు 2.50గ్రాముల మాంకోజెబ్ లేదా క్యాండిజియ్,5మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ లేక 5గ్రాముల దాయోమిథాక్సామ్‌తో కలిపి విత్తన శుద్ధి చేసి చల్లాలని చెప్పారు. ఎకరాకు 16-18కిలోల మినుములు, పెసలు 12-15కిల్లోలు ఎకరాకు విత్తనాలు పెట్టాలని సూచించారు. ధాన్యము అమ్మదలచిన రైతులు 17శాతం తేమ వుండేటట్లు ఎండబెట్టి రైతు సేవా కేంద్రం వద్ద తేమ శాతమును చూపించి కూపన్ తీసుకొని రైస్ మిల్లుకు పంపించాలని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు పూజశ్రీ, కె.పవన్, ఎంపిఈఓ సింహాద్రి సురేష్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర భారత కమ్యూనిస్టు పార్టీదే

### -సిపిఐ జిల్లా కార్యదర్శి కోటా మాల్యాద్రి

**పొన్నూరు, డిసెంబర్ 24,ప్రభాతవార్త:** భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి కోటా మాలా ్యద్రి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాలలో భాగంగా గుంటూరు నుండి బయలుదేరిన బైక్ ర్యాలీ బుధవారం పట్టణంలోకి వచ్చింది. ఈ సందర్భంగా మాలా ్యద్రి మాటా ్లడుతూ సిపిఐ ఎన్నో పోరాటాలు చేసి, ఎంతో మంది పేదలకు, కర్షకులకు, కార్మికులకు మేలు చేసిందన్నారు. కార్మికులు, కర్షకుల పక్షాన పోరాటాలు చేసిన ఘనత సీపిఐకే దక్కుతుందన్నారు. ప్రభుత్వాల నిరంకుశ పాలనను అడ్డుకోవడంతోపాటు దేశానికి ఎంతో సేవ చేసిన ఘనత సిపిఐకే దక్కుతుందన్నారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ కీర్తి ప్రతిష్టలను నేటి తరానికి తెలియజేసేందుకు బైక్ ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద గుంటూరు నగర్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి కామ్రేడ్ ఆకిటి అరుణకుమార్ పతాకావిష్కరణ చేశారు. అంబేద్కర్ సెంటర్‌లో పార్టీ పతాకాన్ని జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి ఆవిష్కరించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ ప్రముఖ పాత్ర వహించడమే కాక ఎంతో మంది పార్టీ నాయకులకు కూడా కోల్పోయిందన్నారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి మేడా హనుమంతరావు, చిన్ని తిరుపతయ్య, ప్రజానాట్యమండలి కార్యదర్శి ఆరేటి రామారావు, గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్, జాన్‌బాబు, జంగాల చైతన్య తదితరులు పాల్గొన్నారు.



## అల్గారిథమ్స్‌తో ఇంజనీరింగ్ విద్యలో విప్లవాత్మక మార్పులు

### -ఐఐపీఈ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.హేమంత్‌కుమార్ -విజ్ఞాన్స్‌లో ఘనంగా ముగిసిన అంతర్జాతీయ వర్క్‌షాప్

**పొన్నూరు, డిసెంబర్ 24,ప్రభాతవార్త:** ఆధునిక మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్స్ ద్వారా ఇంజనీరింగ్ విద్యలో గణనీయమైన మార్పులు చోటు చేసుకోనున్నాయని విశాఖపట్టణం ఐఐపీఈ(ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ) అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.హేమంత్‌కుమార్ అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ పరిధిలోని డిపార్టుమెంట్ ఆఫ్ మ్యాథమేటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ ఆధ్వర్యంలో డేటా డ్రివెన్ అప్రోచెస్ టు ఎంపవరింగ్ ఇంజనీర్స్ ఫర్ ఎ సస్టెయినబుల్ ఫ్యూచర్ అనే అంశంపై మూడు రోజులపాటు హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన అంర్జాతీయ వర్క్‌షాప్ బుధవారం ఘనంగా ముగిసింది. సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ టి.హేమంత్ కుమార్ మాట్లాడుతూ, యువ ఇంజనీర్లు కేవలం అల్గారిథమ్స్ నేర్చుకోవడానికే పరిమితం కాకుండా, వాటిని వాస్తవ ప్రపంచ సమస్యలకు అన్వయించగల సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడంలో డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ కీలక పాత్ర పోషిస్తున్నాయని స్పష్టం చేశారు. డేటా ఆధారిత సాంకేతికతలు భవిష్యత్‌లో సస్టెయినబుల్ ఇంజనీరింగ్ పరిష్కారాలకు మార్గనిర్దేశం చేస్తాయని, నిర్ణయ ప్రక్రియలను మరింత ఖచ్చితంగా, వేగంగా రూపొందించడంలో సహాయపడతాయని వివరించారు. ఇంజనీర్లు సాంకేతి నైపుణ్యాలతో పాటు విశ్లేషణాత్మక ఆలోచన విధానాన్ని అలవరచుకోవాల్సిన అవసరం ఎతైనా ఉందన్నారు. అకడమిక్-ఇండస్ట్రీ అనుసంధానం మరింత బలపడితేనే నూతన ఆవిష్కరణలు సాధ్యమవుతాయని అభిప్రాయపడ్డారు. మరో అతిథి ఐఐటీ తిరుపతి ప్రొఫెసర్ కేటి అరుణ్ మాట్లాడుతూ డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా భారీ డేటాను విశ్లేషించి విధాన నిర్ణయాలు, వ్యాపార వ్యూహాలు, అకడమిక్ పరిశోధనలకు అవసరమైన స్పష్టమైన అవగాహన లభిస్తుందని తెలిపారు. అలాగే వైద్య రంగంలో వ్యాధుల గుర్తింపు, రోగుల డేటా విశ్లేషణ, మెడికల్ ఇమేజింగ్‌లో డేటా సైన్స్, ఏఐ ఆధారిత పరిష్కారాలు విస్తరిస్తున్నాయని వివరించారు.మరో అతిథి హైదరాబాదుకు చెందిన ప్రముఖ ఐటి సైనేక్రాన్‌లో డేటా సైంటిస్ట్, ఈ.వంశీకృష్ణ మాట్లాడుతూ డేటా అనలిటిక్స్, డేటా సైన్స్‌కు సంబంధించిన సిద్ధాంతాలను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఎలా ప్రాయోగికంగా అమలు చయవచ్చునో వివరించారు. వాస్తవ పరిశ్రమల నుంచి తీసుకున్న కేస్ స్టడీస్ ద్వారా సిద్ధాంతం-ప్రాక్టీస్ మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చేలా పాల్గొన్నవారికి స్పష్టమైన అవగాహన కల్పించారు.బ్యాంకింగ్, ఫైనాన్స్, హెల్త్‌కేర్, ఐటి సేవలు, ఈ-కామర్స్ రంగాల్లో డేటా సైన్స్ నిర్ణయాలను ఎలా ప్రభావితం చేస్తుందో ఉదాహరణలతో వివరించారు. అంతేకాకుండా డేటా సైంటిస్టులకు అవసరమైన నైపుణ్యాలను, టూల్స్, పరిశ్రమలు ఎదుర్కొనే సవాళ్ళు, డేటా నాణ్యత భద్రత, గోప్యత వంటి అంశాలపై కూడా ఆయన వివరించారు. అనంతరం అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



## సిపిఐ శతవార్షికోత్సవం సందర్భంగా బైక్ ర్యాలీ



**తెనాలి మున్సిపాలిటీ డిసెంబర్24(ప్రభాతవార్త):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)శతవార్షికోత్సవాల సందర్భంగా,బుధవారం పట్టణంలోని పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ,భారత కమ్యూనిస్టు పార్టీ అమర జీవుల త్యాగాలతో ఎరుపెక్కిన ఎర్రజెండా పార్టీ అని, స్వాతంత్రానికి ముందు ఆవిర్భవించి నేటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిపిఐ పార్టీ,రైతులు,పేదలు, కార్మికులు,సమస్త కష్టజీవుల హక్కుల సాధనకు,మన రాజ్యాంగం మనకు ఇచ్చిన పౌరహక్కుల రక్షణకు,తొలి ప్రాధాన్యతను ఇస్తున్న పార్టీ సిపిఐ అని,నేడు దేశంలో దేశభక్తియుత లౌకికవాద మూలాల పరిరక్షణ కోసం, అన్ని వర్గాల ప్రజల హక్కుల సాధన కోసం,భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు నిర్వహిస్తుందని,బ్యాంకుల జాతీయకరణ,జమీందారీ, జాకీర్దారి వ్యవస్థల రద్దు, స్వదేశీ పరిశ్రమల రక్షణ,కార్మిక ఉద్యోగ వర్గాల హక్కుల పరిరక్షణ, లాభదాయకమైన వ్యవసాయ విధానాలు,పేద దళిత మైనారిటీ వర్గాల మహిళల అభ్యున్నతి కోసం బహుముఖ పోరాటాలు చేసి, ఎన్నో విజయాలను సాధించి, పెట్టిన పార్టీ సిపిఐ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం గుంటూరులో సిపిఐ శత వార్షికోత్సవం సందర్భంగా భారీ బైక్ ర్యాలీ, అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తెనాలి పట్టణ సిపిఐ నాయకులు చెరుకుమల్లి సింగారావు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రిస్మస్ అంటే సుగుణాలను పంచడమే

### -ఎన్ఎన్‌టి స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు



**పొన్నూరు, డిసెంబర్ 24,ప్రభాతవార్త:** క్రిస్మస్ అంటే తీసుకోవడం కాదని, ఇవ్వడమని, ప్రేమ, త్యాగం, దయ అనే సుగుణాలను మనజీవితంలో అలవరచుకుని పంచాలని ఏసుక్రీస్తు సందేశాన్నిచ్చారని ఎన్ఎన్‌టి స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివ నాగేశ్వరరావు అన్నారు. స్థానిక సాయినగర్‌లోని ఎన్ఎన్‌టి పబ్లిక్ స్కూల్‌లో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రిస్మస్ అనేది ఒక సమయం కాదని, ఒక మానసిన స్థితి అని, అందరిలోనూ మంచిని చూస్తూ, దయతో ఉండడమేనన్నారు.క్రిస్మస్ పర్వదినం ఏసుక్రీస్తు యొక్క ప్రేమను,దయాగుణాన్ని గుర్తు చేస్తుందన్నారు. అందరూ సేవ చేయాలని, క్షమించాలని, ఒకరినొకరు ప్రేమించుకోవాలనే సందేశాన్నిచ్చారన్నారు. యేసుక్రీస్తు జన్మదినోత్సవం సందర్భంగా దేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించారు. ప్రతి ఒక్కరూ సంపాదించిన సొమ్ములో కొంత దాన ధర్మాలకు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, సమాజ హితానికి ఖర్చు చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

## వికాస్ చిన్నారుల సృజనాత్మక నైపుణ్యం

చిలకలూరిపేట,డిసెంబర్ 24, ప్రభాతవార్త: పట్టణ పరిధి పెదనందిపాడు రోడ్డులో ఉన్న "వికాస్ స్కూల్" నందు ఘనంగా జురితీళీ దిళినితిగిఱజుగ్రిబీతివిదీళీ నిశ్రీశివి 2025 నిర్వహించారు. ఈ ప్రోగ్రాం లో నర్సరీ నుండి ఐదో తరగతి వరకు విద్యార్థులు తమ సృజనాత్మకత నైపుణ్యంతో, చూచేవారికి ఆనందంతోపాటు, ఆశ్చర్యం కలిగించేలా ఎంతో అద్భుతంగా భారతదేశ గొప్పతనం





తెలియజేశారు. అందులో భాగంగా మన సంస్కృతి సంప్రదాయాలు మరియు మన పాడిపంటలు, మనదేశంలో ప్రసిద్ధ మైన కట్టడాలు, ప్రకృతి అందచందాలు, ఋతువులలోని మార్పుల వలన ఉద్భవించే పువ్వులు, ఫలాలు, మతపరమైన పండుగలు, రవాణా మార్గాలు, నీటి సంరక్షణ మొదలైన అంశాల మీద విద్యార్థులు ప్రయోగాత్మకంగా తయారుచేసిన సృజనాత్మకమైన ప్రాజెక్ట్ నైపుణ్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వికాస్ స్కూల్ డైరెక్టర్ శ్రీ దండా పవన్ కుమార్ గారు, శ్రీమతి రోజ శ్రీ గారు మరియు ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు గారు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం వలన వికాస్ క్రియేటివిటీ హ్యాండ్స్ ఎక్స్పో ప్రోగ్రాం విజయవంతమైనది. ఈ సందర్భంగా వికాస్ స్కూల్ డైరెక్టర్" శ్రీ దండా పవన్ కుమార్ గారు"మాట్లాడుతూ చిన్నారులు చూపిన ప్రతిభ పాటవాలను కొనియాడారు.

## ఆర్థిక సాయం అందజేత

చిలకలూరిపేట,డిసెంబర్ 24, ప్రభాతవార్త: ఏపీ ప్రైవేట్ హాస్పిటల్స్ కాంపౌండర్, నర్సుల అసోసియేషన్ చిలకలూరిపేట డివిజన్ ఆధ్వర్యంలో అనారోగ్యంతో పాటు ఆర్థికంగా ఇబ్బంది బాధపడుతున్న అసోసియేషన్ సభ్యుడు బాబు కి శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేత. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ గారు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా యద్దనపూడి వాస్తవ్యులు గత కొన్ని సంవత్సరాలుగా కాంపౌండర్ గా పనిచేస్తున్నటువంటి పల్లెపోగు యేసుబాబు గుండె జబ్బు తోటి బాధపడుతుంటే ఏపీ ప్రైవేట్ హాస్పిటల్స్ కాంపౌండర్స్ అండ్ నర్సుల అసోసియేషన్ చిలకలూరిపేట వారు చేయూతనందించి అతనికి వైద్య సహాయం చేయించడం జరిగింది. అతనికున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించి ఈరోజు అతనికి 43 వేల రూపాయలు నగదు అతనికి అందించడం జరిగింది. ఈ అసోసియేషన్ యొక్క ముఖ్య ఉద్దేశం ఈ అసోసియేషన్ లో ఉన్న సభ్యులు ఎవరికైనా ఆరోగ్యపరంగా గాని, ఆర్థికపరంగా గాని సమస్య ఉన్నప్పుడు మీకు అండగా మేమున్నాం అని ఒక భరోసాను కల్పించడానికి వారికి మానసిక ధైర్యం కల్పించడానికి కృషి చేస్తున్నారు అందుకు వారందరిని అభినందిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కొండ్రముట్ల నాగేశ్వరరావు , రాష్ట్ర కోశాధికారి అనపర్తి వెంకట్ , మోహన్ రావు , అనపర్తి శ్రీను , షేక్ జిలాని, స్వామి నాయక్ , వెంకటేష్ తదితర సభ్యులు పాల్గొన్నారు.



## క్రీస్తు చూపిన మార్గం మనందరికీ ఆచరణీయం



చిలకలూరిపేట,డిసెంబర్ 24, ప్రభాతవార్త: క్రిస్మస్ అంటే ఏసు ప్రభువును ఆరాధించే రోజు.. విశ్వవ్యాప్తంగా ప్రజలందరిలో ప్రేమ,సహనం, శాంతి, కరుణ కూడి న విశ్వాసపూరితమైన, ఏసుక్రీస్తు చూపిన మార్గం మనందరికీ ఆచరణీయం అని శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ అన్నారు. క్రైస్తవ సోదర,సోదరీమణులు సమాజశాంతి, సామరస్యం కోసం ఏసు ప్రభువును భక్తిశ్రద్ధలతో ప్రార్థించాలని కోరారు.. రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలకు, క్రిస్మస్ పండగ సంతోషంగా జరుపుకోవలని ఆకాంక్షించారు. .క్రైస్తవ సోదరులకు తన హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేస్తునట్లు మర్రి తెలిపారు.

## బాలిక అపహరణ: నిందితుడి అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

చిలకలూరిపేట,డిసెంబర్ 24, ప్రభాతవార్త: .చిలకలూరిపేట రూరల్: మాయమాటలతో మైనర్ బాలికను అపహరించు కుపోయిన ఘటనలో నిందితుడిని చిలకలూరిపేట రూరల్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను రూరల్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ వెల్లడించారు. చిరుమామిళ్ల గ్రామానికి చెందిన ఒక మైనర్ బాలిక, గోవిందాపురం గ్రామంలోని తన అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటున్న సమయంలో అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆమెపై కన్నేశాడు. బాలికకు మాయమాటలు చెప్పడమే కాకుండా, బెదిరింపులకు గురిచేసి తన వెంట తీసుకెళ్లిపోయాడు. ఈ విషయంపై ఆందోళన చెందిన బాలిక తండ్రి వెంటనే చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.పోలీసుల గాలింపు అరెస్ట్: తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో, మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో పసుమర్రు వంతెన వద్ద నిందితుడు ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఎస్ఐ అనిల్ కుమార్ తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని విచారించిన అనంతరం అరెస్ట్ చూపి, స్థానిక కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. మైనర్ బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా లేదా చట్టవిరుద్ధంగా వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.



## ప్రేమ, కరుణకు ప్రతిరూపం

చిలకలూరిపేట,డిసెంబర్ 24, ప్రభాతవార్త: క్రిస్మస్ క్రిస్మస్ పండుగ అనేది కేవలం సంబరం మాత్రమే కాదని, అది లోక రక్షకుడైన యేసుక్రీస్తు జన్మించిన పవిత్ర దినమని చరణ్ తేజ పేర్కొన్నారు. లోకానికి శాంతిని, ప్రేమను, కరుణను పంచడమే క్రీస్తు బోధనల సారాంశమని ఆయన గుర్తు చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఒకరినొకరు గౌరవించుకుంటూ, ఐకమత్యంతో మెలిగినప్పుడే నిజమైన క్రిస్మస్ సార్థకమవుతుందని అభిప్రాయపడ్డారు. చిలకలూరిపేట అభివృద్ధిపై ఆకాంక్షనియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని చరణ్ తేజ ఆకాంక్షించారు. ముఖ్యంగా చిలకలూరిపేట ప్రాంతంలో ఉన్న క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్న ఈ వేడుకలు, వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరుకున్నారు. జనసేన పార్టీ ఎల్లప్పుడూ పేద ప్రజల పక్షాన ఉంటుందని, క్రీస్తు చూపిన సేవా మార్గంలో నడుస్తూ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆయన పునరుద్ఘాటించారు. సేవా కార్యక్రమాల పిలుపు పండుగ అంటే కేవలం విందులు, వినోదాలే కాకుండా, ఆపదలో ఉన్న వారికి సాయం చేయడం కూడా అని ఆయన తెలిపారు. ఈ పవిత్ర దినాన నిరుపేదలకు సాయం అందించి, వారి ముఖాల్లో చిరునవ్వు చూడాలని జనసేన కార్యకర్తలకు, యువతకు పిలుపునిచ్చారు."దేవుని దీవెనలు చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ఈ క్రిస్మస్ ప్రతి ఇంటిలో సంతోషాన్ని నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అంటూ మండలనేని చరణ్ తేజ తన సందేశాన్ని ముగించారు.



## క్రిస్మస్ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి, ప్రేమను నింపాలి : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,డిసెంబర్ 24, ప్రభాతవార్త: పవిత్ర క్రిస్మస్ పర్వదినం మీ కుటుంబాల్లో ఆనందాన్ని, శాంతిని, ప్రేమను, ఆ కరుణామయుని ఆశీస్సులతో ఎనలేని సుఖసంతోషాల్ని అందించాలని కోరుకుంటున్నాను. ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, సేవామార్గాలు ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలి. ఒకరిపై ఒకరు ప్రేమను పంచుకుంటూ, సమాజ, రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు అవుదాం. ప్రతి ఒక్కరి సంతోషం, ప్రతి కుటుంబానికి సంక్షేమమే లక్ష్యంగా ప్రజారంజక పాలన సాగిస్తున్న కూటమిప్రభుత్వ విధానాలు, దూరదృష్టి లక్ష్యాలను ప్రజలు అర్థం చేసుకోవాలి. తమ స్వార్థ ప్రయోజనాలు, కుత్ర రాజకీయాలకు ప్రజల ఐక్యమత్యాన్ని విచ్చినం చేయాలని చూస్తున్న దుర్మార్గులకు దూరంగా ఉండాలి. ప్రపంచ పండుగ అయిన క్రిస్మస్ సందర్భంగా కూటమిప్రభుత్వం పాస్టర్లకు గౌరవవేతనం అందించడం, క్రైస్తవ సమాజానికి ఇస్తున్న ఎనలేని గౌరవమనే చెప్పాలి. 6,418 మంది పాస్టర్లకు రూ.50.50 కోట్లు విడుదలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాటపై నిలబడే తన సమర్థతను మరోసారి నిరూపించుకున్నారు. సర్వమానవాళి సంతోషాన్ని కాంక్షించే ఆయన నాయకత్వం ఆంధ్రరాష్ట్రానికి దేవుడిచ్చిన వరం. గతంలో చర్చిల మరమ్మతులకు, పాస్టర్లకు గౌరవవేతనాలు అందించిన నాయకుడు చంద్రబాబు. సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని కాంక్షించే నాయకత్వ లక్షణాలున్న చంద్రబాబు పాలన, రాష్ట్రానికి ఆ జీసస్ ప్రసాదించిన కరుణగా చూడాలని ప్రజల్ని కోరుతున్నా.క్రైస్తవులకు, రాష్ట్ర ప్రజలకు, కూటమి శ్రేణులకు, టీడీపీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను" అని మాజీమంత్రి ప్రత్తిపాటి ప్రకటనలో తెలిపారు.



# పల్నాడు జిల్లా వార్త



## వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు భేష్: చీఫ్‌విప్ జీ.వీ

### జాతీయస్థాయిలో 87.94 స్కోరు

వినుకొండ,డిసెంబర్24,ప్రభాతవార్త: వినుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రోగులకు మెరుగైన సేవలు అందించడంలో ప్రజారోగ్య సౌకర్యాల జాతీయ నాణ్యత శాఖ నుండి 87.94 స్కోర్ సాధించింది. డిసెంబర్ 5,6 తేదీల్లో జాతీయ నాణ్యత కమిటీ ఆస్పత్రిలోని ఫార్మసీ,రోగుల వార్డు,లేబరేటరీ,జనరల్ వార్డ్,ఎక్స రే ప్లాంట్,ఓపిడి నిర్వహణ,రోగులకు అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రజారోగ్య సౌకర్యాల జాతీయ నాణ్యత 87.94/100 స్కోర్ పాయింట్లు ధ్రువీకరించారు. ఈ మేరకు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు ప్రభుత్వ చీఫ్ విప్,సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు గారు అభినందనలు తెలిపారు. వచ్చే ఏడాది 100/100 పాయింట్లు స్కోరు సాధించి రాష్ట్రంలోనే వినుకొండను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని చెప్పారు.



## అంతర్ రాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

### 10 లక్షలు విలువైన 19 వాహనాలు స్వాధీనం

బొల్లాపల్లి,డిసెంబర్24,ప్రభాతవార్త: రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తూ పోలీసులకు సవాలు గా మారిన అంతర్ రాష్ట్ర దొంగను బండ్లమోటు పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. ఈ మేరకు నర్సరావుపేట డిఎస్పీ హనుమంతరావు విలేకరుల సమావేశం నిర్వహించి ముద్దాయి పిగిలి చంటి వివరాలు వెల్లడించారు. ముద్దాయి చంటి పై దోర్నాల సర్కిల్ లో 43కేసులతో పాటు,డిసి షీట్ నమోదు అయినట్లు చెప్పారు. ముద్దాయి నుంచి 10 లక్షలు విలువగల 19 ద్విచక్ర వాహనాలు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. వినుకొండ సర్కిల్ లో ముద్దాయి మీద 19 కేసుతో పాటు,సస్పెక్టెడ్ షీట్ నమోదుకు ఆదేశించారు. ప్రజలు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏ విధమైన సమాచారం ఉన్న వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు. కేసును చేదించిన బండ్లమోటు ఎస్సై సమీర్ భాషాతోపాటు సిబ్బందిని డిఎస్పీ అభినందించారు. ద్విచక్ర వాహనాలు పోయిన వారు బండ్లమోటు పోలీసులులను సంప్రదించాలని పేర్కొన్నారు.



## సీతారాంపురం తండాలో పోలీసుల కార్డెన్ సెర్చ్



బొల్లాపల్లి,డిసెంబర్24,ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని సీతారాంపురం తండాలో 100 పోలీసులతో కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు డిఎస్పీ హనుమంతరావు తెలిపారు.తనిఖీల్లో భాగంగా 32 ద్విచక్రవాహనాలు, ఒకకారు,4గొడ్డళ్ళు,3కత్తులు,కొన్ని కొడవళ్ళు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. గ్రామంలో గంజాయి వినియోగం ఉందన్న సమాచారం మేరకు తనిఖీలు చేసినట్లు చెప్పారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని డిఎస్పీ హెచ్చరించారు.


## క్రీడాకారులకు దుస్తులు, క్యారంబోర్డు పంపిణీ

కారంపూడి, డిసెంబరు 24 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడిలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకునే క్రీడాకారులకు 2001-02 పూర్వ విద్యార్థులు ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు టీషర్టులు, క్యారంబోర్డును బుధవారం పంపిణీ చేశారు. క్రీడాకారులు పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని పూర్వవిద్యార్థులు కోరారు. పాఠశాలకు మంచి పేరు ఉందని అలాంటి పేరు భావితరాలకు అందించే విధంగా క్రీడాకారులు కృషి చేయాలని వారు కోరారు. విద్యార్థులు ఉన్నత స్థానాలు చేరుకునేందుకు పూర్వవిద్యార్థులు ఎప్పుడూ సహకరిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శివశేషిరెడ్డి, పీఈటీ స్వర్ణరాజు, పూర్వ విద్యార్థులు షేక్ మీరా సాహెబ్, బాణావత్ బాలనాయక్, కృష్ణంరాజు, మాన్‌సింగ్‌నాయక్, కొత్త శ్రీనివాసరావు, మధుసూదనాచారి తదితరులు ఉన్నారు.



## రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా ఖోఖో పోటీలకు ఒప్పిచర్ల విద్యార్థులు

కారంపూడి, డిసెంబరు 24 ప్రభాతవార్త: ఉమ్మడి గుంటూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో గత ఆదివారం నకరికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ పురుషులు, మహిళా ఖోఖో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్ల ఎంపికలు జరిగాయి. ఇందులో భాగంగా ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి చదువుతున్న పాశం శివమణి, 8వ తరగతి చదువుతున్న పొన్నపుల కల్యాణిలు సీనియర్ ఖోఖో మహిళా జట్లకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విలియం శౌరిబాబు తెలిపారు. వీరు ఈ నెల 24 నుంచి 26 వరకు కృష్ణా జిల్లా గుడివాడలో జరిగే అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు చిన్న రత్తయ్య తెలిఎపారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థులకు జరిగిన జరిగిన అభినందన సభలో ఉపాధ్యాయులు వాల్యానాయక్, హనుమంతురావు, నిర్మల, అబ్దుల్ రఫీ, బలరాం, సీతామహాలక్ష్మి, కిరణ్‌కుమారి, అంకయ్య, పెద్దబ్బాయి, అపర్ణ, అనుపమ, సంధ్యారాణి, విద్యార్థులు అభినందనలు తెలిపారు.



## నియోజకవర్గంలో మండలాల పునర్విభజన జరగాలి: రామచంద్రారెడ్డి

మాచర్ల, డిసెంబరు 24 ప్రభాతవార్త: మాచర్ల అసెంబ్లీలో మండలాల పునర్విభజన జరగాలని కాంగ్రెస్ మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి యరమల రామచంద్రారెడ్డి అన్నారు. ఇప్పుడున్న మండలాలు 1985 నాటి సీఎం ఎన్టీఆర్ హయాంలో ఏర్పాటైనవన్నారు. జనాభా రెట్టింపు అయింది. నాడు 40 వేలు ఉంటే నేడు 70-80 వేలకు పెరిగిందన్నారు. నాడు సంక్షేమ కార్యక్రమాలు తక్కువ. నేడు అధికం. వాటిని సజావుగా పేదవారికి అందించాలంటే విభజన అవసరం. ముఖ్య గ్రామాలను కేంద్రంగా మండలాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు ఆ దిశగా అడుగులు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెంటచింతల మండల అధ్యక్షుడు దొడ్డా శ్రీనివాసరావు, బీసీ సెల్ నాయకులు రామారావు, నాజర్‌వలి, మైనార్టీ సెల్ నాయకులు షకీరాలి పాల్గొన్నారు.



## వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు



చిలకలూరిపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త: బుధవారం సాయంత్రం పల్నాడు జిల్లా చిలకలూరిపేట ఎనార్టీ సెంటర్‌లో దివంగత నేత, భారతరత్న అటల్ హారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర నాయకులు అన్నం శ్రీనివాసరావు శత జయంతి సందర్భంగా వాజ్‌పేయి విగ్రహాన్ని ప్రతిష్ఠించినారు.. తర్వాత విగ్రహం పెట్టి తొలి ఏడాది వంద సంవత్సరాలు వాజ్‌పేయి పుట్టినరోజు ముగిసి 101వ జయంతి సందర్భంగా పేట భాజపా నాయకులు, కార్యకర్తలు ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మల్లెల సేవ నాగేశ్వరరరావు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు నెల్లూరు,, చిలకలూరిపేట నియోజకవర్గ ముఖ్యనాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

## టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సెక్రటరీగా రాయల శ్రీనివాసరావు

నరసరావుపేట,డిసెంబర్ 24 ప్రభాతవార్త :: నరసరావుపేట పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త రాయల శ్రీనివాసరావు జిల్లా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఆయనకు పార్టీ అధిష్ఠానం నుండి నియామక పత్రాలు అందాయి. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తో పాటు పలువురు పార్టీ సీనియర్ నాయకులు రాయల శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాలుగా ఆయన సేవా కార్యక్రమాలతో పాటు విద్యారంగంలోనూ చురుగ్గా ఉంటున్నారు. రోటరీ క్లబ్ వంటి సంస్థలతో కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వస్తువులు కల్పించేందుకు కృషి చేస్తున్నారు. విద్యార్థి దశ నుండే ఆయన సమస్యల పరిష్కారానికి పోరాటాలలో ముందున్నారు. రాయల శ్రీనివాసరావుకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గంలో విజయం సాధించేందుకు ఆయన ఎంతో కృషి చేశారు. ఈ సందర్భంగా రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ తనకు తెలుగుదేశం పార్టీ సముచిత స్థానం ఇచ్చిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు లోకేష్, జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తో పాటు పార్టీ జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తానని, పార్టీలో అన్ని వర్గాలను కలుపుకుపోతానని రాయల శ్రీనివాసరావు తెలిపారు.



## లూథరన్ హైస్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు

నకరికల్లు, డిసెంబర్ 24 ప్రభాతవార్త : స్థానిక లూథరన్ హైస్కూల్‌లో మంగళవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని, అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ క్రీస్తు చూపిన మార్గాన్ని అనుసరించి, సమాజం పట్ల అందరూ బాధ్యతాయుతంగా జీవించి అత్యున్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ప్రముఖ డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ క్రీస్తు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ తమ స్థాయిలో అనుసరించి జీవించాలని కోరారు. ఈ వేడుకల్లో స్థానిక సంఘ కాపరి నాగరత్నమ్మ, పాఠశాల కరస్పాండెంట్ జె. సరీనా, ఇంజినీర్ ప్రసాద్ రావు, ప్రీతి, రత్నకుమార్, బార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన ఏఎంఆర్ హ్యాకథాన్ -2025

నరసరావుపేట టౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త ::ఏఎం.రెడ్డి ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 24 గంటల ఏఎంఆర్ హ్యాకథాన్ 2025 ది కోడ్ క్రుసేడ్ కార్యక్రమాన్ని ఉత్సాహంగా, విజయవంతంగా ముగిసిందని కాలేజ్ చైర్మన్ అట్లూరి శ్రీనివాసరెడ్డి బుధవారం తెలిపారు. ఈ హ్యాకథాన్ కార్యక్రమానికి నిపుణుల ప్యానెల్ గా ఏసీఐసీ కేఎల్ స్టార్టప్ ఫౌండేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి. రమణ్కాంత్, కేఎల్టిఐఎఫ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాబు హరికృష్ణ లంక, భరత్ మండల స్టార్టప్ మెంటర్ శ్రీనివాస్ రావు కిలారు, గ్లోబల్ టెక్నాలజీ లీడర్ స్టార్టప్ మెంటర్ అబ్దుల్, గ్లోబల్ ఐటీ లీడర్ వెంపల్లి సునీల్ కుమార్ రెడ్డి, కేఎల్టిఐఎఫ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కిరణ్ కుమార్ హాజరయ్యారు. వారు విద్యార్థులు రూపొందించిన వినూత్న ఆలోచనలు, టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలను లోతుగా పరిశీలించారు. ప్రాజెక్టులలో సాంకేతికత, వినూత్నత, వాస్తవ జీవిత అన్వయం, స్టార్టప్ సామర్థం వంటి అంశాలను ఆధారంగా చేసుకుని మూల్యాంకనం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నిపుణులు మరియు అతిథులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులతోనే కాకుండా, ఆలోచనలతో సమాజాన్ని మార్చే స్థాయికి చేరుకోవాలన్నారు. ఏఎంఆర్ హ్యాకథాన్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు 24 గంటల పాటు చూపిన క్రమశిక్షణ, అంకితభావం అభినందనీయమని అన్నారు. ఈ ముగింపు కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. మల్లికార్జున్ గారు, డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. కృష్ణా రెడ్డి గారు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. భార్గవభూషణ రావు గారు, అకాడమిక్ డైరెక్టర్ శ్రీమతి ఏ. పావని గారు ప్రసంగిస్తూ, ఈ హ్యాకథాన్ ద్వారా విద్యార్థులు సమస్యను గుర్తించడం, పరిష్కారం రూపకల్పన చేయడం, టీమ్ గా పని చేయడం, ఒత్తిడిలోనూ సమర్ధవంతంగా పని చేయడం వంటి కీలక నైపుణ్యాలను అలవర్చుకున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు డాక్టర్ ఆర్. సింహాచలం, ఎం. మురళీకృష్ణ, సంబంధిత విభాగాధిపతులు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.



## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

నరసరావుపేట టౌన్,డిసెంబర్ 24 ప్రభాత వార్త : స్థానిక భువనచంద్ర టౌన్ హాల్ లో అమ్మ ఫౌండేషన్ (స్వచ్ఛంద సేవా సంస్థ 2006) ఫౌండర్ అట్లూరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చందవోలు శోభారాణి, రాష్ట్ర టిడిపి సెక్రెటరీనల్లపాటి రామచంద్ర ప్రసాద్, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పగడాల శివపార్వతి, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, ప్రముఖ సినీనటి కే. మాధురి లతా, ఎండీపిఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న, ఎండిపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ పాల్గొన్నారు. వారు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.




## నాసరయ్యకు నివాళులర్పించిన డాక్టర్ గోపిరెడ్డి



నరసరావుపేట, డిసెంబర్ 24 ప్రభాత వార్త : పట్టణంలోని 10వ వార్డ్ కు చెందిన నాసరయ్య కోటప్పకొండలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తూ గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి బుధవారం నారసయ్య పార్థివ దేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను తన యొక్క ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అపరాధ రుసుముతో భవనాల క్రమబద్ధీకరణ

నరసరావుపేట, డిసెంబర్ 24 ప్రభాతవార్త :: నరసరావుపేట పురపాల సంఘ పరిధిలో అపరాధ రుసుము చెల్లించి భవన నిర్మాణాల క్రమబద్ధీకరణ స్కీమును వినియోగించుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారి సాంబయ్య తెలియజేశారు. బుధవారం పట్టణంలో పురపాలక సంఘం నుండి అనుమతి పొందిన ప్లానుకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను గుర్తించి యజమానులకు నోటీసులు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని పురపాలక సంఘాలు, నగర పంచాయతీలు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని గ్రామపంచాయతీలలో ఉన్న భవనాలకు ఈ అవకాశాన్ని కల్పించిందన్నారు. 1985 జనవరి ఒకటవ తేదీ నుండి 2025 ఆగస్టు 31 ముందు వరకు అనధికారికంగా నిర్మించిన భవనాలకు నిర్ణీత అపరాధ రుసుముతో క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుందన్నారు. భవన యజమానులు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను కార్యాలయంలో సంప్రదించాలని వారు సూచించారు.



24-12P8exHMNWJQE 8 VJA_24-12P8exHMNWJQE.qxd 24/Dec/25 11:47 PM Page 1



# మహిళా సాధికారతకు పునాది వేసిన సావిత్రిబాయి పూలే



## బాల్కొండలో ఇంటిగ్రేటెడ్ కళాశాల మంజూరుకు కృషి

## పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** మహిళలకు చదువుతోనే సాధికారత ఉంటేనే సమాజ అభ్యున్నతి జరుగుతోందని సావిత్రిబాయి పూలే జీవితాంతం కృషి చేసిన వ్యక్తి అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. నిజామాబాదులో బుధవారం బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణకు టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌తోపాటు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్త, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, పలువురు బిసి సంఘాల నేతలుహాజరైనారు. బొమ్మ మహేష్‌కుమార్ మాట్లాడుతూ కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూ, మహిళల విద్య హక్కు కోసం ఆమె చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని అన్నారు. మహిళల హక్కుల సాధన కోసం జీవితాంతం పోరాడిన పూలే ఎనలేని పోరాటం చేశారని కొనియాడారు. మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణించడానికి సావిత్రిబాయి పూలే వేసిన బలమైన పునాదే కారణమని తెలిపారు. ఆమె చూపిన మార్గంలో నడుస్తూ మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల సిద్ధాంతంతో ప్రజాపాలన కొనసాగుతోందని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడని, గ్లోబల్ సమ్మిట్ ద్వారా రూ.5 లక్షల 75 వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రావడం ఆయన దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు. ఫోర్త్ సిటీ ప్రణాళికతో హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ పడే స్థాయికి ఎదుగుతుందని తెలిపారు. పదేళ్ల విధ్వంస పాలన నుంచి రాష్ట్రం ఇప్పుడు వికాసం వైపు పయనిస్తోందని అన్నారు.నిజామాబాద్ జిల్లాలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్ కళాశాలలు, టెంపుల్ కారిడార్ రోడ్ వంటి అభివృద్ధి పనులతో జిల్లా పరిశ్రమలపరంగా, వ్యవసాయపరంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. త్వరలో నిజామాబాద్ జిల్లా, బాల్కొండ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ కళాశాల మంజూరు కోసం కృషి చేయనున్నట్లు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లాను మరింత అభివృద్ధి చేయడమే తమ ప్రధాన ధ్యేయమని అన్నారు... పంచాయతీ 2025 ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లాలో 90 శాతం పైగా స్థానాల్లో విజయం సాధించామని గుర్తుచేశారు. కులాలు సంఘటిత మవుతూనే బిసిలు ఏకం కావాలి బిసిలు చైతన్యమైతేనే ఏదైనా సాధించగలం అని నిరూపించాలని పిలుపు నిచ్చారు. కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కట్టుబడి ఉందని 42 శాతం బిసి రిజర్వేషన్లు సాధించి తీరుతామని తెలిపారు. బిసి రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికి బిజెపి అడ్డుకుంటుందని,వెనకబడిన తరగతుల ప్రధాని ఉన్న బిసి బిల్లుకు న్యాయం జరగడం లేదని ఆరోపించారు పార్టీ పరంగా బిసిలకు నామినేటెడ్ పోస్టుల్లో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.

**మహిళాసాధికారత కాంగ్రెస్ లక్ష్యం**

**పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్**

తెలంగాణలో మహిళా సాధికారత ప్రధానలక్ష్యంగా పాలన సాగుతోందని నవవధువు ఆత్మగౌరవానికి పోయినప్పుడు ఎంతోకొంత బాసటగా నవవధువుకు బాసటగా కళ్యాణలక్ష్మి, షాదిముబారక్‌తో పెద్దన్నగా ముఖ్యమంత్రి సహాయంఅందిస్తున్నారని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం నిజామాబాద్‌లో కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అధ్యక్షులు మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, స్థానిక ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, నుడా చైర్మెన్ కేశ వేణు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**క్రిస్మస్ శుభాకాంక్షలు**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేకించి క్రైస్తవ సోదర సోదరీమణులకు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, కరుణ, త్యాగం, మానవత విలువలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.క్రిస్మస్ పండుగ ద్వారా సోదరభావం, సామరస్యం మరింత బలపడాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలు ఆనందం, ఆరోగ్యం, శాంతితో జీవించాలని కోరుకున్నారు.



# గ్రామీణులకు సైతం సత్వర వైద్యానికి చర్యలు

## మచ్చుపేటలో 108 అంబులెన్స్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

**ముత్తారం, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం సత్వర వైద్యం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో 108 అంబులెన్స్‌ను బుధవారం మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజారోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఆధునిక సాంకేతికతతో కూడిన అంబులెన్స్‌లు, శిక్షణ పొందిన సిబ్బందితో 108 సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మరింత అత్యవసర సేవలు అందించేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నానని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య రంగంలో అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు, ఆర్డీఓ సురేష్, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, డిఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్, ముత్తారం మండల వైద్యాధికారి అమరేందర్ రావు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జడ్పీటిసి నాగినేని జగన్మోహన్ రావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, ఏడిరెడ్డి బుచ్చం రావు, సర్పంచ్ సిలివేరు జ్యోతి లక్ష్మణ్, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ, ఉప సర్పంచ్ దొంతుల రాకేష్, నాయకులు గోవిందుల ఆనంద్, దుండె రాజేందర్, దుండె రాజయ్య, దుండె మహేష్ తదితరులున్నారు.



బండారు దత్తాత్రేయను సన్మానిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్

# ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలి

## అవినీతి, అక్రమాలకు తావులేకుండా మోడీ పాలన

## హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**గజ్వేల్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** దేశంలో అవినీతి, అక్రమాలకు తావులేకుండా ప్రధాని నరేంద్రమోడి పాలన కొనసాగిస్తున్నారని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామ పరిధిలోని మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఫాంహౌజ్‌లో కురుమ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో కురుమ ఉద్యమానికి సేవలు అందించిన కురుమ సంఘ నేతలకు, నూతనంగా గెలిచిన సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో జాతీయ నినాదం తెలంగాణ రాష్ట్రంలో మూలమూలనా పాకిందన్నారు. పార్లమెంట్‌లో కొత్త చట్టం తీసుకువచ్చి ఉపాధిహామీ పథకానికి పేరుమార్చి రామ్‌జీరాం అనే పేరుతో 105 రోజుల పాటు పని దినాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి కేంద్రం నిధులు ఇస్తుందని, గ్రామంలో గ్రామ సభలు ఏర్పాటుచేసి కేంద్రం అందిస్తున్న నిధులను ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. ఉపాధిహామీ పథకం అంటే మట్టి ఎత్తడం, మట్టి తీయడం కాదు, సంపదను కూడా క్రియేట్ చేస్తుందన్నారు. రైతు వేరు, రైతు కూలీ వేరు కాదని, ఒకే కుటుంబానికి చెందిన వారు అన్నారు. 2047లో ప్రపంచంలోనే భారతదేశం అగ్ర దేశంగా చెందాలంటే దేశంలో ఉన్న అన్ని గ్రామాలు అభివృద్ధి జరిగితేనే వికసిత్ భారత్ వస్తుందని తెలిపారు. గతంలో సిద్దిపేట జిల్లాలో బిజెపి పార్టీ మనుగడ కష్టంగా ఉండేదని, ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలో బిజెపి పార్టీ బలపర్చిన 55 మంది సర్పంచ్ అభ్యర్థులు గెలువడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాల్సింది డబ్బు ప్రధానం కాదని, మానవ సత్సంబంధాలే ప్రధానమని గుర్తుచేశారు. పేద వారిని నావాళ్లు అనే భావనతో ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం బిజెపి పార్టీ బలపర్చి గెలిచిన సర్పంచ్‌లు దివ్య రాజ్‌కుమార్, శ్యామల, మల్లేశంలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు కప్పర ప్రసాద్‌రావు, యొల్లు రాంరెడ్డి, కురుమ సంఘం రాష్ట్ర రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు బింగి స్వామి, బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్, మండల అధ్యక్షుడు అశోక్‌గౌడ్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొల్లిబత్తుల దేవదాస్, పద్మశాలి సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు గాడిపల్లి అనూఫ్, బిజెపి నాయకులు బారు అరవింద్, వెంకట్‌రెడ్డి, కుడిక్యాల రాములు తదితరులు పాల్గొన్నారు.




ధర్నాలో ప్రసంగిస్తున్న జెఎసి ఛైర్మన్ కె.లక్ష్మయ్య

# ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

## జెఎసి నేతల డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), డిసెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ ప్రభుత్వ పెన్షన్‌దారుల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో పదవీ విరమణ ప్రయోజనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షాకార్యక్రమంలో జేఏసీ ఛైర్మన్ కే.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి డి.సుధాకర్, మాజీ ప్రధాన కార్యదర్శి టి.సుభాకర్‌రావు, ఆర్థిక కార్యదర్శి బి.ఎన్.వి.వి.కృష్ణప్రసాద్, ఇతర నాయకులు ఏ.రాజేంద్రబాబు, ఎస్.నర్సరాజు, ఎం.వి.నర్సింగ్‌రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన గ్రాట్యుటీని వడ్డీతో సహా చెల్లించాలని, ఈ కుబేర్‌లో ఉన్న పెన్షన్ బకాయిలను వడ్డీతో సహా ప్రత్యేకంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ గత 20 నెలలుగా పదవీవిరమణ ప్రయోజనాలు చెల్లించకపోవటంతో పెన్షనర్స్ ఈఎంఐలు కట్టలేక, పిల్లల పెళ్లిళ్లు, చదువులు ఆగిపోయి, మనోవేదనతో కొందరు వ్యాధుల బారిన పడుతూఉంటే మరికొందరు అవమాన భారంతో కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెన్షనర్లకు ఈహెచ్‌ఎస్ (నగదు రహిత చికిత్స) పద్ధతి అమలుచేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటి వరకు అమలుచేయకపోవటంతో, అనేక మంది ఆసుపత్రుల బిల్లులు కట్టలేక, ఆసుపత్రుల బిల్లులు చూసి, గుండెపోటుతో మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆత్మహత్యలు, అనారోగ్య మరణాలు పెరగముందే 2024 ఏప్రిల్ నుంచి నేటి వరకు రిటైరైన పెన్షనర్లందరికీ వెంటనే వారికి రావల్సిన బెనిఫిట్స్ జి.పి.ఎఫ్, జి.ఎల్.ఐ., లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, కమ్యుటేషన్ అండ్ గ్రాడ్యూటీ తదితర బకాయిలు చెల్లించి, పెన్షనర్లను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ దీక్షా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి వచ్చిన జేఏసీ నేతలు, పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాళేశ్వరం మరమ్మతుకు ఆర్వీ అసోసియేట్ ఖరారు!

## గోదావరి ప్రవాహం తగ్గడంతో బ్యారేజీల మరమ్మతులకు పెంచిన వేగం

**హైదరాబాద్, డిసెంబరు 24,ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎగువ నుంచి ప్రవాహం తగ్గుతుండటంతో నీటిపారుదలశాఖ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు అవసరమైన పునరావాస డిజైన్లు అందించేందుకు మరమ్మత్తుల పనులను ఆర్వీ అసోసియేట్స్ కు అప్పగిస్తున్నట్టు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో ఏర్పడిన పగుళ్ళు, ఇతర లోపాల మరమ్మత్తులు చేపట్టేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది. మరమ్మతులకోసం మూడుబ్యారేజిలకుగాను డిపిఆర్‌లను ప్రత్యేకంగా ఎన్‌డిఎస్‌ఏ సూచనలకు అనుగుణంగా తెలంగాణలను సిద్ధం చేయిస్తోంది. కాళేశ్వరం బ్యారేజీలకు శుక్రవారం నుంచి పరీక్షలు నిర్వహించడానికి నీటిపారుదల శాఖ సాంకేతిక నిపుణుల బృందంతో కసరత్తును చేయబోతున్నది. గోదావరిలో నీటి ప్రవాహం తగ్గ దంతో డిసెంబరు జనవరి ఫిబ్రవరినెలలో బ్యారేజి పునరుద్ధరణకు పరీక్షలు పూర్తి చేయాలని భావి స్తున్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు అవసరమైన పునరావాస డిజైన్లు అందించే సంస్థ ఎంపికపై స్పష్టత రావడంతో టెక్నికల్, ఫ్రైస్ బిడ్లకు సంబంధించిన సమాచారాన్ని ఆయా సంస్థలు సెంట్రల్ డిజైన్స్ ఆర్గనై జేషన్(సీడీవో)కు అందజేసినట్లు తెలిసింది. డిజైన్ల సంస్థ ఎంపిక ఒక కొలిక్కి వచ్చిన నేపథ్యంలో ఆ సంస్థకు సంస్థకు అవసరమైన పరీక్షల ఫలితాలను అందజేసేందుకు వీలుగా నీటిపారు దలశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే పుణెకు చెందిన సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ నిపుణుల బృందం బ్యారేజీల ఎగువ, దిగువ పరీక్షలు చేస్తోంది. మేడిగడ్డ బ్యారేజీలో ఏడో బ్లాక్ 19, 20, 21 పియర్స్‌తో పాటు సమీపంలో ఉండే పియర్స్, బ్లాకుల సమీపంలో వరదల కారణంగా టెస్ట్‌లు చేయడం కొంత ఇబ్బందిగా మారింది. పెద్దఎత్తున పోగుపడిన ఇసుక పై వెళ్ళే తేలిక వాహనాలను వినియోగించి బోర్ రంధ్రాలు తవ్వడం, ఇసుకలో దిగబడే చోట తాత్కాలిక మట్టి రోడ్డునుఏర్పాటు చేసి పరీక్షలు చేయబోతున్నారు. మహారాష్ట్ర వైపు మేడిగడ్డ బ్యారేజీకి పునరావాస డిజైన్లు సిద్ధం చేయబోతున్నట్లు తెలిసింది.మరోవైపు తుమ్మిడిహట్టి వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక ను కూడా రూపొద్దింస్తుండగా.. వచ్చే 3 నెలల్లో రిపోర్ట్ అందించాలని సదరు సంస్థ గడువు విధించింది. రిపోర్ట్ ప్రబుభుత్వానికి అందగానే ఆయా పనులకు టెండర్లు పిలిచే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.

# పబ్లిసిటీ కోసం ఫ్లాప్ యాక్టర్ శివాజీ వ్యాఖ్యలు

## తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత

**హైదరాబాద్, డిసెంబరు 23,ప్రభాతవార్త :** టాలీవుడ్ నటుడు శివాజీ ఫ్లాప్ యాక్టర్ అని పబ్లిసిటీ కోసమే ఇలాంవి చేస్తున్నాడని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలిసునీత ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏ తల్లి కన్నదో ఆ తల్లిని ఇనుపసామాన్ల డబ్బాతో శివాజీ పోల్చడం పాలు తాగి రొమ్ముగుద్దే రకంగా ఉందని కాంగ్రెస్ మహిళా నేత సునితా రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. శివాజీ ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలు కలిగిన బీజేపీతో ఉన్నాడన్నారుమొన్న నితీష్ కుమార్ కూడా ఓ మహిళ హిజాబ్ గుంజారన్నారు. ఆయన గురించి మాట్లాడడం కూడా అనవసం అని అసహనం వ్యక్తం చేశారు. మహిళల బట్టల గురించి మాట్లాడే హక్కు శివాజీకి ఎక్కడిది అనే ప్రశ్నించారు.

ఇద్దరు కొడుకులే ఉన్నారని ఒక కూతురు ఉంటే శివాజీకి మహిళల విలువ తెలిసేదన్నారు. మహిళా కమిషన్ ఇప్పటికే సుమోటాగా కేసును స్వీకరించిందని చర్యలు కూడా తప్పవన్నారు. ఎలాంటి స్టేజిపై శివాజీ మాట్లాడాడో అలాంటి వేదికపైనే మహిళలందరికీ క్షమాపణ చెప్పించాలని అన్నారు. నువ్వో ఫ్లాప్‌యాక్టర్ చెప్పుదెబ్బలు తింటావ్ అంటూ శివాజీకి ఘాటుగా సునీత హెచ్చరికలు జారీచేశారు

# సమస్యల సుడిగుండంలోకి ప్రజలు

## కాంగ్రెస్ వచ్చింది, సమస్యలు తీసుకొచ్చింది

## సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల కోసం పాదయాత్ర

## జహీరాబాద్‌లో మాజీమంత్రి హరీశ్‌రావు



సర్పంచ్‌ల సన్మాన సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

**జహీరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** గత శాసన సభ ఎన్నికల్లో అడ్డగోలుగా హామీలు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ హయాంలో అమలయిన సంక్షేమ పథకాలను బంద్ చేసి ప్రజలను సమస్యల సుడిగుండంలో నెట్టేసిందని మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. బుధవారం సంగారెడ్డి జిల్లా నియోజకవర్గమైన జహీరాబాద్‌లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమానికి హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సిఎం రేవంత్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీని అడ్రస్ లేకుండా చేస్తానని బీరాలు కలికి చివరకు ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో బిఆర్ఎస్ 4వేల పంచాయితీలను కైవశం చేసుకుందన్నారు. బిఆర్ఎస్ హయాంలో అమలైన రైతు బంధు, దళిత బంధు, బిసి బంధు, మమిళలకు పెన్షన్లు, బతుకమ్మ చీరల పంపిని తదితర పథకాలన్నింటిని బంద్ చేసి ప్రజలు ఇబ్బందులకు గరయ్యేలా చేశారని మండిపడ్డారు. జహీరాబాద్ నియోజకవర్గంలో విద్యుత్ కోతలు విధిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.మిషన్ కాకతీయ ద్వార పూడిక తీసిన ప్రాజెక్టుకు మరమ్మతులు చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టును నిర్లక్ష్యం వహిస్తుండటంతో నీరంతా కిందకు వృధాగా పోతోందన్నారు. జహీరాబాద్ నియోజకవర్గానికి మాజీ సిఎం కేసిఆర్ 50 కోట్లను మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి 50 కోట్లను వాపస్ తీసుకుందని విమర్శించారు. జహీరా బాద్‌లో బిఆర్ఎస్ హయాంలో ఏర్పాటు చేసిన మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యను అందుకున్న 19 మంది విద్యార్థులు డాక్టర్ సీట్లను సాధించారని ఆనందం వ్యక్తం చేశారు.

**సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల కొరకు పాదయాత్ర**

బిఆర్ఎస్ హయాంలో జహీరాబాద్, నారాయణ ఖేడ్ ప్రాంతాలకు సాగు నీటి కొరకు మంజూరు చేసిన సంగమేశ్వర, బసవేశ్వరర ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని, ప్రాజెక్టుల సాధనకు త్వరలోనే జహీరాబాద్ నుంచి నారాయాణఖేడ్ వరకుఉ బిఆర్ఎస్ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహిస్తామన్నారు. రానున్న మున్సిపల్, ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అధిక సీట్లను సాధించుకోనుందని జ్యోషం చెప్పారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో కేసిఆర్ ముఖ్యమంత్రి కావడ తథ్యమన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్, సంగారెడ్డి ఎమ్మెల్యేలు మాణిక్‌రావు, చింతా ప్రభాకర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఎం శివకుమార్, జహీరాబాద్, ఝురాసంగం, కోహీర్, న్యాల్‌కల్, మొగుడంపల్లి మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, నర్సింలు, మున్నూర్ రవీందర్, సంజీవరెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు ఎంఇ తంజీత్, నామ రవికిరణ్, బండి మోహన్, సరస్వతిరెడ్డి, మంజుల, నియోజవర్గం లోని ఆయా గ్రామ పంచాయిల నుంచి బిఆర్ఎస్ మద్దతుతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉత్తమ కథానిక, సాహిత్య, నవలకు కొలకలూరి సాహిత్య పురస్కారాలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 24. ప్రభాతవార్త:** ఉత్తమ కథానిక, ఉత్తమ సాహిత్య ఉత్తమ నవలకు కొలకలూరి సాహిత్య పురస్కారాలను ప్రధానం చేయబోతున్నట్లు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, ఆచార్య కొలకలూరి సుమ కిరణ్ ప్రకటించారు. ఈ పురస్కారాలు గత పద్దెనిమిది సంవత్సరాలుగా వివిధ ప్రక్రియలకు ప్రధానం చేస్తున్న విధంగానే ఈ సంవత్సరం కూడా మూడు ప్రక్రియ గంథాలకు మూడు పురస్కారాలను అందచేస్తామని, రూ.20 వేల చొప్పున కొలకలూరి భగీరథీ కథానిక పురస్కారం, కొలకలూరి విశ్రాంతమ్మ నవలా పురస్కారం, కొలకలూరి రామయ్య విమర్శన పురస్కారం అందిస్తామన్నారు. ఆయా ప్రక్రియల్లో ప్రచురితమైన గ్రంథాలు నాలుగేసి ప్రతులు పంపాలి. ముగ్గురు సాహితి స్రష్టలు, వేత్త, న్యాయమూర్తుల సంఘాలు మూడు వీటిని పరిశీలించి, పురస్కార గ్రంథాలను నిర్ణయిస్తాయి. ఈ గ్రంథాలు 2024 జనవరి 1 తరువాత ముద్రితమై ఉండాలని, రచయితలు, రచయిత్రులైనా తమ గ్రంథాలు 2026 జనవరి 15 లోగా ఆచార్య కొలకలూరి మధుజ్యోతి ద్రావిడ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి తెలుగు శాకాధ్యక్షులు, పరీక్షల విభాగం డీన్ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం , తిరుపతి .517502 ఆంధ్ర ప్రదేశ్ కు పంపాలని కోరారు. కథానిక, నవల, విమర్శన ప్రక్రియలలో ఒక్కో రచయిత, రచయిత్రులు ఒక్క కథానిక సంకలనం, వ్రాసిన నవల, విమర్శన సంకలనం పంపాలని, 2026 ఫిబ్రవరి 26 న నాంపల్లి తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఎంపిక చేసిన రచయితలు, రచయిత్రులకు పురస్కారాలు అందజేస్తారు. ఇతర వివరాలకు 99635 64664 సంప్రదించవచ్చు.

# యూరియాకు యాప్ కష్టాలు

## స్మార్ట్‌ఫోన్ల కోసం అప్పలు.. సాంకేతిక పరిజ్ఞానం లేక ఇబ్బందులు

## గ్రామీణ ప్రాంతాల్లో వేధిస్తున్న నెట్‌వర్క్ సమస్య

## యూరియా లభ్యం కాక రైతుల ఆందోళన

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** యూరియా పంపిణీలో అతివినియోగానికి అడ్డుకట్ట వేయడంతో పాటు, పారదర్శకత, సౌలభ్యం కోసం రాష్ట్ర సర్కార్ ప్రవేశపెట్టిన యూరియా యాప్ ఒక ప్రహసనంలా తయారైంది. దీంతో రబీ సీజను ఆరంభంలోనే రైతులకు కష్టాలు ప్రారంభమయ్యాయి. యూరియా కొరతను అధిగమించేందుకు తీసుకొచ్చిన కొత్త నిబంధనలు రైతులను అవస్థలపాలు చేస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుత రబీ సీజనులో రాష్ట్రంలోని ఆదిలాబాద్, జనగామ, మహబూబ్ నగర్, నల్లగొండ, పెద్దపల్లి జిల్లాల్లో ప్రయోగాత్మకంగా వ్యవసాయ శాఖ అమలు చేస్తోంది. ఈ యాప్ ప్రారంభమైన రెండు రోజుల్లోనే 19 వేల 695 మంది రైతులు యాప్‌లో బుకింగ్ చేసుకున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

తద్వారా మొత్తం 60 వేల 510 యూరియా బస్తాలు కొనుగోలు చేశారు. ఇందులో 217 మంది కౌలు రైతులు 678 బస్తాల యూరియాను బుక్ చేసినట్టు అధికారులు వెల్లడించారు. ఈ యాప్ ద్వారా డీలర్ వారీగా యూరియా స్టాక్ వివరాలు రైతులకు అందుబాటులోకి వచ్చాయి. ఓటీపీ విధానంతో రైతులు తమకు నచ్చిన సమయంలో యూరి యాను కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించారు.

యూరియా నిల్వలను యాప్‌లో నమోదు చేయాలని డీలర్లను అధికారులు ఆదేశించారు. దీంతో వారు స్టాకు నమోదు చేసి పాత పద్ధతిలో విక్రయాలను నిలిపివేశారు. యూరియా కోసం వెళ్లిన రైతులకు కాళ్లరిగేలా తిరిగినా యాప్‌లో బుక్ చేసుకుంటేనే ఇస్తామని చెబుతుండటంతో అవాక్కవుతున్నారు. కొత్తగా తెచ్చిన యాప్‌లో బుకింగ్ చేసుకుని రావాలని స్పష్టం చేస్తున్నారు. దీంతో ఈ యాప్‌పై అవగాహన లేని అన్నదాతలు ఇళ్లకు తిరుగుముఖం పడుతున్నారు. ఈ యాప్ విధానంతో లాభం కంటే నష్టమే ఎక్కువగా ఎదుర్కోవాల్సి ఉంటుందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ తీసుకొచ్చిన యాప్ ఇక్కట్ల పాల్జేస్తోందని వాపోతున్నారు. నిరక్షరాశ్యులు, స్మార్ట్ ఫోన్ లేని వారు, అవగాహన లేని పలువురు రైతులు యూరియా యాప్ తెలియక యూరియా ఇవ్వక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూరియా కోసం అప్పులు చేసి కొందరు స్మార్ట్ ఫోన్ కొంటున్నా, దాన్ని వినియోగించే సాంకేతిక పరిజ్ఞానం రెతులకు ఉండటం లేదు. కొందరి వద్ద స్మాట్ ఫోన్ ఉన్నా రీచార్జి సమస్యలు, గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ లేకపోవడం, ప్రతీ బస్తా నమోదుకు ఇతరుల మీద ఆధారపడటం వంటి సమస్యలను చవిచూస్తున్నారు.

అలాగే స్మాట్ ఫోన్ వినియోగం తెలియక యూరియా బుక్ చేయమని ఇతరుల చేతికిస్తే అందులోని మొత్తం సమాచారం ఇతరులకు తెలుస్తుండటంతో ఎక్కడ అక్రమాలు జరుగుతాయనేది సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. అంతేకాకుండా తరచూ వచ్చే సందేశాలకు ఎలా స్పందించాలో తెలియకపోవడం, ఓటీపీలు చెబితే డబ్బు పోతుందనే భయపడటం, ఫోన్ పే, గూగుల్ పే లాంటి వాటిని పిన్ నెంబరు ఇతరులకు ఎలా చెప్పగలమని అంటున్నారు. కాగా యాప్ ప్రారంభ దశలో ఎదురైన ప్రాథమిక సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించినట్టు అధికారులు తెలిపారు. యాప్ అమలుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతోందని వెల్లడించారు.

ఇక త్వరలో తెలంగాణ వ్యాప్తంగా యూరియా యాప్‌ను అమలు చేసేందుకు సన్నాహాలు జరుగుతు న్నాయని చెబుతున్నారు. తెలంగాణలోని రబీ సీజన్ అవసరాల కోసం ఇప్పటికే 5 లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల యూరియా సిద్ధంగా ఉందని వ్యవసాయ వర్గాలు వెల్లడించాయి. దీంతో పాటు, వచ్చే జనవరి, ఫిబ్రవరి అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేస్తోందన్నారు.

# గొత్తికోయ ఆదివాసీలకు తొలి సర్పంచ్

## ఎస్టీ సర్టిఫికెట్లపై ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తా:

## ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**చర్ల, డిసెంబరు 24, ప్రభాతవార్త:** అనాదికాలంగా బాహ్య ప్రపంచానికి దూరంగా ఉంటు అడవినే నమ్ముకొని జీవిస్తున్న గొత్తికోయ ఆదివాసీలు ఇప్పుడిప్పుడే ప్రజాజీవనంలో కలుస్తున్నారు అనడానికి నిదర్శనమే ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలు వారిలో చైతన్యాన్ని నింపాయి.గొత్తికోయ గిరిజనం ఏకమై రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో భాగంగా చర్ల మండలంలో తిప్పాపురం పులిగుండాల బోదనెల్లి పంచాయితీలలో సర్పంచ్ అభ్యర్థులు ముగ్గరు బరిలో నిలుచున్నాయి.అయితే రెండు పంచాయతీలలో స్వల్ప ఓట్లతో ఓటమిపాలైనా బోదనెల్లి పంచాయితీలో విజయం సాదించి రాష్ట్రంలో తొలి కొత్తికోయ ఆదివాసీ పంచాయతిని కైవశం చేసుకొని వార్తల్లో నిలిచారు. సర్పంచిగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలబడి గెలిచి తమ సత్తా చాటటమే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు నిచ్చి కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళీ లంకరాజు కొటేరు శ్రీనివాసరెడ్డి బ్రహ్మానందరెడ్డి ఇర్పా వసంత్ రాంపండు ముమ్మనేని అరవింద్ పాపిన గంగాధర్ గుండేపూడి సతీష్ నేతృత్వంలో ఎంఎల్ఏ సమక్షంలో ఇటీవల ఆపార్టీలో చేరారు.కాగా భుదవారం ఎంఎల్ ఏ తెల్లం వెంకట్రావుని తమ గ్రామానికి అహ్వానించి పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు.తమ స్వగ్రామం అయిన బూరుగుపాడు నుండి ఆర్.కొత్తగూడెం సత్యనారాయణ గ్రామాలలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి ఆదివాసీ సాంప్రదాయ నృత్యాలతో అబ్బురపరిచారు. ఎంఎల్ఏని అగ్రబాగాన నిలబెట్టి ర్యాలీతో ముందుకుసాగారు.

**ఆదివాసీ సమస్యలను పరిష్కరిస్తా: ఎమ్మెల్యే వెంకట్రావు**

గొత్తికోయ ఆదివాసీ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా అన్నారు.ఇటీవల జరిగిన పంచాయతి ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన వంజం సింగయ్యను ఆయన మొదట అభినందించారు.ఆదివాసీలు మరింత చైతన్యులు కావాలని వారి ప్రధాన సమస్య అయిన ఎస్టీ కులధృవీకరణ పత్రాల మంజూరు కోసం మంత్రి పొంగులేటి ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెత్తానని అన్నారు.గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు.ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున ఆదివాసీ యువత మహిళలు పిల్లలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

25-12Pg5 9_25-12Pg5.qxd 24/Dec/25 10:50 PM Page 1



# ప్రపంచంలో అతిపెద్ద మెట్రో..ఢిల్లీ



## మరో మూడు కారిడార్లకు కేంద్ర కేబినెట్ గ్రీన్‌సిగ్నల్

## ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.12,014.91 కోట్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్‌కమిటీ ఢిల్లీమెట్రో ఐదో దశ ప్రాజెక్టును ఆమోదించింది. మొత్తం రూ. 12,014.91కోట్ల వ్యయంతో కూడిన ఈ ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆర్క ఆఫ్ మార్గ్‌నుంచి ఇంద్రప్రస్థ, ఏరోసిటీనుంచి ఐజిడి ఎయిర్‌పోర్టు టెర్మినల్ వన్, తుగ్లకా బాద్‌నుంచి కాలిందికుంజ్‌వరకూ మొత్తంమూడు మెట్రో కారిడార్లను ఆమోదించింది. ఢిల్లీమెట్రో ఐదోదశ ప్రాజెక్టు మొత్తం 16.076 కిలోమీటర్ల నిడివితో ఉంటుందని మొత్తం ప్రాజెక్టు వ్యయం 12వేల కోట్లకుపైబడి ఉంటుందని కేబినెట్ సమావేశం తర్వాత పీఎంఓ ప్రకటన విడుదల చేసింది. అలాగే సెంట్రల్ విస్టా కారిడార్‌తో కర్తవ్యభవన్‌లు అన్నింటికీ కనెక్టివిటీపెరు గుతుంది. ఆఫీసులకువెళ్లేవారికి ఎంతో ఉప యోగంగా ఉంటుంది. సుమారు 60వేలమంది ఆఫీసులకు వెళ్లేవారు, రెండు లక్షలమందికిపైగా సందర్శకులకు ఈ కారిడార్‌వల్ల ఎంతోమేలు జరుగుతుంది. అలాగే శిలాజ ఇంధనవాడకం ఎలాంటి కాలుష్యం ఉండదని కేంద్రం చెపుతోంది. ఈ విస్తరణ పనుల్లో మొత్తం 13 స్టేషన్లు ఉంటాయి. వీటిలో పది స్టేషన్లు భూగర్భంలోను మూడు స్టేషన్లు ఎలివేటెడ్ స్టేషన్లుగా ఉంటాయి. నాలుగోదశనిర్మాణంలో ఉంది. 111 కిలోమీటర్లు 83 స్టేషన్లు నిర్మాణం జరుగుతోంది. 80.43 శాతం నిర్మాణం పూర్తికావచ్చింది. డిసెంబరు 2026 నాటికి మొత్తం పూర్తవుతుందని అంచనా. ఢిల్లీ మెట్రో సాయంతో మొత్తం 65 లక్షలమంది ప్రయాణికుల రాకపోకలకు వీలవుతోంది. ఒక్కోసారి రోజుకు 81.87 లక్షలమంది కూడా ప్రయాణిస్తుంటారు. మొత్తం 12 మెట్రో లైన్లు 395 కిలోమీటర్ల నిడివితో 289 స్టేషన్లతో ఢిల్లీమెట్రో నడుస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద మెట్రోప్రాజెక్టుగా ఢిల్లీమెట్రో నడుస్తోంది.

# బిజెపి విధానాలు చిన్నవ్యాపారులకు దెబ్బ

## కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** బిజెపి ప్రభుత్వం అను సరిస్తున్న విధానాలు చిన్న వ్యాపారాలు చేసే వారిని ముఖ్యంగా వైశ్య వర్గాన్ని దెబ్బతీస్తు న్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఆ వర్గానికి తాను మద్దతుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బిజెపి మనస్తత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వైశ్యవర్గానికి చెందిన వ్యాపా రులతో రాహుల్ భేటీ అయ్యి మాట్లాడారు. చర్చల అనంతరం వారి సమస్యలపై రాహుల్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. మా వ్యాపారం పతనానికి దగ్గరగా ఉంది అంటూ వైశ్య సమాజం నుంచి వచ్చిన ఆవేదన నన్ను తీవ్రంగా కలచివేసింది. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో దోహదపడిన సమాజం నేడు ఇలా నిరాశలో కూరుకుపోవడం ఓ హెచ్చరిక లాంటిది. గుత్తాధి పత్య సంస్థల స్వేచ్ఛనిచ్చి చిన్న, మధ్యతరహా వ్యాపారాలపై అధికారం, జిఎస్టీ వంటి విధానాలతో ప్రభుత్వం భారం మోపుతోంది. ఇది కేవలం విధాన వైఫల్యం మాత్రమే కాదు. ఉత్పత్తి, ఉపాధితో పాటు భారత భవిష్యత్తు పైనా ప్రత్యక్ష దాడి అని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వ మనస్తత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని రాహుల్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో దేశ వాణిజ్యానికి వెన్నెముక అయిన వైశ్య వర్గానికి తాను మద్దతుగా నిలబడతానన్నారు.

# 20 యేళ్ల తర్వాత కలిసిన థాకరే సోదరులు

## మున్సిపల్ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని వెల్లడి



**ముంబయి, డిసెంబరు 24:** మహారాష్ట్ర రాజ కీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. విభేదాలతో విడిపోయిన థాకరే సోదరులు ఉద్ధవ్ థాకరే రాజ్ థాకరే మళ్లీ కలిశారు. ముంబై స్థానిక ఎన్నికల్లో కూటమిగా ఏర్పడి పోటీ చేస్తామని ప్రకటించారు. బుధవారం నిర్వహించిన మీడి యా సమావేశంలో అన్నదమ్ములిద్దరూ కీలక ప్రకటన చేశారు. జనవరి 15న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో శివసేన (ఠాక్రే వర్గం), మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్‌ఎస్) కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారు. ముంబైకి మరాఠీ మేయర్ రానున్నారని వెల్లడించారు. కాగా, 2005లో విడిపోయిన వీరు దాదాపు 20 ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకున్నారు. ఈ ఏడాది జులైలో ముంబైలో నిర్వహించిన వాయిస్ ఆఫ్ మరాఠీ కార్యక్రమంలో తొలిసారి ఒకే వేదికపై కనిపించారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆప్యా యంగా మాట్లాడుకున్నారు. ఇద్దరం కలిసే ఉంటామని సోదరులు అప్పుడు స్పష్టం చేశారు. ఇక అన్నదమ్ముల కలయికపై ఇరు పార్టీల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విడాకుల నోటీసు పంపించిందని భార్యను కాల్చి చంపిన ఐటి ఉద్యోగి



**బెంగళూరు, డిసెంబరు 24:** తనతో విడిపోయి దూరంగా ఉంటున్న భార్య విడాకుల నోటీసు పంపడంతో తట్టుకోలేకపోయిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆమెను కాల్చి చంపాడు. ఆపై పోలీ సులకు లొంగిపోయాడు. ఐటీహబ్ బెంగ ళూరులో జరిగింది ఘటన. పోలీసుల కథనం ప్రకారం నిందితుడు బాలమురుగన్ (40), భువనేశ్వరి (39) 2011లో ప్రేమ వివాహం చేసుకున్నారు. బాలమురుగన్ గతంలో ప్రముఖ ఐటీ సంస్థ క్యాప్‌జెమినిలో సాఫ్ట్‌వేర్ ఇం జనీర్‌గా పనిచేశాడు. భువనేశ్వరి యూనియన్ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. కొంతకాలంగా భార్య ప్రవర్తనపై బాలమురుగన్ అనుమానం పెంచుకోవడంతో వారి మధ్య మనస్పర్థలు మొదలయ్యాయి. ఈ క్రమంలో ఏడాదిన్నర కాలంగా వీరిద్దరూ విడి విడిగా ఉంటున్నారు. భర్త వేధింపులు తట్టు కోలేక ఆరు నెలల క్రితం భువనేశ్వరి తన పిల్లలతో కలిసి వైట్‌ఫీల్డ్ ప్రాంతంలో ఇల్లు తీసుకుని రహస్యంగా ఉంటోంది. భార్యపై కక్ష పెంచుకున్న బాలమురుగన్ ఆమె ఎక్కడ ఉందో ఆరా తీసి, నాలుగు నెలల క్రితమే ఆమె నివసించే ప్రాంతానికి సమీపంలోనే అద్దెకు దిగాడు. ఈ క్రమంలో వారం రోజుల క్రితం భార్య నుంచి విడాకుల నోటీసు అందడంతో బాలమురుగన్ ఆగ్రహం కట్టలు తెంచుకుంది. మంగళవారం సాయంత్రం 6:30 గంటల సమయంలో భువనేశ్వరి బ్యాంక్ పని ముగించుకుని ఇంటికి వస్తుండగా, ఆమె కోసం అప్పటికే మాటు వేసిన బాలమురుగన్ తన వద్దనున్న పిస్టల్‌తో అత్యంత సమీపం నుంచి కాల్పులు జరిపాడు. బుల్లెట్లు శరీరంలోకి దూసుకెళ్లడంతో రక్తపు మడుగులో పడిపోయిన ఆమెను ఆస్పత్రికి తరలించేలోపే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. హత్య అనంతరం నిందితుడు నేరుగా మగడి రోడ్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. తన భార్యను తానే చంపినట్లు నేరాన్ని అంగీకరించాడు. పోలీసులు భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 103 కింద కేసు నమోదు చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన అతడికి తుపాకి ఎక్కడి నుంచి వచ్చింది దీని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## భార్య కస్టడీకి పిల్లలను అప్పగించాలన్న కోర్టు

# పిల్లలను చంపి, తల్లితో సహా భర్త ఆత్మహత్య

**తిరువనంతపురం, డిసెంబరు 24:** విడిగా నివసిస్తున్న భార్య కస్టడీకి పిల్లలను అప్ప గించాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒక వ్యక్తి ఇద్దరు పిల్లలను హత్యచేశాడు. ఆ తర్వాత తల్లితో కలిసి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కేరళలోని కన్నూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పయ్యన్నూర్ గ్రామంలోని రామంతలికి చెందిన 36 ఏళ్ల కళాధరన్ భార్య నయనతార విడాకుల కోసం కోర్టును ఆశ్రయించింది. భర్త నుంచి విడిగా నివసిస్తున్న ఆమె ఇద్దరు పిల్లల సంరక్షణను తనకు అప్పగించాలని కోర్టును కోరింది. కాగా, పిల్లల కస్టడీని నయనతారకు అప్పగించాలని ఫ్యామిలీ కోర్టు ఆదేశించింది. దీంతో పిల్లల స్వాధీనానికి ఆమె పోలీసుల సహాయం కోరారు. ఈ నేపథ్యంలో పిల్లలను భార్యకు అప్పగించాలని కళాధరన్‌కు పోలీసులు చెప్పారు. అయితే ఆరేళ్ల హిమ, రెండేళ్ల కన్నన్‌ను భార్యకు అప్పగించడానికి ఇష్టపడని కళాధరన్ మరునాడు దారుణానికి పాల్పడ్డాడు. డిసెంబర్ 22న రాత్రి వేళ 56ఏళ్ల తల్లి ఉషాతో కలిసి వారిని చంపాడు. పురుగుమందు కలిపిన పాలు పిల్లలకు తాగించగా వారు మరణించారు. మరోవైపు కళాధరన్, అతడి తల్లి ఉషా కూడా పురుగుమందు కలిపిన పాలు తాగారు. ఇంట్లో సీలింగ్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఒక సూసైట్ నోట్‌ను డోర్ ముందు ఉంచారు. మంగళవారం ఉదయం ఆటో డ్రైవర్ అయిన కళాధరన్ తండ్రి ఇంటికి చేరుకున్న తర్వాత ఎవరూ ఎంతకీ డోర్ తెరువలేదు. అక్కడ ఉన్న సూసైడ్ నోట్‌ను గమనించిన ఆయన పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. తలుపులు తొలగించి లోపలకు వెళ్లి చూశారు. కళాధరన్, అతడి తల్లి ఉషా, ఇద్దరు పిల్లల మృతదేహాలను కనుగొన్నారు. పోస్ట్‌మార్టం తర్వాత మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించినట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# టర్కీ విమానప్రమాదంలో మృతిచెందిన లిబియా సైనిక చీఫ్



**అంకారా, డిసెంబరు 24:** టర్కీ రాజధాని అంకారాలో మంగళవారంరాత్రి ఘోర విమాన ప్రమా దం సంభవించింది. లిబియా సైన్యాధిపతి జనరల్ మహమ్మద్ అలీ అహ్మద్ అల్‌హద్దాద్‌తో సహా ఎనిమిది మంది ప్రయాణిస్తున్న ప్రైవేట్ జెట్ టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సాంకేతిక లోపంతో కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న ఐదుగురు ఉన్నతాధికారులు, ముగ్గురు సిబ్బంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. రక్షణ రంగ చర్చల నిమిత్తం టర్కీకి వచ్చిన లిబియా ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం పర్యటన ముగించుకుని తిరిగి బయలుదేరిన 30 నిమిషాలకే ఈ విషాదం చోటు చేసుకుంది. అంకారాలోని ఎసెన్‌బోగా విమానాశ్రయం నుంచి రాత్రి 8:30 గంటలకు బయలుదేరిన ఫాల్కన్ 50 బిజినెస్ జెట్ దక్షిణాన ఉన్న హేమనా జిల్లా వద్దకు రాగానే రాడార్‌తో సంబంధాలు కోల్పోయింది. విమానంలో ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు స్థానిక టీవీ చానళ్లు ప్రసారం చేసిన సీసీటీవీ దృశ్యాల్లో కనిపిస్తోంది. ఈ ప్రమాదంపై లిబియా ప్రధాని అబ్దుల్ హమీద్ దబీబా స్పందిస్తూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశం ఒక గొప్ప సైనిక మేధావిని కోల్పోయిందని, ఇదొక తీరని లోటని పేర్కొన్నారు. మృతుల్లో అల్‌హద్దాద్‌తో పాటు గ్రౌండ్ ఫోర్స్ చీఫ్ జనరల్ అల్‌ఫితౌరీ ఘ్రైబిల్, మిలిటరీ మాన్యుఫ్యాక్చరింగ్ అథారిటీ చీఫ్ బ్రిగేడియర్ జనరల్ మహమూద్ అల్‌ఖతావి వంటి కీలక అధికారులు ఉన్నారు.

పశ్చిమ లిబియాలో అత్యున్నత కమాండర్‌గా సేవలందిస్తున్న అల్‌హద్దాద్ ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో విచ్ఛిన్నమైన లిబియా సైనిక విభాగాలను ఏకం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అటువంటి నాయకుడు మరణించడం లిబియా అంతర్గత భద్రతా వ్యవహారాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అంకారా విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేసి, పలు విమానాలను దారి మళ్లించారు. ఈ ఘటనపై విచారణ జరిపేందుకు టర్కీ ప్రభుత్వం నలుగురు ప్రాసిక్యూటర్లను నియమించింది. సాంకేతిక లోపం వల్ల ప్రమాదం జరిగిందా లేక మరేదైనా కారణం ఉందా అన్న కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.

# ఢిల్లీ కాలుష్యంతో మూడురోజుల్లోనే అలర్జీ

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** ఢిల్లీ కాలుష్యంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడ ఉన్న మూడు రోజుల్లోనే తనకు అలర్జీ వచ్చిందని వెల్లడించారు. దేశ రాజధానిలో జరిగిన ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నేను ఇక్కడ మూడు రోజులుగా ఉంటున్నాను. ఈ కాలుష్యం వల్ల నాకు ఎలర్జీ వచ్చింది. నేను రవాణాశాఖ మంత్రిగా ఉన్నాను. రవాణా వల్లే 40 శాతం కాలుష్యం వస్తోంది. శిలాజ ఇంధనాల వాడకాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఉంది. శిలాజ ఇంధనాలు



పరిమితంగా ఉన్నాయి. కానీ కాలుష్యం మాత్రం పెరిగిపోతోంది. మనం వాటి వాడకాన్ని తగ్గించలేమా? కాలుష్యాన్ని తగ్గించే ఎలక్ట్రిక్ వాహనాలు, హైడ్రోజన్ ఆధారిత వాహనాలకు ప్రోత్సాహం లభించాలి అని గడ్కరీ వ్యాఖ్యలు చేశారు. భారతదేశం శిలాజ ఇంధనాలపై ఏటా దాదాపు రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేస్తోంది. కేంద్రమంత్రి ఇథనాల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోన్న సంగతి తెలిసిందే. ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా తయారుచేసిన తొలి ఫ్లెక్స్ ఫ్యూయల్ అని పిలుస్తారు. ఇది కాలుష్యాన్ని, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

## ఇల్లినాయ్‌పై ట్రంప్ నిర్ణయాన్ని

# తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

**వాషింగ్టన్, డిసెంబరు 24:** ఇల్లినాయ్ రాష్ట్రంలోకి నేషనల్ గార్డ్ బలగాలను పంపాలన్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని అమెరికా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. 63 ఓట్ల తేడాతో ట్రంప్ అభ్యర్థనను తిరస్కరించింది. ఇల్లినాయ్‌లో చట్టాలను అమలు చేయడానికి మిలిటరీని ఉపయోగించే అధికారం ప్రభుత్వానికి ఎక్కడి నుంచి వచ్చిందో నిరూపించడంలో యంత్రాంగం విఫలమైందని కోర్టు తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ వివాదం అక్టోబర్ 4న మొదలైంది. షికాగో పరిసర ప్రాంతాల్లో భద్రత కోసం ఇల్లినాయ్ నేషనల్ గార్డ్‌కు చెందిన 300 మంది సభ్యులను ట్రంప్ ఫెడరల్ సర్వీసులోకి పిలిచారు. ఆ తర్వాతి రోజే టెక్సాస్ నేషనల్ గార్డ్‌ను కూడా షికాగోకు పంపారు. అయితే, ఫెడరల్ బలగాల మోహరింపును వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై గతంలోనే జిల్లా కోర్టు, అప్పీల్ కోర్టు స్టే ఇచ్చాయి. తాజాగా సుప్రీంకోర్టు కూడా ఆ స్టేను సమర్థిస్తూ తీర్పునిచ్చింది. కోర్టు తీర్పుపై వైట్ హౌస్ అధికార ప్రతినిధి అబిగైల్ జాక్సన్ స్పందిస్తూ.. ఫెడరల్ భవనాలు, ఆస్తులను అల్లరిమూకల నుంచి రక్షించడానికి, ఫెడరల్ అధికారులకు రక్షణ కల్పించడానికే అధ్యక్షుడు ఈ నిర్ణయం తీసుకున్నారని సమర్థించుకున్నారు. బలగాల మోహరింపును మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న ఇల్లినాయ్ డెమొక్రాటిక్ గవర్నర్ జేబీ ప్రిట్జ్కర్, షికాగో మేయర్ ఈ తీర్పును స్వాగతించారు. ఇది ఇల్లినాయ్ రాష్ట్రానికి, అమెరికా ప్రజాస్వామ్యానికి దక్కిన గొప్ప విజయమని అభివర్ణించారు.



# యూనస్ ఏదో ఒకరోజు దేశం వీడి పోవాల్సిందే

## హత్యకు గురైన హాదీ సోదరుడు హెచ్చరిక

**ఢాకా, డిసెంబరు 24:** బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిస్థితులు ఉద్రిక్తంగా మారి హింసాత్మక ఘటనలతో దేశం అట్టుడుకుతోంది. ఇటీవల జరిగిన యువ నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్య దేశవ్యాప్తంగా హింసకు దారితీసింది. తాజాగా హాదీ సోదరుడు ఒమర్ సంచలన ఆరోపణలు చేశారు. హాదీ హత్యలో తాత్కాలిక ప్రభుత్వం పాత్ర ఉందని ఆయన ఆరోపించారు. మీరు హాదీని చంపారు. ఈ ఘటనను వాడుకుని వచ్చే ఏడాది జరగాల్సిన ఎన్నికలను రద్దు చేయాలని చూస్తున్నారు. హాదీని హత్య చేసిన వారిని వెంటనే పట్టుకోండి. హాదీ హత్య విషయంలో న్యాయం జరగకుంటే, తాత్కాలికక ప్రభుత్వ అధినేత ముహమ్మద్ యూనస్ కూడా ఒక రోజు బంగ్లాదేశ్‌ను విడిచి పారిపోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. హాదీ గతేడాది విద్యార్థి ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. ఆ ఉద్యమం షేక్ హసీనా ప్రభుత్వాన్ని దేశం వీడే స్థితికి తీసుకెళ్లింది. ఈ నేపథ్యంలో, హాదీ హత్య ఘటన బంగ్లాలో ఉత్కంఠకర రాజకీయ పరిణామాలను సృష్టించింది. ఇక, మాజీ ప్రధాని షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీపై తాత్కాలిక ప్రభుత్వం నిషేధం విధించింది. దీని వలన వచ్చే ఏడాది జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీ పోటీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నిర్ణయంపై అమెరికా చట్ట సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు పారదర్శకంగా, స్వేచ్ఛాయుత విధానంలో ప్రభుత్వాన్ని ఎన్నుకునే హక్కు ఉంది. అన్ని రాజకీయ పార్టీలతో కలిసి ఎన్నికలు నిర్వహించేందుకు తాత్కాలిక ప్రభుత్వం ప్రయత్నించాలి అని వారు సూచించారు. అవామీ లీగ్‌పై విధించిన నిషేధాన్ని పునః సమీక్షించాలని కోరారు.



# ప్రియాంకకు ప్రధాని పదవి ప్రతిపాదనపై బిజెపి ఎద్దేవా

## కాంగ్రెస్‌లో ఎప్పుడూ గందరగోళమే: షెహజాద్ పూనావాలా

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రియాంక గాంధీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉండాలనే చర్చపై బీజేపీ స్పందించింది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ గందరగోళంలో ఉంటుందని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనవాలా విమర్శించారు. ఐఎన్‌సి అంటే సాధారణంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అని కానీ ఈ పేరు కంటే ఐ నీడ్ కన్ఫ్యూజన్ అనే పేరు ఆ పార్టీకి బాగా సరిపోతుందని ఎద్దేవా చేశారు. జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీలో ముఠా రాజకీయాలు కనిపిస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా షెహజాద్ పూనవాలా పలు అంశాలను ఉదహరించారు. రాజస్థాన్‌లో సచిన్ పైలట్, అశోక్ గెహ్లాట్, హిమాచల్ ప్రదేశ్‌లో ప్రతిభా సింగ్, సుఖ్వీందర్ సింగ్ సుఖు, కర్ణాటకలో డీ.కే. శివకుమార్, సిద్ధరామయ్య ఇలా నేతల మధ్య గ్రూపులు ఉన్నాయని గుర్తు చేశారు. ఇప్పుడు జాతీయ స్థాయిలో రాహుల్ కాంగ్రెస్, ప్రియాంక కాంగ్రెస్ వర్గాలుగా చీలిపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రకటనలు రాహుల్ గాంధీపై విశ్వాసం లేనట్లుగా స్పష్టంగా తెలుస్తోందని అన్నారు. కొన్నిసార్లు శశిథరూర్, రాహుల్ గాంధీ ప్రకటనలతో విభేదిస్తారని, ఇమ్రాన్ మసూద్ ప్రియాంక గాంధీని ప్రధానమంత్రిగా ప్రతిపాదిస్తారని, ఆ తర్వాత వివరణ ఇస్తుంటారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నుంచి బహిష్కరించబడిన మహమ్మద్ మోక్వీమ్ కూడా రాహుల్ గాంధీ నాయకత్వ సామర్థ్యాన్ని ప్రశ్నించారని గుర్తు చేశారు.

ప్రియాంక గాంధీకి పార్టీలో మరింత కీలక పాత్ర ఇవ్వాలని ఆయన సూచించారని గుర్తు చేశారు. ప్రియాంక గాంధీ ప్రధానమంత్రి కావాలనే వ్యాఖ్యలకు రాబర్ట్ వాద్రా కూడా మద్దతు పలికారని, ఇది కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత సంక్షోభాన్ని వెల్లడిస్తోందని పూనవాలా అన్నారు. రాహుల్ గాంధీ సామర్థ్యంపై రాబర్ట్ వాద్రాకు నమ్మకం లేనట్లుగా ఉందని అన్నారు. రాహుల్ గాంధీకి ప్రజల్లోనే కాదు, సొంత పార్టీలో కూడా నమ్మకం లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబ పార్టీ అని ఆయన విమర్శించారు.

# హెచ్1బి వర్క్ వీసా లాటరీ రద్దు..




**వాషింగ్టన్, డిసెంబరు 24:** అమెరికాలో హెచ్1బీ వర్క్ వీసా విధానాన్ని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం పూర్తిగా మార్చేందుకు సిద్ధమైంది. ఇప్పటివరకు అమలులో ఉన్న లాటరీ విధానాన్ని రద్దు చేసి, నైపుణ్యం, అధిక వేతనాల ఆధారంగా వీసాలు కేటాయించే వెయిటెడ్ సెలక్షన్ విధానాన్ని ప్రవేశపెడుతోంది. కొత్త నిబంధనలు 2026 ఫిబ్రవరి 27 నుంచి అమల్లోకివస్తాయి. 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన హెచ్1బీ రిజిస్ట్రేషన్ సీజన్ నుంచే ఈ మార్పులు వర్తిస్తాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ ప్రకారం ప్రతి ఏడాది సుమారు 85 వేల హెచ్1బీ వీసాల కేటాయింపుపై ఈ విధానం ప్రభావం చూపనుంది. తక్కువ వేతనాలకు విదేశీ కార్మికులను తీసుకొచ్చేందుకు కొందరు యజమానులు లాటరీ వ్యవస్థను దుర్వినియోగం చేశారని యూఎస్‌సీఐఎస్ ప్రతినిధి మాథ్యూ ట్రాగెసర్ ఆరోపించారు. అందుకే అధిక నైపుణ్యం, ఎక్కువ జీతాలు పొందే ఉద్యోగులకు ప్రాధాన్యం ఇస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం భారతీయులపై భారీ ప్రభావం చూపనుంది. హెచ్1బీ వీసా ద్వారా అమెరికాలో ఉద్యోగాలు పొందుతున్న వారిలో భారతీయ టెక్ నిపుణులు, వైద్యులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ముఖ్యంగా కెరీర్ ఆరంభ దశలో ఉన్న యువ భారతీయులకు ఈ కొత్త వేతన ప్రమాణాలు అడ్డంకిగా మారనున్నాయి. ఇప్పటికే ట్రంప్ ప్రభుత్వం హెచ్1బీ వీసాలపై ఏడాదికి అదనంగా 1 లక్ష డాలర్ల ఫీజు విధించే ప్రకటన చేసింది. మరోవైపు ధనవంతుల కోసం 10 లక్షల డాలర్ల 'గోల్డ్ కార్డ్' వీసాను కూడా ప్రవేశపెట్టింది. అమెరికా కంపెనీలు ఆవిష్కరణలు, ఆర్థిక వృద్ధికి హెచ్1బీ వీసాలు కీలకమని సమర్థిస్తుంటే, విమర్శకులు మాత్రం ఇవి ఎంట్రీలెవెల్ ఉద్యోగాలకే ఎక్కువగా వెళ్తున్నాయని వాదిస్తున్నారు. మొత్తం మీద ఈ కొత్త విధానం అమెరికా ఉద్యోగ విపణిపైతో పాటు వేలాది భారతీయుల భవిష్యత్తుపై కూడా ప్రభావం చూపనుంది.

# సంక్షిప్తంగా..

## కాలిఫోర్నియాలో 30 మంది భారతీయులు అరెస్టు



**కాలిఫోర్నియా, డిసెంబరు 24:** అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న 30 మంది భారతీయులను యుఎస్ బోర్డర్ పెట్రోల్ అధికారులు అరెస్ట్ చేశారు. వీరు కమర్షియల్ డ్రైవర్ లైసెన్సులు (సీడీఎల్) కలిగి ఉండి, భారీ సెమీ ట్రక్ వాహనాలను నడుపుతున్నట్లు గుర్తించారు. కాలిఫోర్నియాలోని ఎల్ సెంట్రో సెక్టర్‌లో జరిగిన తనిఖీల్లో ఈ అరెస్టులు జరిగాయని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (సీబీపీ) వెల్లడించింది. నవంబర్ 23 నుంచి డిసెంబర్ 12 వరకు ఇంటర్ స్టేట్ హైవేలు, ఇమిగ్రేషన్ చెక్‌పోస్టుల వద్ద జరిగిన తనిఖీల్లో మొత్తం 42 మంది అక్రమ వలసదారులను పట్టుకున్నారు. వీరిలో 30 మంది భారతీయులు కాగా, మిగిలిన వారు ఎల్‌సాల్వడార్, చైనా, హైటీ, మెక్సికో, రష్యా తదితర దేశాలకు చెందినవారు. వీరికి కాలిఫోర్నియా సహా ఫ్లోరిడా, న్యూయార్క్, న్యూజెర్సీ వంటి రాష్ట్రాలు కమర్షియల్ డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.

## టొరాంటోలో భారత్ యువతి దారుణ హత్య



**టొరంటో, డిసెంబరు 24:** కెనడాలోని టొరంటోలో భారతసంతతికి చెందిన 30 యేళ్ల యువతి హిమాన్షు ఖురానా దారుణ హత్యకు గురయ్యారు. ఈ ఘటనలో 32 ఏళ్ల అబ్దుల్ గఫూరి అనే వ్యక్తిని ప్రధాన నిందితుడిగా గుర్తించిన పోలీసులు, అతనిపై ఫస్ట్‌డిగ్రీ మర్డర్ కేసు నమోదు చేసి, దేశవ్యాప్తంగా అరెస్ట్ వారెంట్ జారీచేశారు. బాధితురాలు,నిందితుడు ఇద్దరికీ ముందునుంచే పరిచయం ఉందని, ఇది ఇంటిమేట్ పార్టనర్ వయలెన్స్(సన్నిహిత భాగస్వామి హింస) కేసుగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈనెల 19వతేదీ రాత్రి హిమాన్షి ఖురానా కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు అందింది. వెంటనే రంగంలోకి దిగిన అధికారులు గాలింపు చర్యలు చేపట్టగా, 20వ తేదీ ఉదయం 6:30 గంటలకు స్ట్రాచన్ అవెన్యూ, వెల్లింగ్టన్ స్ట్రీట్ వెస్ట్ ప్రాంతంలోని ఒక నివాసంలో ఆమె మృతదేహాన్ని కనుగొన్నారు. దీనిని హత్యగా నిర్ధారించిన పోలీసులు, దర్యాప్తును హోమిసైడ్ విభాగానికి అప్పగించారు.

## ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య



**నోయిడా, డిసెంబరు 24:** గ్రేటర్ నోయిడాలో ఓ ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. చదువులో రాణించలేకపోతున్నానంటూ బలవన్మరణానికి పాల్పడ్డాడు. చనిపోవడానికి ముందు సూసైడ్ నోట్ రాశాడు. తాను ఓడిపోయానని, చదువుకోసం ఇంకా డబ్బును వృథా చేయాలనుకోవడం లేదని అందులో పేర్కొన్నాడు. ఈ మేరకు తన తల్లిదండ్రులకు క్షమాపణలు కోరాడు. బీహార్‌కు చెందిన ఆకాష్ దీప్.. ఢిల్లీ టెక్నికల్ క్యాంపస్‌లో బీటెక్ (కంప్యూటర్ సైన్స్) మొదటి సంవత్సరం చదు వుతున్నాడు. అతడు గ్రేటర్ నోయిడాలోని నాలెడ్జ్ పార్క్ ప్రాంతంలో గల ఓ ప్రైవేటు హాస్టల్‌లో ఉం టూ చదువును కొనసాగిస్తున్నాడు. అయితే, ఆకాష్ దీప్ మంగళవారం సాయంత్రం రూమ్‌మేట్ బయ టకు వెళ్లిన సమయంలో తన గదిలో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు.

## జామియా మిలియా వర్సిటీ ప్రొఫెసర్ సస్పెన్షన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** ఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీలో ఒక సెమిస్టర్ పరీక్షా పత్రంలో సామాజిక సమస్యలపై అడిగిన ఒక ప్రశ్న అభ్యంతరకరంగా ఉందన్న ఆరోపణలతో ప్రొఫెసర్ వీరేంద్ర బాలాజీ షహారేను యూనివర్సిటీ యాజమాన్యం సస్పెండ్ చేసింది. ఈ వారం ప్రారంభంలో జరిగిన బీఏ (ఆనర్స్) సోషల్ వర్క్ మొదటి సెమిస్టర్ పరీక్షలో భారతదేశంలో సామాజిక సమస్యలు అనే పేపర్‌లో ఒక ప్రశ్న ఇచ్చారు. అందులో భారతదేశంలో ముస్లిం మైనారిటీలపై జరుగుతున్న అకృత్యాల గురించి తగిన ఉదాహరణలతో చర్చించండి అని 15 మార్కుల ప్రశ్నను అడిగారు. ఈ ప్రశ్నపత్రం ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్ల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఇది ఒక వర్గాన్ని కించపరిచేలా లేదా రాజకీయ ప్రేరేపితంగా ఉందని పలువురు విమర్శించారు.

## ఎయిరిండియా పైలట్‌కు సంజాయిషీ నోటీసులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఐజీఐ)లో ప్రయాణికుడిపై భౌతికదాడికి పాల్పడిన ఘటనను ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ తీవ్రంగా పరిగణించింది. సదరు పైలట్‌కు అధికారికంగా షోకాజ్ నోటీసు జారీచేసింది. తన ప్రవర్తనపై 48 గంటల్లోగా వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. పైలట్ దురుసు ప్రవర్తన సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీసిందని పేర్కొంటూ ఎయిర్ ఇండియాఎక్స్‌ప్రెస్ ఈ నోటీసు ఇచ్చింది. దీనిపై ఆయన ఇచ్చే వివరణ ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయి. ఈ ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపేందుకు ఈవారమే ఒకఎక్స్‌టర్నల్ ఎంక్వైరీ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఎయిర్ లైన్స్ ప్రకటించింది. బాధితుడు అంకిత్ దేవాన్ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఇప్పటికే పైలట్‌పై స్వచ్ఛందంగా గాయపరచడం, అక్రమంగా అడ్డుకోవడం వంటి అభియోగాల కింద ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు.

25-12Pg6exHMNWJQE 10_25-12Pg6exHMNWJQE.qxd 24/Dec/25 11:26 PM Page 1



# గుంటూరు రైల్వే స్టేషన్‌లో స్లీపింగ్ పాడ్స్ సౌకర్యం ఏర్పాటు



గుంటూరు రైల్వే స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన స్లీపింగ్ పాడ్స్‌ను ప్రారంబిస్తున్న అధికారులు

**తార్నాక, డిసెంబర్ 24 ప్రభాతవార్త :** అతితక్కువ ధరలకు ప్రయాణీకులకు ఈ సౌకర్యం దక్షిణ మధ్య రైల్వేలోని గుంటూరు డివిజన్, ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు నాన్‌ఫేర్ ఆదాయాలను పెంచే లక్ష్యంతో గుంటూరు రైల్వే స్టేషన్ ప్రాంగణంలో స్లీపింగ్ పాడ్స్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసింది. స్లీపింగ్ పాడ్స్ సౌకర్యం ప్లాట్‌ఫామ్ నెం. 1, గేట్ నెం. 3 వద్ద ఏర్పాటుచేశారు. ఈ సౌకర్యం ప్రయాణికులకు, కుటుంబాలకు, మహిళా ప్రయాణీకులకు సురక్షితమైన, ఆధునిక, సరసమైన స్వల్పకాలిక వసతి సౌకర్యాన్ని అందిస్తుంది. ప్రస్తుతం ఇటువంటి సౌకర్యం విశాఖపట్నం, చర్లపల్లి రైల్వే స్టేషన్లలో అందుబాటులో ఉంది. ముఖ్యమైన సౌకర్యాలు.......స్లీపింగ్ పాడ్స్ సౌకర్యం 52 సింగిల్ బెడ్‌లు, 12 డబుల్ బెడ్‌లతో మొత్తం 64 పడకల సామర్థ్యాన్ని కలిగి ఉంది. మొత్తం 64 బెడ్‌లలో, కుటుంబాలు మరియు మహిళలకు బెడ్‌లు కేటాయించబడ్డాయి. వాటిలో 10 డబుల్ బెడ్‌లు, 12 సింగిల్ బెడ్‌లు ఉన్నాయి. ఈ సౌకర్యం ప్రయాణీకులకు అనుకూలమైన అనేక సౌకర్యాలతో కూడి ఉంది. ఇందులో ఉచిత వైఫై సౌకర్యం, వేడి నీటి సరఫరా, స్నాక్స్ బార్, ట్రావెల్ డెస్క్, విశాలమైన మరియు పరిశుభ్రమైన నిద్ర ప్రాంతాలు, శుభ్రమైన టాయిలెట్ సౌకర్యాలు, వస్తువులను సురక్షితంగా నిల్వ చేయడానికి లాకర్ సౌకర్యం ఏర్పాటుచేశారు. దీనికి అతితక్కువ ధరలతో టారిఫ్ నిర్ణయించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ప్రయాణీకులకు అనుకూలమైన స్నేహపూరకమైన చొరవకు ప్రయాణ సమయంలో సౌకర్యవంతమైన బసను అందించినందుకు గుంటూరు డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ సుధేష్ణ సేన్ గుంటూరు డివిజన్ బృందానికి అభినందనలు తెలిపారు. నాన్‌ఫేర్ ఆదాయాన్ని సృష్టించడం కోసం చర్యలు తీసుకున్నందుకు ఆయన డివిజన్ ను అభినందించారు. ఈ చొరవ ప్రారంభం ఆధునిక మౌలిక సదుపాయాల ద్వారా ప్రయాణీకుల సౌలభ్యాన్ని పెంపొందించడానికి దక్షిణ మధ్య రైల్వే చేపట్టిన నిరంతర ప్రయత్నాలను ప్రతిబింబిస్తూ అదే సమయంలో ప్రధాన రైల్వే కార్యకలాపాలకు మించి ఆదాయాన్ని సృష్టిస్తుందన్నారు.

# వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం పట్ల అవగాహన కలిగి ఉండాలి

## - పౌరసరఫరాల శాఖ ఎండి ఢిల్లీరావు




వినియోగదారులకు అవగాహనా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఢిల్లీరావు తదితరులు

**విజయవాడ (గన్నవరం), డిసెంబర్ 24, ప్రభాతవార్త :** వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పౌరసరఫరాలశాఖ యండి ఢిల్లీరావు సూచించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్బంగా రాష్ట్రస్థాయి వేడుకలను బుధవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఢిల్లీరావు మాట్లాడుతూ వినియోగదారుల్లో ప్రశ్నించేతత్వం పెరగాలని, వినియోగదారులకు నష్టం కలిగితే వెంటనే వినియోగదారులకోరు ట్లో ఫిర్యాదు చేయాలన్నారు. గతంలో వస్తువు కొన్న చోట కేసు పెట్టాల్సి ఉండేదని, ప్రస్తుత చట్టం ప్రకారం వినియోగదారులు నివసించే చోట ఇంటివద్ద నుండే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చని, కేసు విచారణకు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా హాజరుఅయ్యే అవకాశం ఉందన్నారు. బిస్‌కేర్ యాప్‌ద్వారా హాల్‌మార్క్, క్వాలిటీ కంట్రోల్ వంటి అంశాలపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు. ఈ-జాగృతి యాప్‌ద్వారా కేసు స్థితిని తెలుసుకునే అవకాశం ఉందని ఢిల్లీరావు తెలిపారు. నూతన చట్టం ప్రకారం నష్టపరిహారం ఎంతైనా అగడవచ్చని కానీవస్తువు కొనుగోలు కోసం చెల్లించిన విలువ రూ.50లక్షలలోపు ఉండాలన్నారు. వ్యక్తిగత అవసరాల కోసం వస్తువులు కొనుగోలు చేసేవారు మాత్రమే వినియోగదారుల చట్టం పరిధిలోకి వస్తారని, వ్యాపార లావాదేవీల కోసం వస్తువులు కొనుగోలు చేసేవారు ఈచట్టం పరిధిలోకి రారని వివరించారు. పౌరసరఫరాలసంస్థ సంచాలకులు ఆర్.గోవిందరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బంగారు దుకాణాల్లో ఒక మిల్లీగ్రామ్ స్కేల్ ఖచ్చితత్వాన్ని అమలు చేయటం గొప్ప విజయంగా అభివర్ణించారు. దీన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాకలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ సమాజంలో ఏవృత్తిలో ఉన్నవారైనా ప్రతి ఒక్కరూ వినియోగదారులేనన్నారు. ఇంటర్నెట్ వినియోగం పెరగటం, స్మార్ట్‌ఫోన్‌ని విరివిగా వాడటం వల్ల సమాజంలో సైబర్‌మోసాలు పెరుగుతున్నాయని, ప్రతిఒక్కరూ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈసందర్బంగా వినియోగదారుల హక్కులపై అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో బిస్ డైరెక్టర్ ప్రేమ్ సజానీ, లీగల్‌మెట్రాలజీ జాయింట్ కంట్రోలర్ కృష్ణచైతన్య, జేసి ఎస్.ఇలక్కియ, పౌరసరఫరాలశాఖ అదనపు సంచాలకులు కె.రంగకుమారి, డిఈఓ చంద్రకళ, పౌరసరఫరాలశాఖ జిల్లాఅధికారి ఏ.పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# అటల్, మోడీ సుపరిపాలన యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన: బిజెపి ఎపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్



విజయవాడ, డిసెంబర్ 24, ప్రభాతవార్తప్రతినిధి: అటల్ మోదీ సుపరిపాలన యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి జిల్లాలో వాజ్‌పేయి విగ్రహాలను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. నేటి తరానికి వాజ్‌పేయి విలువలు ఆదర్శమని అన్నారు. వాజ్‌పేయి గొప్పతనం తెలుసుకుని అందరూ ఆశ్చర్యవ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సుపరిపాలన యాత్ర గురించి సీఎం చంద్రబాబుకు చెప్పిన వెంటనే ఆనందం వెలిబుచ్చారని తెలిపారు. ఈ యాత్రకు కూటమిపరంగా , ప్రభుత్వపరంగా సహకారం అందించారని చెప్పారు. ఈ యత్రలు, సభల్లో కూటమి పార్టీల నేతలను భాగస్వామ్యం చేశారన్నారు. అటల్, చంద్రబాబులకు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. సైబరాబాద్, శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లకు నాడు వాజ్‌పేయి సహకారం అందించారని గుర్తుచేశారు. సుపరిపాలన యాత్రలో బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారన్నారు. వాజ్‌పేయి ఈ దేశానికి చేసిన సేవకు, త్యాగాలను గురించి అందరూ ముక్త కంఠంతో కీర్తిస్తున్నారని తెలిపారు. ఈనెల 25న వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా అమరావతిలో స్మృతి వనం, విగ్రహాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొంటారని తెలిపారు. ధర్మవరం నుంచి అమరావతి వరకు తమ యాత్రకు ప్రజలు నుంచి విశేష ఆదరణ లభించిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం, గ్రామాలకు రోడ్లు, ఐటీ, టెలికం, పొలిటికల్ కనెక్టివిటీలకు ఆద్యులు వాజ్‌పేయి అని కొనియాడారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా అనే తేడా లేకుండా ప్రజలు నుంచి వస్తున్న స్పందన అపూర్వమన్నారు. నేటి యువతరం, భవిష్యత్తుతరాలు వాజ్‌పేయి గొప్పతనం తెలుసుకోవాలని సూచించారు. తాము ఏర్పాటు చేసిన విగ్రహాలు, యాత్ర ద్వారా వాజ్‌పేయి నుంచి చాలా మంది స్ఫూర్తి పొందుతున్నారన్నారు.

# విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రి క్యాంటిన్‌లో ఆహార పదార్థాలపై ఎలుకల దాడి



విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో ఎలుకలు

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతి నిధి:** విజయవాడలో ఇటీవల కొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకలి రాజ్యం క్యాంటీన్‌లో విచిత్ర సంఘటన చోటుచేసుకుంది. ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న ప్రైవేటు హోటల్లో ఎలుకలు నూడిల్స్ తింటూ కనిపించాయి. ఈ దృశ్యాలను అక్కడ చదువుకుంటున్న ఓ పీజీ విద్యార్థి తన మొబైల్ లో రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. ఇప్పుడు ఆ వీడియో కొన్ని గంటల్లోనే విపరీతంగా వైరల్ అయింది. డ్వాక్రా మహిళల కోటాలో టిఫిన్, భోజనం సరఫరా చేయడానికి విజయవాడ కొత్త గవర్నమెంట్ ఆసుపత్రి ప్రాంగణంలో "ఆకలి రాజ్యం" పేరుతో హోటల్ ని ప్రారంభించారు. అక్కడ కేవలం టిఫిన్ భోజనం సరఫరా చేయడానికి మాత్రమే అనుమతి ఉంది. కానీ నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘించి ఫాస్ట్ ఫుడ్ , పిజ్జా నూడిల్స్ కూడా అందుబాటులో ఉంచారు. అయితే అక్కడ ఉన్న సిబ్బంది నిరక్ష్యంతో ఉడికించిన నూడిల్స్ ను పక్కన ఉంచి.. కనీస శుభ్రత పాటించడం లేదు. ఈ క్రమంలో క్యాంటీన్ లోపల ఉన్న ఎలుకలు వాటిని తినడం ప్రారంభించాయి. అక్కడికి వచ్చిన ఓ పీజీ విద్యార్థి ఆసుపత్రి క్యాంటీన్లో నూడిల్స్ తింటున్న ఎలుకల వీడియో తీసి వైరల్ చేశాడు.

# ఇనుమూరులో మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన అధికారులపై చర్యలు తీసుకోండి : సిపిఎం శ్రీనివాసరావు

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏలూరు జిల్లా ఇనుమూరులో గిరిజనులు వేసిన మొక్కజొన్న పంటను ధ్వంసం చేసి అడ్డొచ్చిన గిరిజనులపై, గిరిజన మహిళలపై దాడికి పాల్పడిన పోలీసు, రెవెన్యూ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తక్షణం ఈ విషయంలో పోలీసు జోక్యాన్ని ఆపాలని డిజిపికి ఆయన విజ్ఞప్తి చేశారు. పోలీసులు ఆ గ్రామాన్ని చుట్టిముట్టి భయోత్పాత వాతావరణాన్ని సృష్టిస్తున్నారని, వారిని ఉపసంహరించి పేద గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్.. రెవెన్యూ అధికారుల జోక్యాన్ని ఆపాలన్నారు. గిరిజనేతర భూస్వాములకు అనుకూలంగా పోలీసులు, మండల రెవెన్యూ అధికారులు దౌర్జన్యంగా పంటను ధ్వంసం చేయడం దుర్మార్గమని తెలిపారు. గిరిజన మహిళలపై మగ పోలీసులే దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను గిరిజనులు తమ పూర్వీకుల నుంచి చదును చేసి సాగు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. అసైన్‌మెంట్ చేయాలని అధికారులకు దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ ప్రభుత్వం నుండి స్పందన లేదని తెలిపారు. ఈ సమస్యపై ఇప్పటికే హైకోర్టులో కేసు నమోదై ఉన్నప్పటికీ పోలీసులు భూస్వాముల పక్షం వహించడం కోర్టు ధిక్కరణే అవుతుందని పేర్కొన్నారు. 1/70 చట్టం అమల్లో ఉన్న ఏజెన్సీలో ఈ రకంగా పోలీసు, అధికార యంత్రాంగం వ్యవహరించడం, గిరిజనులపై చట్టవిరుద్ధంగా దాడికి దిగడాన్ని ప్రజలు, ప్రజాతంత్ర వాదులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యా ప్రమాణాలు మెరుగుకు 'మన బడి మన బాధ్యత'



**విజయవాడ, డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** పాఠశాల విద్యా ప్రమాణాలు మెరుగుకు గుంటూరు జిల్లా యంత్రాంగం వినూత్న కార్యక్రమం ప్రారంభించింది. ముఖ్యంగా తొమ్మిది, పదవ తరగతి విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి, ఉన్నత విద్యా, ఉద్యోగ అవకాశాలు పట్ల అవగాహన కల్పించడం తద్వారా పది పరీక్షలలో శత శాతం ఫలితాలు సాధించడం లక్ష్యంగా "మన బడి మన బాధ్యత" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ మేరకు జిల్లాలో గల 185 ఉన్నత పాఠశాలలకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి ఆయా పాఠశాలల పర్యవేక్షణ చేయుటకు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఉత్తర్వులు జారీ చేశారు. తొమ్మిది, పది విద్యార్థుల్లో మానసిక ఆందోళన తగ్గించడం, చదువు పట్ల ఏకాగ్రత కలిగించడం, విద్యార్థులు ఏ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారో గుర్తించి వాటిలో మంచి తర్ఫీదు ఇవ్వడం, అందులో ఉన్న భయం పోగొట్టడం, అదే సబ్జెక్టులో ఉన్నత విద్య అభ్యసించి అందులో నిపుణులుగా తయారు అయ్యే విధంగా మలచడం వంటి అంశాలు పట్ల దృష్టి సారించారు. విద్యార్థులకు ప్రత్యేక అధికారులు మార్గదర్శిగా, కౌన్సిలింగ్ అందించడం చేస్తారు. వివిధ రంగాల్లో విజయాలు సాధించిన వ్యక్తుల జీవిత చరిత్రలు తెలియజేస్తూ ప్రేరణ కలిగించడం జరుగుతుంది. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ విద్యార్థులు సరైన అవగాహన లేక అనేక అవకాశాలు చేజార్చుకుంటున్నా రన్నారు. విద్యార్థులకు మంచి మార్గదర్శకత్వం, సూచనలు, సలహాలు, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు అందించడం వలన భవిష్యత్తుకు గట్టి పునాది పడుతుందన్నారు. అందుకే "మన బడి మన బాధ్యత" కార్యక్రమాన్ని అమలు చేస్తూ జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులు.

# అటవీశాఖ భూములకు రెవెన్యూ పట్టాలు

## పెన్సింగ్ తొలగించి నిమ్మ, మామిడి చెట్లు నాటారంటూ అటవీశాఖకు ఫిర్యాదు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మండలంలోని సింహాచల కండ్రిగలో ఎంతో కాలంగా రగులుతున్న అటవీభూముల వివాదం రోజు రోజుకు ముదురుతుంది. ఈ వివాదాలకు సంబంధించి కోర్టులో స్టేటస్‌కో అమలులో ఉంది. వివాదాస్పదమైన భూముల్లో ప్రవేశించి అటవీశాఖ అస్తులను ధ్వంసం చేసినారంటూ అటవీశాఖ సెక్షన్ అధికారి గిరిశం ఫిర్యాదు మేరకు శ్రీకాళహస్తి రూరల్ పోలీసులు 27మందిపై కేసులు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ వెంకటేశ్ బుధవారం వివరించారు. శ్రీకాళహస్తి అటవీశాఖ పరిధిలో సింహాచల కండ్రిగ గ్రామానికి సమీపంలో అటవీ భూములున్నాయి. ఈ భూములకు గతంలో రెవెన్యూ శాఖ రైతులకు పట్టాలుజారి చేసారు. అయితే ఈ భూములకు సంబంధించి అటవీశాఖ పేచీ పెట్టింది. దాంతో ఈ సమస్య కోర్టుకు వెళ్ళింది. పలు పరిశీలనల తరువాత ఈ భూములు అటవీశాఖకు చెందినవే అంటూ కోర్టు తీర్పు చెప్పింది. ఈ భూముల్లో చెట్లను నాటటానికి నిధులు మంజూరు చేసింది. ఈ పనులకు వెళ్ళినపుడు ఆర్నేల్ల క్రితం పట్టాలు పొందిన వారు అడ్డుకున్నారు. దాంతో ఈ సమస్య రాజకీయంగా మారింది.. మండలంలోని సింహాచల కండ్రిగ గ్రామంలో అటవీశాఖకు చెందిన భూములున్నాయి. ఇక్కడి అటవీభూములకు గతంలో పని చేసిన రెవెన్యూ అధికారులు కొందరు రైతులకు పట్టాలు ఇచ్చారు. దాంతో గ్రామస్తులు అటవీశాఖకు మధ్య పోరు ప్రారంభం అయ్యింది. ఈ పోరు శాంతి భద్రతల సమస్యగా మారింది. ఈ సమస్యకు సంబంధించి ఒక దశలో స్థానిక నాయకుడు ఒకరు కల్పించుకున్నారనే విమర్శలు చోటు చేసుకున్నాయి. సింహాచల కండ్రిగకు సంబంధించి అటవీభూములకు సంబందించి గ్రామస్తుల మధ్య వివాదం చోటు చేసుకోగా సమస్యను పెంచకుండా శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వరన్‌ను రప్పించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. వివాదాలకు సంబంధించిన సింహాచలకండ్రిగ వాసులకు, అటవీ ఉన్నత శాఖ అధికారులను రప్పించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్థానికులను ఓదార్చారు. ప్రత్యామ్నాయం భూముల ఇస్తామని నమ్మబలికారు. అయితే గ్రామస్తులకు సమీపంలో ఇస్తామన్న హామీని అమలు చేయటానికి సాధ్యం కాలేదు. రెవెన్యూ శాఖకు అందుబాటులో ఉన్న 6కిలో మీటర్ల దూరంలోని ఆంజనేయ పురం గ్రామానికి సమీపంలో ఇచ్చారు. అయితే బాధితులు అందుకు అంగీకరించక మళ్ళీ కోర్టును ఆశ్రయించారు. దాంతో సమస్య మొదటికి వచ్చింది. కానీ కోర్టులో ఈ భూముల కు సంబంధించి స్టేటస్‌కో ఉన్నా గ్రామస్తులు భూముల్లోకి ప్రవేశించి అటవీశాఖ నాటిన చెట్లను తొలగించి తమ చెట్లను నాటుకొని తమ ఫెన్సింగ్‌ను వేసుకున్నారు. అయితే అటవీశాఖ అధికారులు ఫిర్యాదుతో సరిపెట్టుకున్నారు.

# మోసపూరిత ప్రకటనలపై వినియోగదారులు అప్రమత్తం

## - జిల్లా కన్స్యూమర్ కమిషన్ ఇన్‌ఛార్జి ప్రెసిడెంట్ సలీం



వినియోగదారుల అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కన్స్యూమర్ కమీషన్ ఇన్‌ఛార్జి ప్రెసిడెంట్ సలీం

**చిత్తూరు, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** మోసపూరిత ప్రకటనల పట్ల వినియోగదారులు నిత్యం అప్రమత్తంగా వుండాలని జిల్లా కన్స్యూమర్ కమీషన్ ఇన్‌ఛార్జీ ప్రెసిడెంట్ సలీం పేర్కొన్నారు. చిత్తూరు బిఎస్ కన్నన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జాతీయ వినియోగదారుల రక్షణ చట్టం-2025 సందర్భంగా నిర్వహించిన సమావేశంలో జిల్లా కన్స్యూమర్ కమీషన్ ఇన్‌ఛార్జీ ప్రెసిడెంట్ సలీం పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు, చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి వుండాలన్నారు. వినియోగదారుల సంక్షేమం కోసం వారికి అవగాహన కల్పించడానికి, వారి హక్కులను గుర్తు చేయడం కోసం ప్రతి ఏడాది డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించుకుంటున్నామన్నారు. 2025 సంవత్సరంలో డిజిటల్ న్యాయం ద్వారా సమర్థవంతమైన, వేగవంతమైన తొలగింపు అనే థీమ్‌తో మార్గనిర్ధేశం జారీ చేయడం జరిగిందన్నారు. ప్రతి వస్తువు కొనుగోలుపై బిల్లును కచ్చితంగా పొంది మీకు వున్న అధికారంను పొందాలన్నారు. జిల్లా కమీషన్‌లో రూ.50 లక్షల వరకు ఫిర్యాదు చేయవచ్చునని, రూ.2 కోట్ల వరకు రాష్ట్ర కమీషన్‌కు ఫిర్యాదు చేసి సత్వర న్యాయంపొందవచ్చు నన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 19వ తేదీన కన్నన్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు మీడియంల్లో ఒకొక్క విభాగం నుండి ప్రథమ బహుమతి రూ.5 వేలు, ద్వితీయ బహుమతి రూ.3 వేలు, తృతీయ బహుమతి రూ.2 వేలును అతిధులు అందజేశారు. జిల్లా స్థాయిలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు 12 బహుమతులు, జూనియర్ కళాశాల విద్యార్థులకు 12 బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శంకరన్, సర్వశిక్షాభియన్ పిఓ వెంకటరమణ, లీగల్ మెట్రాలజీ ఇన్స్‌పెక్టర్ రమాదేవి, బిఎస్ ప్రభుత్వ బిఎస్ కన్నన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్‌మౌలా, బిఎస్ కన్నన్ పాఠశాల హెడ్మాస్టర్ కోమల, పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నాగేంద్ర, చిత్తూరు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ నప్పశ్రీనివాస్, డిటిసి ఎఓ చక్రపాణి, చిత్తూరు అర్బన్ తహసిల్దారు కులశేఖర్, రూరల్ తహసిల్దారు కళ్యాణి,

సమగ్ర శిక్ష అసిస్టెంట్ కమ్యూనిటీ మొబైలైజేషన్ ఆఫీసర్ బి.మధుసూధన్‌నాయుడు, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ బి.అరుణ్‌కుమార్, బంగారుపాళ్యం, యాదమరి, పులిచెర్ల, ఐరాల, జిడినెల్లూరు, నగరి కన్స్యూమర్ వాలంటీర్ అర్గనైజేషన్ సభ్యులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి.సింధు రాహుకేతుదోష నివారణ పూజలు



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 24 ప్రభాతవార్త** జాతీయ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి.సింధూ కుటుంబసభ్యులతో శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలను జరిపించుకున్నారు. పివి సింధూ గతంలో కకూడా పలుమార్లు శ్రీకాళహస్తీశ్వరుని సేవలో పాల్గొన్నారు. బుధవారం సింధూ కుటుంబసభ్యులతో రాగా ఆమెకు దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో వేదపండితులతో ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ స్వాగతం పలికారు. ఏర్పాట్లను ప్రొటోకాల్ ఎఇఓ మోహన్, ఎపిఆర్ఓ రవిలు స్వాగతం పలికారు. ఆమె ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణపూజలు జరిపించుకోవాలని

కోరగా అలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, ఎపిఆర్ఓ రవి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ వెంకటస్వామి సహస్రలింగేశ్వరాలయం వద్ద వేదపండితులతో ఏర్పాటు చేసారు. పూజల అనంతరం ఆమెకు అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. తరువాత మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలుఅందించారు. స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.

**చైర్మెన్‌చే సన్మానం:** భారతదేశంలో క్రీడల ప్రాధాన్యత మహిళల కు అవకాశాలకు హద్దులేదని నిరూపించిన పివి సింధూ కుటుంబసభ్యులతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి రాగా ఆమెకు సాదర స్వాగతాలు ఏర్పాటు చేయటమే

కాకుండా శ్రీకాళహస్తి ప్రాధాన్యతను వివరిస్తూ ఆమెను దుశ్శాలువతో సత్కరించారు.

# విజయవాడ- గూడూరు మధ్య నాలుగో రైల్వేలైన్ నిర్మాణం!

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి డీపీఆర్ సిద్ధమవుతుంది. దీని వలన ప్రయాణం కుడా సులభతరం అవుతుంది. గూడ్స్ రవాణాలో విజయవాడ డివిజన్ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ప్యాసింజర్ రైళ్లతో కలిపి రోజుకు సగటున 170 వరకు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. రద్దీని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికే విజయవాడ నుంచి గూడూరు మధ్య రూ.6,238 కోట్లతో 280 కి.మీ. మూడో రైల్వేలైను నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇందులో 260 కి.మీ. పూర్తయ్యింది. త్వరలోనే వినియోగంలోకి వచ్చే అవకాశం ఉంది. తీరం వెంబడి సరకు రవాణాను మరింతగా పెంచడం కోసం ఇప్పటికే కేంద్రం పారిశ్రామిక కారిడార్లకు రూపకల్పన చేసింది. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని నాలుగో రైల్వేలైను నిర్మాణానికి సెమీ హైస్పీడ్ ప్రాజెక్టులో భాగంగా రైల్వేశాఖ డీపీఆర్‌ను సిద్ధం చేస్తోంది. రానున్న బడ్జెట్‌లో కేంద్రం దీనికి నిధులు కేటాయించే అవకాశం ఉంది. వందేభారత్ వంటి హైస్పీడ్ రైళ్లు కూడా పెరగనున్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని విజయవాడ నుంచి గూడూరు మధ్య మూడో లైన్ వెంబడి 293 కి.మీ. మేర కొత్తగా నాలుగో లైన్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. మూడు, నాలుగు లైన్ల నిర్మాణం పూర్తయితే విజయవాడగూడూరు మధ్య ప్రయాణ సమయం మరింతగా తగ్గుతుంది. గూడ్స్ రైళ్లు సాఫీగా వెళ్లే అవకాశం కూడా ఉంది. హైస్పీడ్ రైళ్లు గంటకు 200 కి.మీ. వేగంతో పరుగులు తీయనున్నాయి. ప్రస్తుతం మూడోలైను పక్కనే నాలుగో లై ను అవసరాలకు అనుగుణంగా వంతెనలను, ఆర్వోబీలను నిర్మిస్తున్నారు. దీంతో నాలుగోలైన్ పూర్తిగా కార్యరూపం దాల్చితే ట్రాక్ పనులు వేగంగా జరిగే అవకాశం ఉంటుంది. తీరం వెంబడి సరకు రవాణాను మరింతగా పెంచడం కోసం ఇప్పటికే కేంద్రం పారిశ్రామిక కారిడార్లకు రూపకల్పన చేసింది. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని నాలుగో రైల్వేలైను నిర్మాణానికి సెమీ హైస్పీడ్ ప్రాజెక్టులో భాగంగా రైల్వేశాఖ డీపీఆర్‌ను సిద్ధం చేస్తోంది. రానున్న బడ్జెట్‌లో కేంద్రం దీనికి నిధులు కేటాయించే అవకాశం ఉంది. వందేభారత్ వంటి హైస్పీడ్ రైళ్లు కూడా పెరగనున్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని విజయవాడ నుంచి గూడూరు మధ్య మూడో లైన్ వెంబడి 293 కి.మీ. మేర కొత్తగా నాలుగో లైన్ ఏర్పాటుకు సన్నాహాలు.

# వాయులింగేశ్వరుని సేవలో సుప్రీం కోర్టు జడ్జి

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 24 ప్రభాతవార్త** సుప్రీం కోర్టు జడ్జి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా కుటుంబసభ్యులతో కలసి బుధవారం వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ప్రోటోకాల్ మేరకు దక్షిణ గోపురం వద్ద ఆలయ ప్రోటోకాల్ ఎఇఓ మోహన్, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో వేదమంత్రాలతో ఘనస్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఇఓ టి.బాపిరెడ్డి వారికి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించగా వేదపండితులతో వేదమంత్రాలతో ఆశీర్వదించారు.



# సిఎం సహాయనిధి పేదలకు వరంలాంటిది : మంత్రి నారాయణ

**నెల్లూరు కార్పోరేషన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త :** సిఎం సహయనిధి పేదలకు ఒక వరంలాంటిదని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాకటర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఈ సందర్బంగా కార్పోరేషన్ కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి నారాయణ పంపిణీ చేశారు. 29మందికి 22,42,308రుపాయల చెక్కులు అందజేశారు. సిఎంఆర్ఎఫ్ మంజూరుకు సహకరించిన మంత్రి నారాయణకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం చంద్రబాబు పదికాలాలుపాటు ముఖ్యమంత్రిగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ సిఎం సహాయనిధి పేదల పాలిట సంజీవనిల మారిందన్నారు. పేదల ప్రాణరక్షణకు సిఎం రిలీఫ్‌ఫండ్ అండగా నిలుస్తోందన్నారు. అనారోగ్యంతో బాదపడుతున్న పేదల ప్రణాలకు భరోసా కల్పిస్తోందన్నారు. దరఖాస్తు చేసుకొన్న వారందరికి సిఎం సిఎం సహాయనిధి మంజూరు చేస్తున్నారని తెలిపారు. సిటీ నియోజకవర్గంలో ఏడాదిలో 292మందికి 3కోట్ల2లక్షల 12వేల 700రుపాయల చెక్కులు అందచేస్తామని పేదల సంక్షేమానికి సిఎం చంద్రబాబు నాయుడు గారు అత్యధిక ప్రాదాన్యత ఇస్తున్నారన్నారు. మాటమీద నిలబడే ప్రభుత్వం మాదని ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. ఈకార్యక్రమంలో కమీషనర్ నందన్, రాష్టట వక్ఫ్‌బోర్డ్ ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్, ఇన్‌చార్జ్ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, రాష్ట్ర వేర్‌హౌస్ కార్పోరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాస్, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జడ్పిటిసి విజేతారెడ్డి, నగరపార్టీ అధ్యక్షులు మామిడాల మధు, కార్పోరేటర్లు, డివిజన్ ముఖ్య నేతలుపాల్గొన్నారు.

# కిట్స్‌లో ముగిసిన ఐఓటి హ్యాక్ థాన్

వట్టిచెరుకూరు రూరల్, డిసెంబర్ 24, ప్రభాతవార్త: మండలంలోని వింజనంపాడు గ్రామ పరిధిలో ఉన్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోఈ నెల 22 నుండి 24వ తేదీ వరకు ఐఓటిపై జరిగిన హ్యాక్ థాన్ మేక్సిల్డ్ మాస్టర్ ట్రైనర్ మిస్టర్ కె.



రేవంత్ ఆధ్వర్యంలో రెండవ సంవత్సరం ఐటి ఇంజనీరింగ్ విద్యార్థులకు నిర్వహిస్తున్న కార్యక్రమం బుధవారంతో ముగిసిందని కళాశాల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఫౌండర్ ఆఫ్ బిట్ అలర్ట్ సీఈవో మిస్టర్ అజయ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో 27 బృందాలు పాల్గొనగా అందులో ఐదు బెస్ట్ థీమ్స్ గా ఎంపిక చేశారు.అత్యుత్తమ ప్రతిభ చూపిన బృందానికి రూ.12వేలు నగదు బహుమతి అందించారు. అందులో మొదటి బహుమతి గ్యాస్ పొజిషనింగ్ సిస్టంకు, రెండవ బహుమతి పబ్లిక్ ట్యాంకర్ మానిటరింగ్ కు, మూడవ ప్రైస్ హోమ్ ఎనర్జీ ట్రాకర్, నాలుగో ప్రైస్ ప్రెషర్ కుక్కర్కు మరియు ఐదోవ బహుమతి స్మార్ట్ ఫార్మింగ్ కు అందించడం జరిగినది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ కళాశాలలో బలమైన ఇన్నోవేషన్ ఎకోసిస్టం ఉన్నదన్నారు. ప్రతి విద్యార్థికి కొత్త ఆలోచన చేయడానికి, ప్రయోగాలు చేపట్టడానికి, సృజనాత్మకతను అభివృద్ధి చేయడానికి పూర్తిస్థాయిలో ప్రోత్సాహం అందిస్తున్నాట్లు వివరించారు. కళాశాల సెక్రటరీ కోయ శేఖర్ మాట్లాడుతూ ఇన్నోవేషన్స్ ఈ తరానికి అత్యంత శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.బాబు మాట్లాడుతూ ఈ కాలంలో కొత్త ఆలోచనలు మాత్రమే భవిష్యత్తును నిర్మించగలరని చెప్పారు. డైరెక్టర్ డాక్టర్ హరిబాబు మాట్లాడుతూ ఒక చిన్న ఆలోచన పెద్ద మార్పుకు ఆరంభమని తెలియజేశారు. ఈ సందర్భంగా బహుమతులు గెలుచుకున్న విద్యార్థినీ విద్యార్థులకు కళాశాల యాజమాన్యం, ఐటి హెచ్ఓడి ఎంఎస్ఎస్ సాయి, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

# రెండు గ్రామాల్లో పొలంపిలుస్తోంది

వట్టిచెరుకూరు రూరల్, (ప్రత్తిపాడు), డిసెంబర్ 24, ప్రభాతవార్త: మండలంలోని యనమదల, తిమ్మాపురం గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి షేక్. సుగుణ బేగం శనగ మరియు మొక్కజొన్న పంటలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ..శనగ పంటలో ఎండు తెగులు ఆశించిన మొక్కలు ఒక్కసారిగా కాడలతోపాటు ముడుచుకుపోయి చనిపోతాయన్నారు. వేరు మరియు కాండాన్ని చీలిచి చూసినపుడు గోధుమ లేదా నలుపు రంగులో చార కనిపిస్తుందని తెలిపారు. ఈ తెగులును కలుగజేయు శిలీంద్రము విత్తనము మరియు మట్టి ద్వారా వ్యాపిస్తుందని పేర్కొన్నారు. ఎండుతెగులు ఉధృతి ఎక్కువగా ఉన్న ప్రాంతంలో 2 గ్రా.ట్రైకోడెర్మా విరిడిని 900 గ్రా.ల పశువుల ఎరువును మరియు 10గ్రా.వేప పిండితో కలిపి వాడాలని సూచించారు. మొక్కజొన్నలో కాండం తొలుచు పురుగు గమనించినచో ట్రైకోగ్రామా కిలోనిస్ పరన్నా జీవి గుడ్లని ఎకరాకు 23ట్రైకోకార్డ్స్ రూపంలో రెండు విడతలుగా 12 మరియు 22రోజుల పైరు దశలలో విడుదల చేయడం,మోనోక్రోటో ఫాస్ 36ఎస్.యల్ ఎకరాకు 320 మి.లి లేదా క్లోరంట్రినిలిప్రోల్ (క్రోరాజెన్) ఎకరాకు 60 మి.లీ 200 లీటర్ నీటిని కలిపి పైరు మొలకేతినా 1012 రోజులకు పిచికారీ చేయాలన్నారు. అదేవిధంగా పంట అవశేషాలు యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. ఈ పంటల అవశేషాలు భూసారా పరిరక్షణాకు, సుస్థిర వ్యవసాయానికి, సేంద్రియ వ్యవసాయానికి బాగా ఉపయోగపడతాయని, అనేక ఉపయోగాలున్న పంట అవశేషాలను రైతులు కలిచివేయకుండా వివిధ పద్ధతుల ద్వారా



సద్వినియోగం చేసుకోవటం వలన వాతావరణ కాలుష్యాన్ని తగ్గించటంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, భూసారాన్ని పెంపొందిచుకోవచ్చు అని తెలియచేశారు. నల్లబర్లి పొగాకు పంటకు బదులు ప్రత్యామ్నయ పంటలైన శనగ, మొక్కజొన్న మరియు జొన్నసాగు చేసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వం జివో నెం 740 ప్రకారం నల్లబర్లి పొగాకు సాగు నిషేదించిం దని దీనికి రైతులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో విహెచ్ఏ.కె.చిన్నిరాజా, యంపిఈఓ. కె.నాగరాజు, ఏఈఓ. వై.నీలంబరం, రైతులు, పాల్గొన్నారు.

# రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా సంఘాన్ని బలోపేతం చేద్దాం : కేశన శంకరరావు

తాడేపల్లి,డిసెంబరు 24,ప్రభాతవార్త : గ్రామ గ్రామాన-వాడ వాడలా బిసి జెండాలు ఎగిరేలా,సంఘ నిర్మాణ పటిష్టతకు-సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ,రాజ్యాధికారమే



అంతిమ లక్ష్యంగా సంఘాన్ని బలోపేతం చేద్దామంటూ ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు అన్నారు. బుధవారం మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో బాలాజీ జిల్లా సంఘం పునర్నిర్మాణంలో భాగంగా పలువురికి జిల్లా,రాష్ట్రస్థాయి పదవులు కేటాయిస్తూ నియామక పత్రాలను సమర్పించి,ఆ మేరకు బిసి సమాజానికి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సంఘ నిర్మాణం పటిష్టంగా ఉందని,బాలాజీ జిల్లాల్లో కూడా అన్ని నియోజకవర్గాలు, మండలాలతోపాటు గ్రామాన బిసి జెండాలు ఎగిరేలా,ప్రతి బిసి గుండెకు సంఘం ఎజెండాను చేర్చేలా కృషి చేయాలన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతికుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రాల్లో ఉంది డబుల్ ఇంజన్ సర్కారులే నని,పైగా కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ఎంతో కీలకమైన వేళ,సుప్రీంకోర్టు 50శాతం పరిమితిని అధిగమించేలా పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేయించి,పెండింగ్ బిసి రిజర్వేషన్లను రాజ్యాంగం షెడ్యూల్ 9లో చేర్పించి,చట్టంతో మోదీ-బాబుల కీర్తి ప్రతిష్టలు ఆచంద్రార్కం నిలిచిపోయేలా సామాజిక న్యాయం చేయాలన్నారు.రాష్ట్ర యువజన అధ్యక్షులు పోరెడ్డి మహేష్ మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానం మేరకు రాష్ట్ర ప్రభుత్వం బిసి రక్షణ చట్టంతోపాటు,50సంవత్సరాలు నిండిన అన్ని బిసి కులాల వారందరికీ సామాజిక పెన్షన్లు కేటాయించాలన్నారు.రాష్ట్ర అధికార ప్రతినిధిగా కల్యాణి నాగరాజు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మొబ్బినేని రఘుపతి,రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఆర్కే యాదవ్,కార్యవర్గ సభ్యునిగా సోమశేఖర్ ఆచారి,బాలాజీ జిల్లా అధ్యక్షునిగా కంభం లోకయ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా మధు మార్గాలు తదితరులు రాష్ట్ర నాయకులు చేతుల మీదుగా నియామక పత్రాలను స్వీకరించారు.కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరామ్ బాబాజీ,రాష్ట్ర నాయకులు కేశన కోటేశ్వరరావు,పలువురు బిసి నాయకులు పాల్గొని ప్రసంగించారు.

## 30 న పెదనందిపాడులో జరిగే బాలోత్సవాలను జయప్రదం చేయండి

పెదనందిపాడు డిసెంబర్ 24 (ప్రభాతవార్త): పెదనందిపాడు తెళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం,జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డిసెంబరు 30 న పెదనందిపాడు పి ఎ ఎస్ కళాశాల ఆవరణలో జరిగే బాలోత్సవాలను జయప్రదం చేయాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు , బాలోత్సవాల గౌరవ అధ్యక్షులు కె. ఎస్.లక్ష్మణరావు కోరారు. బాలోత్సవాల నిర్వహణ కమిటీ సమావేశం బుధవారం తెళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం లో విజ్ఞాన కేంద్రం కన్వీనర్, బాలోత్సవాల కో కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. తొలుత బాలోత్సవాల పోస్టరు ను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో లక్ష్మణరావు పాల్గొని మాట్లాడుతూ డిశంబరు 30 న పెదనందిపాడు లోని పి.ఎ.ఎస్.కళాశాలలో పెదనందిపాడు, కాకుమాను మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్ధిని విద్యార్థులకు 18 రకాల ఈవెంట్స్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.బాలోత్సవాల లో 500 లకు పైగా విద్యార్థినీ విధ్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తారని ,ప్రజలు చూసేందుకు ఉత్సాహభరితంగా ఉంటాయని అన్నారు. మొదటిసారిగా పెదనందిపాడు లో నిర్వహిస్తున్న బాలోత్సవాల ను ప్రజానీకం చూసి పిల్లలను ప్రోత్సాహించాలని కోరారు.విజయవాడ, మంగళగిరి, తాడేపల్లి విజ్ఞాన కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలోత్సవాల లో వేలాదిమంది పిల్లలు పాల్గొంటున్నారని అన్నారు.ఈ బాలోత్సవాల ద్వారా పిల్లలను దురలవాట్లకుదూరంగాఉంచవచ్చునని, వారినిచెడు నుండి మంచి వైపు మరల్చవచ్చని అన్నారు.బాలోత్సవాల చైర్మన్ దాసరి శేషగిరిరావు మాట్లాడుతూ, లక్ష్మణరావుకృషి మరువలేనిదని, పిల్లలలో సృజనాత్మకతను బయటకు తీసేందుకు రాష్ట్రం లో విశేష కృషి చేస్తున్నారని అన్నారు.గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు మాట్లాడుతూ,బాలోత్సవాల ను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని కోరారు. పెదనందిపాడు లో మంచి పనికి తోడ్పాటు అందించే పెద్దలు ఉండటం ఎంతో సంతోషదాయకమని అన్నారు.విజ్ఞాన కేంద్రం నిర్మాణం, నిర్వహణ లోనూ నాట్స్ ద్వారా సహాయ సహకారాలు అందించడంలో స్థానిక పెద్దల సహకారం మరువలేనిదని అన్నారు.విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పేదలకు ఉపయోగపడే పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.కుట్టు శిక్షణ 5 వ బ్యాచ్ నడుస్తుందని, విద్యార్థులకు వేసవి శిక్షణ, సెమినార్ లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో బాలోత్సవాల గౌరవాధ్యక్షులు ముద్దన రాఘవయ్య, డాక్టర్ గుర్రం వీరరాఘవయ్య, కన్వీనర్ మక్కెన జవహర్ రాణి, కార్య దర్శులు గేరా మోహనరావు,జంపని రామారావు,ఎస్.సుభాని సాహెబ్ లు మాట్లాడారు. సమావేశంలో ముద్దన వెంకటేశ్వర్లు, కొర్రపాటి లక్ష్మి ,ఫణిదపు భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# బందోబస్తు ఏర్పాటన్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ



గుంటూరు క్రైమ్,డిసెంబర్2,ప్రభాతవార్త : భారత మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజపేయి విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించి పరియవేక్షించారు.అమరావతి తుళ్లూరు మండలం వెంకటాయపాలెం పంచాయతీ పరిధిలోని(ని4ళివి4) రోడ్డు జంక్షన్ వద్ద నేడు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఆవిష్కరణకు ప్రముఖులు రాజకీయ నాయకులు,వీఐపీలు, వివిఐపీలు,ప్రజలు భారీ సంఖ్యలో హాజరుకానున్న సందర్భంగా క్షేత్రస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వకుల్ జిందాల్5తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ తదితర రాజకీయ నాయకులు వచ్చే రహదారి వైపు భద్రతను పటిష్టం చేశారు. ముందస్తుగా ఎస్పీ తోపాటు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయ దిళిదీతి జాయింట్ కమిషనర్ భార్గవతేజ భద్రత ఏర్పాట్లును పరిశీలించారు.అనంతరం వివిఐపీ,విఐపి, బందోబస్తు ఏర్పాట్లుపై పోలీసు అధికారులకు,సిబ్బందికి ఎస్పీ బ్రీఫింగ్ నిర్వహించారు. ప్రముఖులు వచ్చు సమయంలో అప్రమత్తత, సభాప్రాంగణంలో శాంతి భద్రతల పరిరక్షణ,ప్రజల భద్రత ట్రాఫిక్ నియంత్రణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఏటివి రవికుమార్



(లి వీ),హనుమంతు (తిళి),తుళ్లూరు డీఎస్పీ మురళి కృష్ణ,ఎస్బి డిఎస్పీ శ్రీనివాసులు, ఎస్బి సిఐ అలహరి శ్రీనివాస్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెదనందిపాడు లో క్రిస్మస్ వేడుకలకు సర్వాంగ సుందరంగా అలంకరించిన ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ దేవాలయం.... మండల గ్రామాల్లోని అన్ని చర్చిల ను క్రైస్తవ సోదరులు అందంగా అలంకరించి క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు సిద్ధమయ్యారు.(ప్రభాతవార్త పెదనందిపాడు)




# క్రీస్తు మార్గం ఆచరణీయం

కొల్లిపర, డిసెంబర్ 24 (ప్రభాతవార్త) : క్రీస్తు మార్గం ఆచరణీయమని ప్రతి ఒక్కరూ ఆయన మార్గంలో నడవాలని ఫాస్టల్ గోదా జైపాల్ అన్నారు. మండలంలోని గ్రామాల్లో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. డబ్ల్యూఎంఇ చర్చిలో ఫాస్టర్ గోదాజైపాల్ ఆధ్వర్యంలో 200మందికి వృద్దులకు దుస్తులు పంపిణీ చేశారు.



అనంతరం వల్లభాపురం, మున్నంగి, పిడపర్రు, పిడపర్తిపాలెం, కొల్లిపర, తూములూరు, దావులూరు, దావులూరుపాలెం, శిరిపురం గ్రామాల్లో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని చర్చీలన్ని శోభాయ మానంగా అలంకరించారు. విద్యుత్ తోరణాలతో రంగు రంగు బెలూన్ స్టార్స్‌తో ముస్తాబైన క్రీస్తు ఆలయాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు పిల్లి దయారత్నరాజు, బత్తుల శ్రీధర్, అబ్రహం లింకన్, మాతంగి యాకోబు, కనపర్తి ప్రేమ్‌కుమార్, జి.రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెలా గర్భిణీలు వైద్య పరీక్షలు చేయించుకోవాలి
## మండల వైద్యాధికారిణి నేహ

కొల్లిపర, డిసెంబర్ 24 (ప్రభాతవార్త) : ప్రతి నెలా గర్భిణీలు వైద్య పరీక్షలు తప్పని సరిగా చేయించుకోవాలని మండల వైద్యాధికారి నేహ అన్నారు. బుధవారం మండల పరిధిలోని దావులూరులో వైద్యాధికారులు ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట క్యాంపును నిర్వహించారు. వైద్యాధికారులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి సూచనలు, సలహాలు ఇచ్చారు. గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా నేహ మాట్లాడుతూ గర్భిణీలు పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి సుజికుమారి, డిఇఓ బొమ్ము కోటిరెడ్డి, ఆశా కార్యకర్తలు జ్యోతి, స్వరూపరాణి, తదితరులు పాల్గొన్నారు.



# కొల్లిపరలో వైభవంగా అయ్యప్ప పడిపూజ

కొల్లిపర, డిసెంబర్ 24 (ప్రభాతవార్త) : అయ్యప్ప పడిపూజా కార్యక్రమాన్ని మండల కేంద్రం కొల్లిపర శ్రీవీరభద్రస్వామి కాలనీలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పడిపూజ కార్యక్రమాన్ని పురస్కరించుకుని అయ్యప్పస్వాములు వేలదారణ కార్యక్రమాన్ని నిర్వహించడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అయ్యప్ప స్వామిని గ్రామంలో మేళతాళాలతో వివిధ వేషాదారణలతో



ఊరేగింపు నిర్వహించారు. మహిళలు హారతులు ఇచ్చి తమ భక్తి భావనను చాటుకున్నారు. అనంతరం అయ్యప్పస్వాములు పడిపూజ నిర్వహించారు. ప్రత్యేక భజనలు, కేరళ సన్నిధానంలో జరిగేదివ్యపడిపూజ, పూలంగిసేవ, పుష్పాభిషేకం నిర్వహించారు. హారతి పడిపాట, పవళింపు సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు మండపాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.

# శ్రీ జనార్ధనస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కొల్లిపర, డిసెంబర్ 24 (ప్రభాతవార్త) : మండల కేంద్రం కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధనస్వామి ఆలయంలో బుధవారం ధనుర్మాసం సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు జగన్నాధాచార్యులు పరాశరం దీపక్ ధనుర్మాసంను పురస్కరించుకుని ఆలయంలో వివిధ అభిషేకాలు నిర్వహించడంతో భక్తులు అధిక సంఖ్యలో కుంకుమతో పూజలు చేసి తమ భక్తి భావనను చాటుకున్నారు. అలాగే దేవాలయంలో భోగజనార్ధన స్వామికి వివిధ అభిషేకాలు నిర్వహించారు.



# నల్ల రిబ్బన్లతో విధులకు హాజరైయిన ఉద్యోగులు

తెనాలి మున్సిపాలిటీ డిసెంబర్24(ప్రభాతవార్త): మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఉద్యోగిపై వైసీపీ కౌన్సిలర్ భర్త దాడిని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఉద్యోగులు నల్ల రిబ్బన్లతో విధులకు హాజరయ్యారు. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగిపై కౌన్సిలర్ భర్త చేయి చేసుకోవడానికి ఖండిస్తూ ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది దీంతో ఉమ్మడి జిల్లాలోని తెనాలి గుంటూరు నరసరావుపేట రేపల్లె బాపట్ల వినుకొండ పొన్నూరు పలు ప్రాంతాల్లోని మున్సిపల్ ఉద్యోగులు సంఘీభావంగా విధులకు నిరసన తెలియజేస్తూ విధులకు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ దాడి ఘటనకు బాధ్యుడిని పోలీసులు అరెస్టు చేసేదాకా తమ నిరసన కొనసాగిస్తామని వారు తెలిపారు భవిష్యత్తులో కూడా విధి నిర్వహణలో ఉన్న ఏ ఉద్యోగిపై కూడా దాడులు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.



# టిడిపి సీనియర్ నేత కుప్పాల మృతి పార్టీకి తీరని లోటు

ఎ కొండూరు, డిశంబర్ 24, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకుడు కుప్లాప నాగేశ్వరరావు 72 అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, సీనియర్ లీడర్ న్యాయంపల్లి రామకృష్ణ బుధవారం సాయంత్రం మృతదేహాన్ని సందర్శించి కుప్పాల నాగేశ్వరరావు పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో చురుకైన నాయకుడిగా పని నిబద్దతతో క్రమశిక్షణతో పనిచేసి పార్టీకి ఎనలేని సేవలందించారని కుప్పాల నాగేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటని కృష్ణారెడ్డి రామకృష్ణ శ్రీనివాసరావు పార్థివదేహంపై పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం

మంగళగిరి, డిసెంబర్ 24, ప్రభాతవార్త : రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళగిరిలో నిర్వహిస్తున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4లో భాగంగా డే-4న జరిగిన మూడవ




మ్యాచ్‌లో అండర్ లెవెన్ జట్టును ఎదుర్కొన్న చీతాస్ లెవెన్ జట్టు ఉత్కంఠభరితంగా విజయం సాధించింది. మ్యాచ్ ఆరంభం నుంచే చీతాస్ లెవెన్ ఆటగాళ్ల క్రమశిక్షణతో సమన్వయ పూర్వకంగా రాణించి ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయించారు..మ్యాచ్ ముగిసిన అనంతరం మ్యాచ్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాడికి ఇచ్చే పురస్కారంగా ప్రకటించిన రూ. 3000 నగదు బహుమతిని మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా కిరణ్ చంద్ మాట్లాడుతూ, "మంత్రి నారా లోకేష్ విద్యతో పాటు క్రీడలకు కూడా ఎంతో ప్రాధాన్యత ఇస్తూ క్రీడాకారులను నిరంతరం ప్రోత్సహిస్తున్నారు. యువత శారీరకంగా, మానసికంగా బలంగా ఎదగాలంటే ఇలాంటి క్రీడా కార్యక్రమాలు అవసరం. మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ పోటీలు యువతకు ప్రేరణగా నిలుస్తున్నాయి" అని ఆయన కొనియాడారు.ఈ మ్యాచ్‌ను వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు హాజరై ఉత్సాహంగా ప్రోత్సహించారు. మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా నిర్వహిస్తున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4 పోటీలు మంగళగిరి ప్రాంతంలో క్రీడా వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మారుస్తున్నాయి.ఈ బహుమతి అందించిన వారిలో పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్, మాదల రమేష్ బాబు, కొప్పుల మధు, తిరువీధుల సతీష్, మొహమ్మద్ ఆరిఫ్ దేవరపల్లి చంటి, రాయపూడి కిరణ్, వంగర మోహన్, గోవాడ దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు..

# నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో సెమిక్రిస్మస్ వేడుకలు

మంగళగిరి, డిసెంబర్ 24, ప్రభాతవార్త : మంగళగిరి మండలం ఆత్మకూరులోని నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ, ఫైటోకెమిస్ట్రీ విభాగాల ఆధ్వర్యంలో సెమి-క్రిస్మస్





వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంబూరు, గుంటూరులోని ఆనంద జ్యోతి ఇన్‌స్టిట్యూట్ సుపీరియర్ రెవ్. ఫాదర్ అశోక్ ఎస్.జే. హాజరై ప్రసంగిస్తూ, క్రిస్మస్ ప్రేమ, శాంతి, ఆనందం మరియు క్షమాశీలతకు ప్రతీకగా నిలిచే పండుగ అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ పరస్పర క్షమాభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల చీఫ్ పేట్రన్ రెవ్. సిస్టర్ డా. యు. శౌరీలు క్రిస్మస్ సందేశాన్ని అందించారు. అనంతరం కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రెవ్. సిస్టర్ జి. నిర్మల జ్యోతి ప్రసంగిస్తూ, క్రిస్మస్ పండుగ ద్వారా విద్యార్థుల్లో నైతిక విలువలు, మానవీయ భావాలు పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రిన్సిపాల్ డా. బి. పాముల రెడ్డి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో జీవిస్తూ, దయాగుణం కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలు నిర్వహించిన క్రిబ్ పోటీలు, నైతిక స్కిట్‌లు, క్రీడలు, ఎన్‌పీడబ్ల్యూ కార్యక్రమాలు, గానం, నృత్యం తదితర సాంస్కృతిక పోటీల్లో విజేతలకు ముఖ్య అతిథులు, ఇతర ప్రముఖులు బహుమతులు అందజేశారు. అలాగే ముఖ్య అతిథి రెవ్. ఫాదర్ అశోక్ ఎస్.జే. గారిని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన అన్ని విభాగాధిపతులు, బోధనా బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలుపుతూ, అందరికీ హ్యాపీ అండ్ మెర్రీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.



# తూర్పులోనూ సంక్రాంతి సంబరాలు నిర్వహించాలి
## కమిషనర్ ను కోరిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు వెస్ట్, డిసెంబర్ 24,ప్రభాతవార్త: గుంటూరు తూర్పు నియోజవర్గంలోనూ సంక్రాంతి సంబరాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులును గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ కోరారు. బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ కమిషనర్ ను ప్రత్యేకంగా కలిసి మాట్లాడారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. వీటికి వెంటనే గ్రౌండింగ్ చేసేందుకు అనుమతులు మంజూరు చేయాలన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పొన్నూరు రోడ్డులో సద్భావన్ మండప్ ఏర్పాటు 1.60 ఎకరాల స్థలాన్ని పరిశీలించామని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇక్కడ సద్భావన్ మండప్ నిర్మాణం పూర్తయితే కమ్యూనిటీ భవనం, లైబ్రరీ, ఇతర మౌలిక వసతుల కల్పనకు వీలు కలుగుతుందని తెలిపారు. దీంతోపాటు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటికే ప్రారంభమైన అభివృద్ధి పనులు వేగవంతంగా, నాణ్యంగా పూర్తి చేసేందుకు చ్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం డ్రెయిన్లు, ఇతర అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.



# అంతర్ కళాశాల పోటీలలో ప్రతిభ కనపరచిన జి సి కె వి యస్ విద్యార్ధులు

గుంటూరు విద్యా డిసెంబర్ 24 ప్రభాతవార్త: గుంటూరు స్థానిక సంగడిగుంట లోని గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకటనారాయణ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈనెల 18, 19 తేదీ లలో



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన అంతర్ కళాశాల వెయిట్ లిఫ్టింగ్ మరియు బాడీ బిల్డింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కార్యదర్శి కర్పూరపు సూర్యనారాయణ పాల్గొని విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. కార్యదర్శి కర్పూరపు సూర్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించడం అభినందించదగిన విషయమని భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని తెలిపినారు." పి. మనోహర్ 80 కేజీలలో విభాగము లో బాడీ బిల్డింగ్ లో బంగారు పతకము మరియు వెయిట్ లిఫ్టింగ్ లో కాంస్య పథకము."" టి. నాగజ్యోతి వెయిట్ లిఫ్టింగ్ 77 కేజీల విభాగంలో సిల్వర్ పథకము సాధించారు ". ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మహంకాళి శ్రీనివాసరావు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి తి. శ్రీధర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ సుభద్ర, కోచ్ కమృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

25-12pg10exHNWMJQE 12 VJA_25-12pg10exHNWMJQE.qxd 24/Dec/25 10:46 PM Page 1



# వరల్డ్ కప్ కోసం ఆల్‌ఫార్మాట్ ప్లేయర్లకే ఛాన్స్

## టీమిండియా భవిష్యత్‌కు మెగా ప్లాన్













**న్యూఢిల్లీ:** వన్డే ప్రపంచ కప్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడతారా లేదా అనేది ఇంకా సస్పెన్స్ గానే ఉంది. ఒకవేళ వారు రిటైర్మెంట్ ప్రకటించక పోతే, జట్టులో కచ్చితంగా మార్పులు ఉంటాయి. కానీ మేనేజ్‌మెంట్ మాత్రం యశస్వి జైస్వాల్, తిలక్‌వర్మ వంటి యువకులను 50 ఓవర్ల ఫార్మాట్ కోసం సిద్ధం చేస్తోంది. భారత క్రికెట్‌లో సీనియర్ల శకం ముగియనుండటంతో, వన్డే ఫార్మాట్ కోసం ప్రత్యేకంగా యువ జట్టును సిద్ధం చేయాలని సెలక్టర్లు భావిస్తున్నారు.

కేవలం రాబోయే టి20 ప్రపంచ కప్ 2026 పైనే కాకుండా, దక్షి ణాఫ్రికా వేదికగా జరగనున్న వన్డే ప్రపంచ కప్ 2027 పై కూడా దృష్టి సారించాయి. భారత్ జట్టులో ఉండే ఆటగాళ్లలో కేవలం ఐదు గురు మాత్రమే వన్డే వీటికి ఎంపికయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రపంచ కప్ జట్టులోని అందరు ఆటగాళ్లు వన్డే ఫార్మాట్‌కు సరిపోరని, అందుకేకేవలం ఆల్‌ఫార్మాట్ ప్లేయర్లను మాత్రమే కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇందుకు జరుగుతున్న కసరత్తులో ఐదుగురు ప్లేయర్లకు వాటిల్లో చోటు దక్కే అవకాశాలను సెలక్ట్ కమిటీ చర్చిస్తోంది. వీరిలో టీమ్ ఇండియా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా నమ్మదగ్గ బౌలర్‌గా ఉండగా, ఆల్‌రౌండర్‌గా జట్టుకు సమతుల్యతను అందించే కీలక ఆటగాడు. హార్దిక్ పాండ్యా పేరు పరిశీలనలో ఉంది. అలాగే నిలకడైన ప్రదర్శనతో టీ20 వైస్ కెప్టెన్‌గా ఎదిగిన అక్షర్ పటేల్ వన్డేల్లోనూ కీలకంగా ఉన్నాడు. మరో పక్క టీ20 జట్టులో చోటు కోల్పోయినప్పటికీ, వన్డేల్లో భారత్‌కు కాబోయే కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ పరిగణి స్తున్నారు.

ఇక స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్ చైనామన్ బౌలింగ్ వన్డే ఫార్మాట్‌కు అత్యంత అవసరం. కాగా టి20ల్లో ప్రపంచ నంబర్ 1 బ్యాటర్‌గా, జట్టు కెప్టెన్‌గా ఉన్న సూర్యకుమార్ యాదవ్ వన్డే ప్రపంచ కప్ రేసులో వెనుకబడినట్లు కనిపిస్తోంది. అతని వయస్సు (35 ఏళ్లు), గత వన్డే రికార్డులను పరిగణనలోకి తీసుకుంటే, 2027 నాటికి అతను వన్డే జట్టులో ఉండటం కష్టమేనని భావిస్తున్నారు. ఈ మెగా ప్లాన్ టీమిండియాను భవిష్యత్తులో మరింత బలోపేతం చేస్తుందని బోర్డు భావిస్తోంది. 2026 టీ20 వరల్డ్ కప్ ముగిసిన వెంటనే వన్డే జట్టుపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.





## విజయ్ హజారే ట్రోఫీ..

# రోహిత్, కోహ్లీ సెంచరీలు

**న్యూఢిల్లీ:** విజయ్ హజారే ట్రోఫీ పునరాగమనంలో రోహిత్, కోహ్లీ సెంచరీలు బాదారు. ఇద్దరు ఆటగాళ్లు తమ ప్రత్యర్థులపై ఆధిపత్యం చెలాయించారు. ఈ టోర్నీ తొలి రోజు బుధవారం మొదటి అర్ధభాగం అంతా రికార్డు సెంచరీలతో సాగగా, టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రెండవ అర్ధభాగంలో తమ తమ సెంచరీలతో అందరి దృష్టిని ఆకర్షించారు. బుధవారం ముంబై తరఫున ఏడు సంవత్సరాల తర్వాత తన తొలి విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్‌లో సెంచరీ సాధించి, రోహిత్ దేశీయ క్రికెట్‌లోకి సంచలనాత్మక పునరాగమనం చేశాడు. సిక్కింపై ముంబై తరఫున రోహిత్ కేవలం 62 బంతుల్లోనే అద్భుతమైన 155 పరుగుతో సెంచరీ సాధించాడు. జైపూర్‌లో సిక్కిం జట్టు 236 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రోహిత్ ఆత్మవిశ్వాసంతో ఆరంభించాడు, వరుసగా సిక్సర్లు, ఫోర్లు బాదడంతో లక్ష్యాన్ని సులభంగా చేరుకునే అవకాశం లభించింది. 50 ఓవర్ల ఫార్మాట్‌లో 14,000 పరుగులకు చేరుకున్న రోహిత్ సెంచరీ లిస్ట్ ఎ క్రికెట్‌లో 37వ సెంచరీగా నిలిచింది, ఇది భారత్ తరపున అతని 33 అంతర్జాతీయ సెంచరీల సంఖ్యకు జోడించింది. ఇక కోహ్లీ కూడా ఆంధ్రప్రదేశ్‌పై 83 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. బెంగళూరులో ఆంధ్రతో జరిగిన 299 పరుగుల ఛేదనలో కోహ్లీ 15 సంవత్సరాల తర్వాత విజయ్ హజారే ట్రోఫీకి తిరిగి వచ్చాడు. కోహ్లీ తన సాధారణ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ అద్భుతమైన సెంచరీని సాధించాడు. ఇది అతని 58వ లిస్ట్ ఎ సెంచరీ. ఈ నెల ప్రారంభంలో దక్షిణాఫ్రికా సిరీస్ తర్వాత నాలుగు ఇన్నింగ్స్‌లలో అతని మూడవ సెంచరీ. ఇన్నింగ్స్‌లో తన తొలి పరుగుతోనే కోహ్లీ లిస్ట్ ఎ లో 16,000 పరుగులు సాధించిన తొమ్మిదవ ఆటగాడిగా ఎలైట్ క్లబ్‌లో చేరాడు.

# గ్లోబల్ చెస్ లీగ్ ఛాంపియన్‌గా ఆల్పైన్ పైపర్స్

**న్యూఢిల్లీ:** గ్లోబల్ చెస్ లీగ్-2025 ఛాంపియన్‌గా ఆల్పైన్ ఎస్‌జి పైపర్స్ నిలిచింది. రెండు సార్లు డిఫెండింగ్ ఛాంపియన్స్ త్రివేణి కాంటినెంటల్ కింగ్స్‌ను ఓడించిన ఆల్పైన్ టైటిల్ గెలుచుకుంది. గుకేశ్ దొమ్మరాజుకు చెందిన పిబిజి అలస్కాన్ నైట్స్ మూడో స్థానంలో నిలిచింది. పైపర్స్ మొదటి రాపిడ్ మ్యాచ్‌ను నల్లటి పావులతో 4-2 తేడాతో గెలవగా. తరువాత తెల్లటి పావులతో 4.5-1.5 తేడాతో విజయం సాధించింది. టైబ్రేక్‌లో గ్యాంజెస్ గ్రాండ్‌మాస్టర్‌లను ఓడించి పిబిజి అలాస్కాన్ నైట్స్ మూడవ స్థానంలో నిలిచింది. త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ ఫేవరెట్‌గా ఫైనల్‌లోకి ప్రవేశించింది. కానీ లీగ్ దశ రెండవ భాగంలో ఫామ్‌తో ఉన్న పైపర్స్‌లో నినో బాట్సియాష్విలి, లియోన్ ల్యూక్ మెండోంకాలు గెలవడం ద్వారా జట్టు ఆధిపత్యంలోకి వచ్చింది.

బిషప్‌నైట్ ఎండ్‌గేమ్‌లో నినో అలెగ్జాండ్రా కోస్టెనిక్‌పై విజయం సాధించగా, మెండోంకా 52 ఎత్తుగడల తర్వాత మార్కో ఆండ్రియా మోరిజ్జీని వెనుకబడేలా చేశాడు. కాంటినెంటల్ కింగ్స్ స్టార్ ప్లేయర్ అలిరేజా ఫిరోజ్జా ఐకాన్ బోర్డులో ఫాబియానో కరువానాను ఓడించి తన జట్టును తిరిగి పోటీలోకి తీసుకువచ్చాడు. కానీ అనిష్ గిరి వీయిపై విజయం సాధించడంతో పైపర్స్ మొదటి మ్యాచ్‌ను 4-2 తేడాతో కైవసం చేసుకున్నాడు. మ్యాచ్‌లో సజీవంగా ఉండటానికి కాంటినెంటల్ కింగ్స్ 4 పాయింట్లు సాధించాల్సి ఉండగా, ఆర్ ప్రజ్ఞానంద పైపర్స్‌కు విదిత్ గుజరాతీపై విజయంతో తొలి ఆధిక్యాన్ని అందించాడు. మరియు అనీష్ గిరి ఆ తర్వాత వీ యిపై రెండవ విజయాన్ని నమోదు చేశాడు. గుకేష్‌పై ఆనంద్ 49 ఎత్తుగడలలో గెలిచి ఆల్పైన్ ఎజీ పైపర్స్‌కు ట్రోఫీని రావడంలో కీలకంగా వ్యవహరించాడు.




## సబ్ జూనియర్ పురుషుల హాకీ..

# పంజాబ్, ఎస్‌ఎజి, సెయిల్ విజయాలు

**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా సబ్‌జూనియర్ మెన్ అకాడమీ ఛాంపియన్‌షిప్ 2025-జోన్ ఎ, బిలో రెండవ రోజు నామ్‌ధారి, రౌండ్‌గ్లాస్ పంజాబ్ హాకీ క్లబ్ అకాడమీ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ గుజరాత్ హాకీ అకాడమీ, మరియు సెయిల్ హాకీ అకాడమీ కీలక విజయాలు నమోదుచేశాయి. గుజరాత్‌లో బుధవారం పూల్ డి మ్యాచ్‌తో ప్రారంభమైంది, నామ్ ధారి జట్టు ఎస్‌జిపిసి హాకీ అకాడమీపై 2-1 తేడాతో విజయం సాధించింది. విజేతల తరపున కెప్టెన్ గంగా సింగ్ (21వ నిముషం), కరణ్‌బీర్ సింగ్ (22) గోల్స్ చేయగా, ఎస్‌జిపిసి తరపున సుఖ్‌ప్రీత్ సింగ్ (60) గోల్స్ చేశారు. అలాగే పూల్ సిలో రౌండ్‌గ్లాస్ పంజాబ్ హాకీక్లబ్ అకాడమీ 18-1 తేడాతో సాల్యూట్ హాకీ అకాడమీపై విజయం సాధించింది. వరీందర్ సింగ్ (10, 15, 20, 42, 51), అర్జున్‌దీప్ సింగ్ (24, 27, 31, 49, 58) ఐదు గోల్స్ సాధించగా, మన్వీర్ సింగ్ (7, 22, 34, 60+) నాలుగు గోల్స్ సాధించారు. అర్ష్‌దీప్ సింగ్ (24, 36), శామ్యూల్ (3), షన్ముఖ్ సింగ్ (25) కూడా రౌండ్‌గ్లాస్ పంజాబ్ హాకీ క్లబ్ అకాడమీకి తమ వంతు సహకారం అందించారు. సాల్యూట్ హాకీ అకాడమీ తరపున అరుణ్ (18) ఏకైక గోల్ సాధించాడు. ఇదే పూల్‌లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ గుజరాత్ హాకీ అకాడమీ చీమా హాకీ అకాడమీపై 2-1 తేడాతో విజయం సాధించింది. చీమా హాకీ అకాడమీ తరపున గురుప్రీత్ సింగ్ (54) గోల్స్ సాధించారు. ఇక ఈ రోజు జరిగిన చివరి మ్యాచ్‌లో సెయిల్ హాకీ అకాడమీ జట్టు పూల్ బి పోరులో రిపబ్లికన్ స్పోర్ట్స్ క్లబ్‌పై 5-0 తేడాతో విజయం సాధించింది. విజేతల తరఫున షాహిద్ మహ్మద్ (15+), కునాల్ కవ్రే (34), మిలన్ అథోక్‌పామ్ (43), సుమన్ కిండో (48), మరియు బికాష్ స్వైన్ (54) గోల్స్ చేశారు.

## ఐసిసి ర్యాంకింగ్స్‌లో..

# శుభ్‌మాన్‌కు ఎదురుదెబ్బ




**న్యూఢిల్లీ:** ఐసిసి వరల్డ్ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో శుభ్‌మాన్ గిల్‌కు ఎదురుదెబ్బ తగిలింది. భారత టెస్ట్, వన్డే కెప్టెన్ ఇప్పుడు ఐసిసి టాప్10 టెస్ట్‌బ్యాట్స్‌మన్ ర్యాంకింగ్స్‌నుండి తప్పుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లోని రెండు మ్యాచ్‌లలో బ్యాటింగ్ చేయలేకపోయిన పరిణామాలను గిల్ ఎదుర్కొన్నాడు. గతవారం వరకు, టెస్ట్‌ర్యాంకింగ్స్‌లో గిల్ 10వ స్థానంలో ఉన్నాడు. కానీ బుధవారం విడుదలైన తాజా ర్యాంకింగ్స్‌లో, అతను ఒక స్థానం దిగజారి టాప్10 నుండి తప్పుకున్నాడు. టాప్10లో మిగిలి ఉన్న ఏకైక భారతీయ బ్యాట్స్‌మన్ యశస్వి జైస్వాల్ ఇప్పుడు 8వ స్థానంలో ఉన్నాడు. అడిలైడ్‌లో జరిగిన మూడవ యాషెస్ టెస్ట్‌లో పేలవమైన ప్రదర్శన ఇచ్చినప్పటికీ ఇంగ్లాండ్ దిగ్గజ బ్యాట్స్‌మన్ జోరూట్ నెంబర్ 1 స్థానంలో కొనసాగుతున్నాడు.అడిలైడ్ టెస్ట్‌లో ఆస్ట్రేలియా జట్టులో స్టీవ్ స్మిత్ స్థానంలో వచ్చిన ఉస్మాన్ ఖవాజా మూడు స్థానాలు ఎగబాకి ఇప్పుడు 20వ స్థానంలో ఉన్నాడు. టాప్ 10లో ఉన్న ఇతర బ్యాట్స్‌మెన్‌లలో హెడ్, కారీ మరియు జైస్వాల్ కాకుండా, జో రూట్ నంబర్ వన్ స్థానంలో, న్యూజిలాండ్‌కు చెందిన కేన్ విలియమ్సన్ రెండవ, ఆస్ట్రేలియాకు చెందిన స్టీవ్ స్మిత్ మూడవ, ఇంగ్లాండ్‌కు చెందిన హ్యారీ బ్రూక్ ఐదవ, శ్రీలంకకు చెందిన కమిందు మెండిస్ ఆరవ, దక్షిణాఫ్రికాకు చెందిన టెంబా బావుమా ఏడవ, పాకిస్తాన్‌కు చెందిన సౌద్ షకీల్ పదవ స్థానంలో ఉన్నాడు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14